ఫండే
గత వారం నవలపై వినిమ్రాప్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 185, పేజీలు : 10+4 వెల : 6.50

కేబినెట్‌ను భారీగా విస్తరించిన మమత

కేరళలో వరదలు.. 12 మంది మృతి

5లో



## సివిసిగా సురేష్ ఎన్ పటేల్

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గాసురేష్ ఎన్ పటేల్ నియామకం అయ్యారు. ఏడాదిగా ఈ పోస్టు ఖాళీగానే కొనసాగుతుండటంతో కేం ద్రం సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఉన్నతపదవిని భర్తీచేసింది. ఇప్పటికే పటేల్ సివిసిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతజూన్‌నెల నుంచి ఆయన సివిసిగానే కొనసాగుతున్నారు. బుధవారం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పటేల్‌చేత సివిసిగా ప్రనమాణం చేయించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఉన్న కేబినెట్ ఎంపిక కమిటీ గతనెలలోనే సివిసిగా పటేల్‌పేరును ఆమోదించింది. ఆంధ్రా బ్యాంకు మాజీ సిఇఒ, ఎండిగా పనిచేసిన పటేల్ 2020 ఏప్రిల్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. మాజీ ఐఎఎస్ సంజయ్ కొఠారి సివిసిగా తన పదవీకాలాన్ని గత ఏడాది జూన్ 24వ తేదీతోనే పూర్తికావడంతో ≫2

## మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

### తాజాగా 17 వేలు పైనే

### మరో 47 మంది మృతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ప్రపంచదేశాలతోపాటే భారత్‌లోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 17,135 మందికి కరోనాసోకి 47 మంది చనిపోయారు. దీనితో మొత్తంకేసులు 4,40,67,144కి పెరిగితే మరణాలుకూడా 5,26,477కు పెరిగాయి. క్రియాశీలకేసులు మొత్తం బాధితుల్లో 0.31శాతంగా ఉన్నారు. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.49శాతంగా ఉంటే మరణాలుకూడా1.20శాతంగా నమోదయ్యాయి.క్రియాశీలకేసుల్లో 2735 కేసులు తగ్గాయి. ఇక రోజువారి పాజిటివిటీరేటు 3.69శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4,34,03,610కి చేరింది. దేశరాజధాని ఢిల్లీలో అయితే 1506 కొత్త కరోనా ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 58.44 కోట్లు

మరణాలు-64.24 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 17,135

మరణాలు - 47

**రాష్ట్రంలో కొత్తగా**

992 కేసులు

మృతులు జీరో

2లో

# 'ఉచితా'లతో.. ఆర్థిక విపత్తు



### వాటి నియంత్రణకు చర్చలు తప్పనిసరి

**ఎంత అవసరమో పరిశీలనకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి**

**ప్రభుత్వం, నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్, రిజర్వ్‌బ్యాంక్, ప్రతిపక్షాలు తగిన సూచనలు చేయాలి: సిజెఐ ఎన్వీ రమణ**

**'సుప్రీం' బెంచి ఆదేశం**

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఇచ్చే ఉచితాలపై పార్లమెంటులో సమర్థవంతంగా చర్చించలేకపోవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వాస్తవానికి ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయాలని భావించదని, సమస్యను నిష్కర్షగా పరిశీలించగల వ్యక్తులతోకూడిన ప్రత్యేకసంస్థను ఏర్పాటుచేయాలని సుప్రీం బెంచ్ సూచించింది. ఈ ఉచితాలు ఆర్థిక విపత్తుకు దారితీస్తున్నాయని, ఓటర్ల సమాచారంతోకూడిన నిర్ణయాన్ని వక్రీకరించడం అని కేంద్రం ఉన్నప్పటికీ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ నేతృత్వంలోని ధర్మాసనంనుంచి పరిశీలనలు వచ్చాయని అన్నారు. సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున మాట్లాడుతూ ఓటర్లకు ఉచితాలను వాగ్దానంచేసే పద్ధతిని తొలగించడాన్ని సూత్రప్రాయంగానే సమర్థిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఉచితాలపై చర్చకు ఎన్నికల సంఘాన్ని దూరంగా ఉంచాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. ఇసిఐ అనేది అధికారపార్టీకీ అత్యంత అనుకూలమైన సంస్థ అని ఈ అంశం రాజకీయంగాను, ఆర్థికంగాను ఉందని, ఎన్నికలకు సంబంధించిన అంశం కానేకాదని అన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో ≫2



# మునుగోడులో 3 ముక్కలాట!

### ఉపఎన్నికకు సిద్ధమవుతున్న టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి

### టిఆర్ఎస్ తరఫున బరిలో సుఖేందర్‌రెడ్డి?

### కాంగ్రెస్ నుంచి అభ్యర్థి పాల్వాయి స్రవంతి?

### బిజెపి అభ్యర్థిగా రాజగోపాల్‌రెడ్డి!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** మునుగోడు ఉపఎన్నికకు టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి సిద్దమవుతున్నాయి. మునుగోడు ఉప ఎన్నిక తేదీ కోసం టిఆర్ఎస్ ఎదురు చూస్తోంది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లేదా ఆయన కుమారుడును బరిలోకి దింపాలని యోచన చేస్తున్నట్లుగా ప్రచారం జరిగింది. మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ ≫2




## 'యంగ్ ఇండియా' ఆఫీసు సీజ్

### నేషనల్ హెరాల్డ్ ఢిల్లీ, కోల్‌కతా కార్యాలయాల్లో సోదాలు

### సోనియా, రాహుల్ నివాసాల వద్ద భారీ బందోబస్తు

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనడిచిన అత్యంత పురాతనమైన పత్రిక నేషనల్ హెరాల్డ్ నిర్వహించిన యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మూసివేసారు. ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్ ఆఫీసులతోపాటు కోల్‌కత్తాలోని ఆపత్రిక కార్యాలయంలో రెండురోజులుగా సోదాలుచేసిన ఇడి బుధవారం సోదాలను ముగించింది. అదేసమయంలో ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్‌ప్రధాన కార్యాలయంలోనే నడుస్తున్న యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఇడి అధికారులు ≫2

# క్లీన్‌చిట్ ఇచ్చి అవినీతి అంటారా?

### కాళేశ్వరంపై షెకావత్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి హరీష్

### తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కేంద్రం కుయుక్తులు

### కేంద్రమంత్రుల తీరు మార్చుకోకపోతే పుట్టగతులుండవు: మంత్రి



**మేడ్చల్, ఆగస్టు 3. ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాటుపడుతుంటే, చేతకాని బీజేపీ నాయకులు రాజకీయ లబ్ధికోసం మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. మేడ్చల్ పట్టణంలో రూ 7.5 కోట్లతో నిర్మించే 50 పడుకల ప్రభుత్వ ఆస్పత్రి భవణ నిర్మాణానికి బుధవారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి మంత్రి హరీష్‌రావు భూమి పూజ చేశారు. అదే విదంగా కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌కు బాలవికాస స్వచ్ఛంద సంస్థ, పంజాబ్ హౌసింగ్ కార్పోరేషన్ వారి ఆధ్వర్యంలో అందించిన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విదంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనూహ్య పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్న తరుణంలో బీజేపీ నాయకులు, కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక పూటకోమాట మాట్లాడుతూ తమ చేతగాని తనాన్ని దుందుడుకు వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎనలేని అభివృద్ధి జరుగుతున్నా ఢిల్లీలో ఒకమాట రాష్ట్రంలో ఒక మాట మాట్లాడుతూ ద్వంద వైఖరి అవలంభిస్తున్న బీజేపీ నేతలకు కండ్లు కనిపించడం లేదా అని దుయ్యబట్టాడు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటును చూసి అబ్బురపడిన కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరి, భైరాం సింగ్ షేకావత్‌లు ఈ ప్రాజెక్టు కోసం దశదిశలా గొప్పలు చెప్పి నేడు కాళేశ్వరంలో అవినీతి జరిగిందని నిన్న యాదగిరిగుట్టలో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ సంవత్సరం జనవరి నెలలో కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అన్ని అనుమతులు ఇచ్చిందని, 18 లక్షల కొత్త ఆయకట్టుకు, మరో పద్దెనిమిదన్నర లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేసే ప్రాజెక్టు అని చెప్పడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎలాంటి అవినీతి లేదని, ఢిల్లీలో చెప్పిన అదే మంత్రి షెకావతే నేడు గల్లీలోని బీబీనగర్‌లో కాళేశ్వరానికి ఎలాంటి అనుమతులు లేవని, ఫారెస్టు, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేదని, అసలు కాళేశ్వరానికే అనుమతులే లేవని, కాళేశ్వరం పూర్తిగా అవినీతిగా మారిందని చెప్పటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం 5 నెలల వ్యవధిలోనె రెండు మాటలు మాట్లాడి అబద్దాలు చెబుతున్న బీజేపీ నాయకులకు సిగ్గులేదా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబందించిన అన్ని కాగితాలు తీసుకొచ్చానని, ఆయన బహిరంగ సభలో ≫2

## రేవంత్! రెచ్చగొట్టొద్దు

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆగ్రహం

### ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించం

### ఆయన క్షమాపణ చెప్పాల్సిందే..



**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా వ్యవహారంపై ఏమైనా ఉంటే ఆయన్ను అడగాలంటూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. బ్రాందీ షాపులు పెట్టుకునేవారు అం టూ మాట్లాడుతారా అన్నారు. మీరు అన్న పదాన్ని ఉపసంహరించుకోవాలని, క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో పార్టీ మారిన సమయంలో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారా అంటూ ప్రశ్నించారు. తన వ్యాఖ్యలతో తనను అవమానిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. తనను అనవసరంగా రెచ్చగొట్ట వద్దన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దన్నారు. మేము చాలా నిజాయితీగా ఉన్నామన్నారు. నేషనల్ హెరాల్డ్ ఆఫీసు సీల్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్న ఆయన ఆఫీసును సీల్ చేస్తే తాను ఒక్కడినే వచ్చానన్నారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ధర్నాలో నేను తప్ప ఎవరూ పాల్గొనలేదన్నారు. పిసిసి చీఫ్ ఎందుకు రాలేని ప్రశ్నించారు. మిగిలిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలుఏమాయ్యారన్నారు. రాజగోపాల్‌రెడ్డి తనకు ఇష్టం ఉన్న పార్టీలోకి వెళ్లారన్నారు. చాలా కుటుంబాల్లో వ్యక్తులు వేర్వేరు పార్టీలో ఉన్నారనే విషయం గుర్తించాలన్నారు. రాజగోపాల్ వ్యవహారంతో కాంగ్రెస్ ≫2

# ఏక్షణమైనా పిడుగులు పడొచ్చు!



### ఎన్నికలకు సిద్ధంకండి.. మాజీ మంత్రి తుమ్మల సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం ప్రభాతవార్త,ఆగష్టు 3:** పాలేరు నియోజకవర్గం పైనే దృష్టి అంతా పెడతా, ఏక్షణమైనా పిడుగులు పడవచ్చు అందరూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యానాలు చేశారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించేందకు బుధవారం మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేలకొండపల్లికి వచ్చిన సందర్భంగా స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయుడు ముత్తినేని వీరయ్య స్వగృహం నందు టిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలతో ముచ్చటిస్తుండగా ఎలక్షన్‌లు ఎప్పుడు జరుగుతాయని ఒకరు ప్రశ్నించగా స్పందించిన తుమ్మల నాగేశ్వరరావు పై విధంగా వ్యాఖానించారు. గతంలో చేసిన తప్పులు మళ్ళీ జరగకుండా చూసుకోండి అని ఆయన చెప్పారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పైనే దృష్టి పెట్టి కార్యకర్తలతో కలవలేకపోయానని ఆయన అన్నారు. ఇప్పుడు పూర్తి సమయం కేటాయిస్తానని ఆయన చెప్పారు. గత ఎన్నికలలో రాష్ట్రం మొత్తం తిరిగా ఇప్పుడు మాత్రం దృష్టి అంతా పాలేరు పైననే పెడతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన నాచేపల్లి పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ముత్తినేని అనంతరామయ్య చిత్రపటం వద్ద తుమ్మల నాగేశ్వరరావు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే, పితృవియోగానికి గురైన ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్‌ను ఆయన పరామర్శించారు. మృతుడు రేగూరి రాజలింగం ≫2

## లాయర్ మల్లారెడ్డి హత్యను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 3:** లాయర్ మల్లారెడ్డి హత్యకు హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు బార్ అసోసియేషన్ లేఖను హైకోర్టు పిల్‌గా పరిగణించింది. దర్యాప్తును పర్యవేక్షించాలని లేఖలో హైకోర్టు బార్ అసోసియేషన్ కోరింది. సిఎస్ సోమేశ్‌కుమార్, డిజిపి మహేందర్‌రెడ్డి,ములుగు ఎస్పీ, హోం, న్యాయశాఖ ముఖ్యకార్యదర్శులను తెలంగాణ హైకోర్టు ప్రతివాదులుగా చేర్చింది. ములుగు జిల్లా భూపాల్‌నగర్‌లో దుండగుల చేతిలో మల్లారెడ్డి హత్యకు గురయ్యారు. మల్లారెడ్డితో సుదీర్ఘకాలంగా భూతగాదాలు ఉన్న పలువురిని విచారించేందుకు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ప్రయత్నిస్తున్నాయి. అయన డ్రైవర్ సారంగంతో పాటు మల్లంపల్లికి చెందిన పలువురు ఇప్పటికే పోలీసులు అదుపులో ఉన్నారు. ఇటీవల తలెత్తిన భూవివాదానికి సంబంధించి ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. మల్లారెడ్డి హత్యపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నారు. ఆయన్న హత్య చేయించిందెవరు? ≫2

## వానొస్తే వాగొస్తది!

### దాటేందుకు నరకయాతన

### వికారాబాద్ జిల్లాలో తండా ప్రజల అరణ్యరోదన

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తోంది. ఒకవైపు భారీగా సంబరాలు జరుపుకొనేందుకు దేశం సిద్ధమవుతోంది. కానీ చాలా వరకు గిరిజన తండాల బతుకుల్లో ఇంకా మార్పు రాలేకపోయింది. అందుకు ఉదాహరణగా వికారాబాద్ జిల్లా పటేల్‌చింత తండా గిరిజనులు పడుతున్న అవస్తలే సాక్ష్యంగా ≫2



అవస్థలు పడుతూ వాగు దాటుతున్న గిరిజన బాలలు

# అవినీతి అంటారా?

≫ చూపిస్తూ 2017వ సంవత్సరంలో డిసెంబర్ 22న కేంద్ర వాటర్ కమిషన్ అన్ని అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అదే సంవత్సరం నవంబర్ 24న అటవీశాఖ అనుమతి ఇచ్చిందని, అన్ని అనుమతులు ఇచ్చిన కేంద్రమంత్రులే అనుమతులు లేవని మాట్లాడంలో అంతర్యమేమిటిని, వారివి నోరా మోరా అని ఎద్దేవా చేశారు. గల్లీలో ఓ మాట. ఢిల్లీలో ఓ మాట, పార్లమెంట్‌లో ఇంకో మాట, కళాక్షేత్రంలో ఉల్టా మాటలు మాట్లాడే తత్వం మార్చుకోవాలని హితువు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు లైఫ్ లైన్ అని, ఎక్కడో ఉన్న కాళేశ్వరం నుంచి మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్‌పేట చెరువుకు రెండు మూడు నెలల్లో నీరు రాబోంతుందని, ఇదే తరుణంలో రావల్‌కోల్ కెనాల్ ద్వారా మేడ్చల్‌కు నీరు వస్తుందని చెప్పారు. ఇటీవల శంశాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ గ్రోత్ ఇంజన్ అని, తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్గరి చెప్పారని అన్నారు. ఎదో రకంగా రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ నేతలు ఇష్టమొచ్చినట్లు అబద్ధం ఆడుతున్నారని, పూర్వకాలంలో వంద అబద్దాలాడి పెండ్లి చేయాలనె సామెత ఉండగా, నేడు బీజేపి నేతలు వెయ్యి అబద్దాలాడి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. నేడు ప్రధాని మోడి ఉచిత పథకాలు ఇవ్వొద్దని అంటున్నారని, ఉచిత పథకాలంటే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వొద్దా లేదా రూ 5 లక్షల భీమా ఇవ్వొద్దా, పేదలకు ఆసరా పింఛన్, పేదింటి ఆడబిడ్డ పెండ్లికి రూ 1 లక్ష కళ్యాణ లక్ష్మీ ఇవ్వొద్దా అని సభలో ప్రశ్నించాడు. తెలంగాణలో అనూహ్య పథకాలు ఉండగా ఉచిత పథకాలు ఏవి ఇవ్వొద్దో చెప్పాలని ప్రశ్నించారు. బడా బాబులకు కేంద్రం రూ.12 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేసింది ఉచితం కాదా, వాటి ముందు పేద ప్రజల పథకాలు ఎంత అని ప్రశ్నించారు.

# కరోనా కేసులు

≫ కేసులునమోదయ్యాయి. పాజిటివిటీరేటు రెండోరోజు కూడా పదిశాతంగా నమోదయింది. ఇక దేశవ్యాప్తంగా సుమారు 20కిపైగా రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోకేసుల ఉధృతి కొనసాగు తోంది. వందకుపైగా నమోదయిన రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలు 25పైగానే ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మహారాష్ట్రలో 1886 మందికిసోకి ఐదుగురుచనిపోతే కేరళలో 1057 మందికిసోకి 12 మంది మృతిచెందారు.



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో బుధవారం న్యూఢిల్లీలో బైక్ ర్యాలీ నిర్వహించిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, స్మృతి ఇరానీ, మీనాక్షి లేఖీ, జితేందర్ సింగ్

# 'యంగ్ ఇండియా' ఆఫీసు సీజ్

≫ సీజ్‌చేసారు. ఇడి చర్యలతో ఉద్రిక్తతలకు తావులేకుండా ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యాలయం పరిసరాల్లో భారీగాపోలీసులు మొహరించారు. ఫలితంగా ఎఐసిసి కార్యాలయానికి వెళ్లే దారులన్నీ మూసుకుపోయాయి. అదేసమయంలో యంగ్ ఇండియా ప్రమోటర్లుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రిసోనియా గాంధీ, రాహుల్‌గాంధీల నివాసం వద్దకూడా పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలు మొహరించాయి. దీనితో ఇపుడు దేశరాజధానిలో హైటెన్షన్ వాతావరణంఅలుముకుంది. అలాగే ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ నివాసం వద్దకూడా భారీ ఎత్తున పోలీసులు మొహరించి గట్టి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో సోదాలునిర్వహించిన ఇడి మరో 11 ప్రాంతాల్లోకూడా దాడులుచేసింది. ఎఐసిసి అధినేత్రి సోనియా, ఆమె తనయుడు రాహుల్‌గాంధీని ఇడి ఇటీవలే కొన్ని రోజులపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణముగించిన వారం రోజుల వ్యవధిలోనే సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై మరిన్ని ఆధారాలు సేకరించేందుకు ఈ సోదాలు జరిపామని ఇడి చెపుతోంది. ఇడి సోదాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. బిజెపి విద్వేషపూరిత రాజకీయాలే ఈ దాడులకు నిదర్శనమని పార్టీ కేంద్ర కమిటీ ఆరోపించింది. మరిన్ని ఆధారాలుసేకరించేందుకే యంగ్ ఇండియా కార్యాలయాలను తాత్కాలికంగా సీల్‌చేసినట్లు ఇడి చెపుతోంది. రెండురోజులపాటు దేశవ్యాప్తంగా దాడులు సోదాలునిర్వహించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కేంద్రకార్యాలయానికి వెళ్లేరోడ్డు, 10జన్‌పథ్ సోనియా గాంధీ నివాసాలవద్ద కూడా భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. జరిగిన సంఘటనలపై కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించింది. సీనియర్ నాయకులు సల్మాన్‌కుర్షీద్, మల్లిఖార్జున్ ఖర్గే, పవన్ బన్సాల్, పి.చిదంబరం వంటివారు సమావేశం అయ్యారు. ఢిల్లీ పోలీసులు మా హెడ్‌క్వార్టర్లు, సోనియా నివాసం, మాజీ అధ్యక్షుడి నివాసాలను చుట్టుముట్టి ఉన్నారని, పార్టీ ఇపుడు ముప్పేటదాడిలో ఉందని పార్టీ నేత జైరామ్‌రమేష్ పేర్కొన్నారు. కక్షపూరిత రాజకీయాలకు ఇదే అత్యంత స్పష్టమైన నిదర్శనమన్నారు. మోడీ సర్కారు వైఫల్యాలను వెలికితీయడంలో వెనకడుగు వేసేదిలేదని నిరసనగళం వినిపిస్తామని పేర్కొన్నారు. జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్‌ల ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్‌ను ప్రారంభించారు. స్వాతంత్ర్యపోరాటంలో ప్రజలను భాగస్వాములను చేసేవిధంగా ఈపత్రికను ప్రారంభించారు. ఇపుడు ఇడి విచారణతో కాంగ్రెస్ ప్రతిష్టను దెబ్బతీయాలనిచూస్తున్నారని, మామీదనే కాకుండా ఇడిని ప్రతి విపక్ష పార్టీపైనా, ఆ పార్టీ నాయకులపైనా వినియోగించి అక్కడిప్రభుత్వాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయన్నారు. అయినా కాంగ్రెస్ మడమతిప్పనిపోరాటంచేస్తుందని లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి అన్నారు. యంగ్ ఇండియా లిమిటెడ్ అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలోనే నేషనల్ హెరాల్డ్ నడిచింది. సుమారు 800 ఎకరాలను అసోసియేట్‌జర్నల్ ఆస్తులను యంగ్ ఇండియా టేకోవర్‌చేసిందని, యంగ్ ఇండియా వాటాదారులు సోనియా, రాహుల్ గాంధీలకు చెందినవిగా పరిగణించాల్సి ఉంటుందని, అందుకు వారు పన్నులు చెల్లించాలిసందేనని ఐటిశాఖ నోటీసులు జారీచేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ యంగ్ ఇండియా అనేది ఒక లాభాపేక్షలేని సంస్థగా నడుస్తోందని, ఆస్తులనుంచి వాటాదారులెవ్వరూ సొమ్ములు తీసుకోవడంలేదని వాదనలు వినిపించారు.

# 'ఉచితా'లతో.. ఆర్థిక విపత్తు

≫ చర్చజరగాల్సిందేనని సిబాల్‌పేర్కొన్నారు. దీనిపై చీఫ్‌జస్టిస్ జోక్యంచేసుకుని పార్లమెంటులో ఈ ఉచితాలపై చర్చలుజరుగుతుందని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ ఉచితాలను కోరుకుంటున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయడానికి అనుమతించ దని, న్యాయస్థానాలపరంగా సామాన్యప్రజలు, అణగారిన ప్రజల పక్షం తీసుకుంటామని, వారి సంక్షేమం కోసం ఎన్నికల సమయంలో మరోసమస్యగా చూడలేమని జాతీయ ఆర్థికశ్రేయస్సును మాత్రమే పరిశీలిస్తామని జస్టిస్ రమణ అన్నారు. ప్రభుత్వంతోపాటు నీతి ఆయోగ్, ఫైనాన్స్‌కమిషన్, లాకమిషన్, రిజర్వుబ్యాంకు, ప్రతిపక్షాలు వంటివి ఉచితాలసమస్యలపై మేధోమథనంచేసేప్రక్రియలో పాల్గొని నిర్మాణాత్మకంగా ముందుకు రావాలని కోర్టు వెల్లడించింది. ఉచితాలసమస్యను పరిష్కరించేందుకు మార్గాలు అన్వేషించవచ్చని కేంద్రం లేదా ఇసిఐ ముందు నివేదికను దాఖలుచేయవచ్చని బెంచ్‌సూచించింది. పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నవారు పెద్ద మొత్తంలో చెల్లించడానికి డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయో ముందు బయటకు తీయాలని సూచించారు. ఈ ఉచితాలు ఎవరిజేబులనుంచి చెల్లిస్తున్నారో కూడా వెల్లడికావాలని సింగ్‌పేర్కొన్నారు. రాష్ట్రప్రయోజనాలు కేవలం ధనికులకు మాత్రమే చేరకూడదని, పేదలు కూడా ప్రయోజనాలకు అర్హులని చీఫ్‌జస్టిస్‌అన్నారు. ఉచితాలను నియంత్రించేందుకు ఇసిఐ మోడల్ మేనిఫెస్టోని సిద్ధం చేయాలని సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఉచితాలపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంచేసుకుని ఉంటే ఇపుడు కోర్టు జోక్యం అవసరం ఉండేది కాదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఎన్నికల సమయంలో హింసకు వ్యతిరేకంగా కోర్టుఇచ్చిన తీర్పులను ఇప్పటికీ నిర్లక్ష్యంచేస్తూనే ఉనానరన్నారు. మోడల్ మేనిఫెస్టోల వంటి ఖాళీ ప్రహసనాలవల్లప్రయోజనం ఉండదని, ఉచితాలపై మార్గదర్శకాలురూపొందించేందుకు న్యాయస్థానంలో సుదీర్ఘచర్చలుజరపడం కూడా ప్రయోజనం లేదని, ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యమంత్రులతోసహా మొత్తం ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాలు ఇప్పటికే రూ.70 లక్షలకోట్లుకుపైగా అప్పులతో ఉన్నాయని, ఈ ఉచితాలతో మరింతగా అప్పులభారం పెరుగుతుందని పిటిషనర్ ఉపాధ్యాయ్ వాదనలు వినిపించారు. ఈకేసును వచ్చే గురువారానికి కోర్టు వాయిదావేసింది.

# వానొస్తే వాగొస్తది!

≫ నిలుస్తున్నాయి. తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని రేళ్లగడ్డ తండా పంచాయతీకి అనుబంధంగా ఉన్న పటేల్‌చింత తండా గిరిజనులు పొరుగు ఊరికి రావాలంటే వాగు దాటాల్సి ఉంటుంది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జుంటుపల్లి ప్రాజెక్టుకు వచ్చే వరద కాల్వ ఉధృతంగా ప్రవహిస్తోంది. తండాకు వెళ్లాన్నా, తండా నుంచి బయటకు రావాలన్నా ఈ వరద దాటాలి. స్కూలుకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనులకు వెళ్లే గిరిజనులు మూడు రోజులుగా నరకయాతన పడుతున్నారు. వాగుకు ఇరువైపులా తాడు కట్టి దాన్ని పట్టుకుని దాటుకుంటూ వెళుతున్నారు. ఈ విషమ పరిస్థితి ప్రతి వర్షాకాలంలో చవిచూస్తున్నారు. రెండేండ్ల క్రితం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తండాను సందర్శించి వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు.

# ఏక్షణమైనా పిడుగులు పడొచ్చు!

≫ చిత్రపటంవద్ద ఆయన పూలు జల్లి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు తమ్మినేనికృష్ణయ్య, తుపాకుల ఏడకొండలస్వామి, మండల టిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్,కొర్లకుంట నాగేశ్వరరావు, ఎనికె జానకిరామయ్య, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్,గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాలనరేష్, వాకదాని నాగేశ్వరరావు, కళ్ళెం కృష్ణారెడ్డి, యడవల్లి సైదులు, తలశిల రాధాకృష్ణమూర్తి, చవళం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌లో సివిసిగా ప్రమాణం చేసిన సురేష్ ఎన్ పటే చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

# సివిసిగా సురేష్ ఎన్ పటేల్

≫ ఆయన వైదొలిగారు. సివిసితోపాటు మరో ఇద్దరు విజిలెన్స్ కమిషనర్లు కూడా ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా ఎవ్వరూ లేరు. ప్రధానిమోడీ అధ్యక్షతన ఉన్న ముగ్గురుసభ్యుల ప్యానెల్ జులైలో సమావేశం అయి సివిసి, విజిలెన్స్ కమిషనర్ల పోస్టులుభర్తీచేయాలనినిర్ణయించింది. ప్యానెల్‌లో కేంద్ర హోంమంత్రిఒకరుకాగా లోక్‌సభలో విపక్ష నేత మరొకరు సభ్యులుగా ఉంటారు. మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అరవింద్‌కుమార్, మాజీ అధికారి ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవలపేర్లను విజిలెన్స్ కమిషనర్లుగా పరిశీలించింది. సివిసి ఆధ్వర్యంలోనే వీరుకూడా కమిషనర్లుగా ప్రమాణంచేసారు.

# మునుగోడులో 3 ముక్కలాట!

≫ కార్యక్రమాలను ప్రధానంగా చెప్పనుంది. ఇదిలా ఉండగా, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని బిజెపిలో చేర్చుకునేందుకు దాదాపుగా రంగం సిద్ధమైంది. బిజెపి ముఖ్యనేతలు ఈటల రాజేందర్, డికె అరుణ,వివేక్ తదితరులు త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి అమిత్‌షాతో సహ బిజెపి జాతీయ నేతలను కలువనున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేరికకు హైకమాండ్ అనుమతి తీసుకోనున్నారు. అలాగే రాజగోపాల్‌రెడ్డి కాషాయా కండువా కప్పుకునే తేదీ ఢిల్లీ పెద్దలు నిర్ణయించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు నేతలు కాషాయ కండువా కప్పుకోనున్నారు. కాగా మునుగోడు ఉప ఎన్నికను కమలనాథులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మునుగోడును గెలిచి టిఆర్ఎస్, కాంగ్రెస్‌కు సవాల్ విసరాలని అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్యే పదవికి రాజీనామా ప్రకటనతో టిపిసిసి అప్రమత్తమైంది. కాంగ్రెస్ నుంచి రాజగోపాల్ రెడ్డితో ఎవరూ వెళ్లిపోకుండా... మండల,గ్రామ స్థాయి నేతలతో సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారు. మధుయాష్కీ నేతృత్వంలో స్ట్రాటజీ,ప్రచార కమిటీ ఏర్పాటు చేశారు. ఈనెల 5న మునుగోడులో కాంగ్రెస్ కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీకి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జానారెడ్డి, భట్టి విక్రమార్క,ముఖ్య నేతలు హాజరుకానున్నారు. తాజాగా ఢిల్లీలో కెసి గేణుగోపాల్‌తో జరిగిన పార్టీ రాష్ట్ర ముఖ్యనేతల సమావేశంలో మునుగోడు ఉప ఎన్నికల్లో ఎవరిని బరిలోకి దింపాలన్న దానిపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె స్రవంతితో పాటు గౌడ,పద్మశాలి సామాజిక వర్గాలకు చెందిన నాయకుల పేర్లను పరిశీలించినట్లు సమాచారం. సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన రియల్టర్ కృష్ణారెడ్డిని బరిలో దింపే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ఎవరు పోటీ చేసినా గెలిపించే బాధ్యతను నల్లగొండ జిల్లా నాయకత్వమే చూసుకోవాలని పార్టీ పెద్దలు చెప్పినట్లు తెలిసింది. రాజగోపాల్ రాజీనామాతో మునుగోడు ఉప ఎన్నిక అనివార్యమయ్యే నేపథ్యంలో... ప్రత్యేక వ్యూహ,ప్రచార కమిటీని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీలో నేతలు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బలరాం నాయక్,సీతక్క,అంజన్‌కుమార్ యాదవ్, సంపత్‌కుమార్,ఈరవతి అనిల్‌లను సభ్యులుగా నియమిస్తున్నట్లు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాగూర్ చెప్పారు.

## వారం - వర్జ్యం

**4-8-2022 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
సప్తమి రా.12-38; చిత్త మ.3-45
వర్జ్యం రా.9-13 ల 10-46
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వారఫలం

**మేషం:** ధర్మరక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.స్త్రీలకు శుభ యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుం టాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుం టాయి. సంయమనం పాటించండి.

**కన్య:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. చిరు వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ఆలోచనలు ఫలిస్తాయి. అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు చేయూతనిస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు అధికం. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** చిన్ననాటి మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 992

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు3:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 992 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,22,663 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారిసంఖ్య 4111 వరకు చేరింది. ఒక్కరోజులో 41, 182మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,66,29,003 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,12,420మంది కోలుకోగా (98.75 శాతం) బుధవారం 852 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 6132కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 376 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో14, భద్రాద్రి కొత్తగూడెంలో8, జగిత్యాలలో11, జనగామ్‌లో13, జయశంకర్ భూపాలపల్లిలో 2, జోగులాంబ గద్వాలలో1, కామారెడ్డిలో8, కరీంనగర్‌లో57, ఖమ్మంలో32, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో7, మహబూబ్‌నగర్‌లో20, మహబూబాబాద్‌లో19, మంచిర్యాలలో21, మెదక్‌లో10, మేడ్చల్ మల్కాజిగిరిలో54, ములుగులో5, నాగర్‌కర్నూలులో3, నల్లగొండలో37,నారాయణ్‌పేటలో12, నిర్మల్‌లో 0, నిజామాబాద్‌లో37,పెద్దపల్లిలో26, రాజన్న సిరిసిల్లలో20, రంగారెడ్డిలో65, సంగారెడ్డిలో 19, సిద్దిపేటలో18,సూర్యాపేటలో9, వికారాబాద్‌లో11,వనపర్తిలో7,వరంగల్ రూరల్‌లో 10,హన్మకొండలో28,యాదాద్రి భువనగిరిలో 32 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# హత్యను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

≫ దారి కాచి ఇంత పాశవికంగా చంపించేంత కోపం ఎవరిది? ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవాలను రాబట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. మల్లారెడ్డి మొత్తం 30 ఎకరాల్లో మైనింగ్ చేస్తున్నారు. 5 క్వారీల ద్వారా లాటరైట్,ఐరన్ ఓర్‌ను వెలికి తీస్తున్నారు.

# రేవంత్! రెచ్చగొట్టొద్దు

≫ అధిష్టానం సైతం తనకు ఎలాంటి చర్చలు జరపలేదన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ ప్రశ్నకు తాను మాత్ర కరుడుగట్టిన కాంగ్రెస్ వాదినని, ఉమ్మడి కుటుంబంగా పార్టీ ఆదేశానుసారం పనిచేస్తానన్నారు. టిపిసిసి అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధిష్టానానికి ఫిర్యాదు చేయబోనని, ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. మునుగోడు ఫలితంపై నో కామెంట్స్ అంటూ సమాధానం ఇచ్చారన్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 937648
2nd Prize Rs.7000/- 29987
3rd Prize Rs.3500/-
01399 47832 58242 59447 65341
78761 79931 82077 93961 97239
4th Prize Rs.200/-
0806 3247 3530 3683 5593 6784 7758
8129 9760 9818
5th Prize Rs.100/-
0661 0902 1119 2351 2844 4110 4357
5670 9018 9378
6th Prize Rs.50/-
0056 1287 2847 4290 6455 7953 8940
0265 1428 2917 4378 6616 7981 8985
0269 1487 2958 4389 6725 8024 9038
0290 1528 2987 4435 6786 8252 9052
0320 1540 2989 4643 6883 8389 9405
0361 1608 3209 4782 6975 8503 9423
0491 1851 3328 4954 7010 8533 9631
0564 1929 3382 5352 7035 8581 9633
0566 1969 3535 5401 7146 8589 9777
0632 2156 3653 5919 7416 8594 9997
0649 2159 3733 5950 7451 8701
0877 2473 3871 6202 7489 8748
0976 2612 3960 6255 7782 8805
1032 2803 4034 6285 7858 8854
1168 2838 4184 6310 7879 8935

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 249631
2nd Prize Rs.7000/- 56146
3rd Prize Rs.3500/-
19851 24973 37561 57532 68180
78772 81839 84967 90271 98631
4th Prize Rs.200/-
0351 1990 2368 2964 7563 8126 8718
9115 9545 9884
5th Prize Rs.100/-
0867 1094 1301 1333 2346 6127 7642
8608 8819 9717
6th Prize Rs.50/-
0098 1149 2383 3861 5449 7360 9258
0236 1223 2624 4084 5508 7549 9261
0329 1438 2679 4185 5700 7673 9463
0437 1483 2689 4265 5880 7936 9509
0460 1486 2690 4638 5906 8028 9537
0488 1513 2780 4648 5992 8198 9662
0547 1665 2828 4708 5994 8306 9678
0664 1711 2852 4859 6213 8343 9689
0775 1950 2998 4985 6405 8661 9782
0795 1966 3038 5219 6491 8780 9980
0828 2048 3197 5233 7068 8847
0831 2105 3393 5246 7172 8962
0928 2176 3580 5276 7186 9056
0960 2195 3760 5335 7189 9064
0976 2322 3783 5442 7232 9161

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 136582
2nd Prize Rs.7000/- 54326
3rd Prize Rs.3500/-
02457 04230 07844 13364 15631
46020 48502 80233 89981 91364
4th Prize Rs.200/-
0256 0833 2278 2504 4090 6248 8316
8540 9581 9871
5th Prize Rs.100/-
0047 1642 2010 4067 4080 5950 6688
8204 8500 9187
6th Prize Rs.50/-
0025 1270 3079 4310 6102 6958 9060
0155 1310 3108 4407 6266 7133 9069
0474 1326 3139 4429 6309 7179 9131
0488 1369 3277 4617 6360 7213 9347
0642 1475 3413 4945 6376 7326 9475
0662 1609 3546 5258 6400 7329 9605
0663 1825 3705 5312 6421 7493 9825
0858 2179 3759 5413 6468 7658 9862
0862 2537 3993 5466 6537 7902 9912
0906 2627 4003 5715 6540 8059 9924
0926 2713 4068 5885 6567 8128
0928 2729 4077 5886 6607 8129
0955 2795 4155 5906 6618 8283
1131 2956 4167 5976 6896 8309
1227 3074 4184 5994 6908 8792

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 145327
2nd Prize Rs.7000/- 15587
3rd Prize Rs.3500/-
05531 09993 19370 24982 28765
63765 79685 96207 97756 97879
4th Prize Rs.200/-
1200 1289 3878 3974 5540 6099 6289
6559 8672 8981
5th Prize Rs.100/-
0698 0917 1281 1416 1503 2432 3995
4898 5610 8568
6th Prize Rs.50/-
0047 0988 3130 5175 6216 7437 9211
0058 1265 3151 5270 6455 7505 9268
0156 1334 3408 5297 6525 7541 9313
0246 1377 3474 5331 6657 7582 9315
0273 1805 3497 5415 6762 7980 9325
0280 1922 3602 5496 6809 8168 9390
0350 2008 3631 5527 6814 8313 9444
0472 2171 3674 5606 6845 8326 9566
0473 2199 4098 5621 6980 8381 9695
0634 2255 4121 5859 6989 8454 9704
0683 2309 4205 5998 7133 8467
0685 2335 4570 6165 7206 8896
0815 2509 4726 6194 7218 8950
0861 2598 4756 6210 7237 8971
0883 2894 5063 6213 7273 9006

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 763596
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
06427 09602 09732 28828 57255
68739 69120 78909 82520 90812
4th Prize Rs.200/-
2084 2146 2471 2911 3294 3841 5563
6300 6598 9061
5th Prize Rs.100/-
0138 1368 1771 2765 3058 4538 5237
6415 8279 9949
6th Prize Rs.50/-
0105 1927 2875 4674 6164 7606 8738
0153 1972 2915 4691 6185 7645 8765
0338 1976 3163 5013 6347 7801 8865
0453 2024 3333 5300 6355 7829 8923
0491 2101 3570 5379 6505 7842 9495
0723 2144 3747 5491 6524 7869 9526
0903 2168 3863 5585 6675 7957 9560
0930 2179 3888 5621 6838 7982 9586
0942 2279 4076 5862 6848 8001 9686
0959 2325 4338 5879 7119 8041 9787
1412 2382 4419 5908 7140 8099
1577 2394 4426 5979 7153 8142
1704 2531 4430 6053 7182 8155
1734 2592 4585 6065 7375 8472
1775 2871 4667 6127 7469 8711

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 975843
2nd Prize Rs.7000/- 05084
3rd Prize Rs.3500/-
20367 21778 21836 55655 58653
72687 78167 91973 93165 93875
4th Prize Rs.200/-
0248 2292 3961 4174 4304 5397 5822
8470 9545 9774
5th Prize Rs.100/-
0164 0581 1606 1667 3442 6009 7374
7957 9026 9404
6th Prize Rs.50/-
0094 1020 2620 3752 5200 7209 9137
0223 1038 2631 3757 5338 7322 9231
0294 1072 2713 3796 5445 7473 9277
0405 1087 2806 3949 5637 7956 9395
0482 1102 2808 4092 5873 7966 9431
0496 1243 2842 4104 6027 8000 9602
0610 1503 2954 4605 6512 8035 9711
0718 1538 3015 4674 6519 8052 9967
0759 1808 3143 4900 6552 8245 9985
0762 1935 3220 4927 6640 8383 9993
0794 1997 3275 4933 6798 8640
0845 2129 3298 4977 6966 8675
0882 2227 3307 5005 7016 8801
0893 2242 3522 5067 7156 9023
0941 2483 3645 5136 7185 9079

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 562906
2nd Prize Rs.7000/- 77986
3rd Prize Rs.3500/-
08444 20153 24157 33181 69071
69571 72454 74826 77482 90469
4th Prize Rs.200/-
0618 2776 5413 6636 7454 7592 7910
8174 8968 9161
5th Prize Rs.100/-
0282 3937 4672 5046 6083 6612 7405
7967 8059 8285
6th Prize Rs.50/-
0217 1522 2904 4777 6466 7520 9172
0274 1639 2938 4812 6486 7549 9240
0278 1689 2958 4880 6663 7586 9279
0309 1696 3005 5303 6935 7685 9421
0458 1978 3032 5374 6996 7941 9460
0482 2066 3064 5429 7012 8055 9556
0523 2095 3071 5534 7045 8071 9624
0749 2297 3692 5535 7144 8140 9629
0832 2458 3777 5607 7217 8164 9762
0888 2587 4012 5624 7248 8187 9810
0899 2592 4112 5856 7292 8243
0947 2697 4304 5858 7298 8259
1115 2777 4344 6053 7321 8624
1168 2848 4441 6247 7368 8879
1193 2896 4458 6359 7407 9011

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 922885
2nd Prize Rs.7000/- 72768
3rd Prize Rs.3500/-
00112 14991 24126 27875 45293
45695 47663 65459 68396 77613
4th Prize Rs.200/-
0043 1753 3307 4376 5843 7255 7611
8386 8559 9642
5th Prize Rs.100/-
0029 0801 1141 3421 3970 4434 5842
6727 8690 9177
6th Prize Rs.50/-
0005 1527 3067 4443 5990 7597 9281
0099 1608 3167 4458 6009 7692 9421
0247 1705 3299 4713 6018 7851 9460
0308 1879 3371 4813 6117 7899 9512
0394 1928 3376 4875 6139 8033 9676
0446 2078 3571 4920 6321 8040 9698
0495 2121 3819 5253 6410 8220 9788
0601 2464 3932 5320 6507 8259 9849
0693 2501 3965 5328 6588 8538 9968
0877 2618 4028 5409 6713 8824 9985
0879 2638 4051 5434 6779 8881
0893 2864 4243 5588 7053 8929
1089 2865 4366 5895 7108 8930
1260 2902 4413 5913 7412 8956
1283 3010 4423 5944 7596 9263

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 352952
2nd Prize Rs.7000/- 42717
3rd Prize Rs.3500/-
02502 04135 06608 29681 35147
36014 40698 47970 78631 88570
4th Prize Rs.200/-
0806 1626 1951 4056 4567 4785 5453
5969 7088 9093
5th Prize Rs.100/-
1007 1628 2955 3489 3791 4675 4694
7753 7947 9191
6th Prize Rs.50/-
0123 1920 3224 4732 6018 8462 9536
0138 2108 3250 4760 6033 8647 9546
0151 2205 3356 4823 6109 8794 9614
0641 2373 3463 4887 6331 8823 9620
0732 2457 3476 4918 6345 8897 9667
0800 2599 3517 5131 6455 8924 9669
1037 2613 3605 5200 6477 8948 9735
1204 2682 3894 5233 6498 8979 9750
1265 2732 3937 5428 6512 9129 9836
1541 2918 3954 5440 6710 9260 9862
1549 2939 4087 5589 6795 9310
1748 3005 4397 5714 7613 9358
1765 3103 4600 5793 7651 9406
1781 3116 4605 5800 8364 9426
1904 3146 4647 5889 8426 9486

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 635160
2nd Prize Rs.7000/- 72573
3rd Prize Rs.3500/-
29547 50346 50552 58269 63955
66815 78838 85469 86781 98684
4th Prize Rs.200/-
1995 2135 5767 5799 6563 6820 8531
9309 9510 9717
5th Prize Rs.100/-
0181 1302 1964 2689 4635 6616 7742
7971 8357 9102
6th Prize Rs.50/-
0049 1358 3101 4056 5684 6897 8932
0313 1534 3214 4182 5809 6898 8953
0385 1551 3298 4521 5885 7111 9101
0392 1643 3339 4651 5886 7137 9165
0518 1906 3349 4670 5942 7216 9458
0535 1951 3437 4691 6067 7327 9494
0587 1954 3604 4796 6146 7599 9516
0681 1966 3660 4877 6251 7623 9650
0684 2025 3671 5023 6394 7810 9752
0798 2039 3771 5121 6395 8063 9986
0803 2195 3772 5141 6582 8083
0960 2342 3795 5384 6655 8137
1129 2586 3804 5646 6735 8215
1294 2786 3987 5652 6752 8773
1343 3043 4020 5682 6874 8926

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 276931
2nd Prize Rs.7000/- 98655
3rd Prize Rs.3500/-
19527 21641 32424 43139 43886
54258 65442 76346 87544 87704
4th Prize Rs.200/-
0833 2373 3775 4557 5416 5453 6236
6552 7901 9663
5th Prize Rs.100/-
2025 2225 2744 2993 3501 5592 5820
6273 7543 8973
6th Prize Rs.50/-
0005 0873 3387 4848 6089 7153 8787
0006 0985 3409 4897 6162 7343 8791
0032 1010 3429 4947 6164 7516 8810
0193 1047 3496 4994 6270 7529 8895
0270 1174 3542 5013 6381 7535 9277
0288 1264 3812 5128 6532 7652 9524
0331 1267 3830 5138 6535 7731 9630
0368 1272 3860 5226 6582 7742 9643
0418 1589 4002 5523 6593 7899 9838
0461 1719 4201 5550 6706 7915 9856
0554 1787 4245 5593 6784 8003
0629 1897 4286 5618 6788 8021
0755 2014 4377 5728 7011 8027
0785 2405 4513 5872 7091 8207
0859 2534 4660 5983 7094 8540

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 475466
2nd Prize Rs.7000/- 97280
3rd Prize Rs.3500/-
18812 29436 31287 31614 42517
42744 53612 53917 75311 86136
4th Prize Rs.200/-
0486 0492 1368 2221 4159 5835 6971
9131 9381 9659
5th Prize Rs.100/-
0120 1384 1388 2664 4614 5294 5612
6875 7197 9372
6th Prize Rs.50/-
0000 1707 2511 3594 5489 6891 8959
0134 1791 2536 4025 5704 7120 9081
0255 1855 2624 4102 5826 7224 9213
0304 1999 2745 4129 6343 7279 9286
0543 2007 2758 4144 6394 7482 9313
0642 2086 2803 4181 6465 7645 9360
0752 2122 2863 4281 6534 7670 9435
0847 2147 2927 4452 6540 7785 9622
0948 2159 2996 4461 6550 7919 9742
1064 2177 3090 4694 6610 8004 9892
1219 2222 3223 4722 6619 8184
1250 2369 3274 4959 6628 8210
1344 2409 3282 5199 6674 8545
1637 2445 3369 5217 6745 8611
1664 2452 3447 5425 6861 8763

# 'సుప్రీం' సిజె ఎన్వీ రమణకు 5న ఒయు గౌరవ డాక్టరేట్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవాన్ని ఈ నెల 5న ఓ.యూ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌విరమణకు అందజేయనున్నారు. 21సంవత్సరాల తరువాత గౌరవ డాక్టరేట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ ఒకే ఒక్కడు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌ఎన్‌విరమణ అందుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న మొదటి తెలుగు వ్యక్తిగా చీఫ్ జస్టిస్ ఎన్వీరమణ ఓ.యూచరిత్రలో నిలిచిపోనున్నారు. సుప్రీం కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణ అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఆయన విశిష్టసేవలను గుర్తించి ఓ.యూ గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తోంది. ఎన్వీరమణ 48వ గౌరవ డాక్టరేట్‌ను అందుకోనున్న 5వ న్యాయమూర్తి.

**పలువురికి పిహెచ్‌డీలు:** పిహెచ్‌డిలు పూర్తి చేసిన సుమారు 240 మంది విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలను(డాక్టరేట్)లను, 55 గోల్డ్‌మెడల్స్‌ను పిహెచ్‌డీ కోర్సుల్లో అందజేయనున్నారు.

# ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో విచారణ వేగవంతం

**హైదరాబాద్, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ఆర్మూర్‌ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో బంజారాహిల్స్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఎఫ్‌ఐఆర్‌లో ప్రధాన నిందితుడు ప్రసాద్‌గౌడ్‌తోపాటు అతనిభార్య లావణ్యను ఏ2గాచేర్చారు. ఇదిలా ఉంటే జీవన్‌రెడ్డి హత్యాయత్నం చేసుకు సంబంధించిన విచారణలో పలు కీలకఅంశాలు వెల్లడైనట్లు తెలుస్తుంది. నిందితుడు ప్రసాద్ రూ.32వేలు చెల్లించి మహారాష్ట్ర నాందేడ్‌లో గన్ కొనుగోలు చేసినట్లు గుర్తించారు. గన్‌కొనుగోలుకు సహకరించిన ప్రసాద్ స్నేహితులతో పాటు డీలర్ సంతులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా గ్రామంలో తనను ఒంటరి చేసిన టిఆర్ఎస్ నాయకులను బెదిరించేందుకే గన్ కొనుగోలు చేసినట్లు నిందితుడు ప్రసాద్ పోలీసుల విచారణలో చెప్పినట్లు తెలుస్తుంది. జీవన్‌రెడ్డి ఇంటికి వెళ్ళిన ప్రసాద్ ఎమ్మెల్యేను కలవాలని చెప్పడంతో సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించారు. అయితే ప్రసాద్‌ను చూసిన ఎమ్మెల్యే ఎందుకు వచ్చావని తిడుతూ బయటకు పంపే ప్రయత్నం చేశారు. దీంతో జీవన్‌రెడ్డి, ప్రసాద్ మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ప్రసాద్‌ను నెట్టివేయడంతో అతనివద్ద తుపాకీ ఉన్న విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఆయన సిబ్బందితో కలిసి ప్రసాద్‌ను నిర్బంధించి పోలీసులకు సమాచారం అందించారు.



# ఎన్టీఆర్ కుమార్తెకు కన్నీటి వీడ్కోలు

## అంత్యక్రియలకు హాజరైన పలువురు ప్రముఖులు, అభిమానులు

## పాడెమోసిన బాలకృష్ణ, రామకృష్ణలు

**హైదరాబాద్, ఆగస్టు 3,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి ,దివంగత ఎన్టీఆర్ చిన్నకుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి భౌతిక కాయానికి అంత్యక్రియలు బుధవారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో పూర్తయ్యాయి. ఈఅంత్యక్రియల్లో బాలకృష్ణ, రామకృష్ణ ,నారాచంద్రబాబు నాయుడు, లోకేష్, దగ్గుబాటి వెంకటేశ్వర్‌రావు, కంఠమనేని కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అంతిమ సంస్కారాలను ఉమామహేశ్వరి భర్త శ్రీనివాస్ పూర్తిచేశారు. కాగా ఎన్టీఆర్ నాల్గోవ కుమార్తె అయిన సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఎన్‌టిఆర్ కుటుంబంలో విషాదం అలుముకుంది. ఉమామహేశ్వరి పెద్ద కుమార్తె విశాల కుటుంబం ఆమెరికాలో ఉండడంతో ఆమె వచ్చే వరకు అంత్యక్రియలు జరపలేదు. బుధవారం తెల్లవారుజామున వారు హైదరాబాద్ చేరుకుని తల్లి పార్థివ దేహానికి నివాళ్లుఅర్పించారు. అలాగే ఉమామహేశ్వరిని కడసారి చూసేందుకు పలువురు రాజకీయ, సినీప్రముఖులు తరలివచ్చిన నివాళ్ల అర్పించారు. అనంతరం ఆమె నివాసం నుంచి జూబ్లీహిల్స్ మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర సాగింది.

# రేవంత్‌రెడ్డికి వ్యక్తిత్వం ఉందా?

## కౌంటర్ ఇచ్చిన రాజగోపాల్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి అసలు వ్యక్తిత్వం ఉందా? అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఘాటు స్పందించి కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వ్యాపారాలు చేయకుండానే ఇన్ని కోట్లు ఎలా వచ్చాయంటూ ప్రశ్నించారు. వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేస్తారన్నారు. రాజకీయనేత ముసుగులో డబ్బులు వసూలు చేశారన్నారు. రేవంత్ ఒక ప్లాన్ ప్రకారమే తెలంగాణ టిడిపిని ఖతం చేశారన్నారు. టిపిసిసి చీఫ్ అయిన తరువాత రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నాన్నారు. ఈ పద విని డబ్బులిచ్చి తెచ్చుకున్నారు.

సిఎం కావడమే రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ఆయన ఓ బ్లాక్‌మెయిలర్ అని, అలాంటి వ్యక్తులతో తాను నీతులు చెప్పించు కోవాలా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ నేతృత్వంలో టి కాంగ్రెస్ బతకదని, ఆయన కింద పనిచేసేందుకు ఎవరూ సిద్ధంగా లేదన్నారు.

కాంట్రాక్టుల కోసమే తాను అమ్ముడు పోయానని మాట్లాడుతున్నారని, కాంట్రాక్టులను అమ్ముడుపోయినట్లు నిరూపిస్తారా? అన్నారు. నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. నిరూపించకపోతే రేవంత్ రాజకీయ సన్యాసం తీసుకుం టారా అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ రేవంత్ జాగీర్‌కాదని, రేవంత్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.

# అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పెంపు

## 16 వరకు అవకాశం కల్పించిన అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువును పెంచుతూ యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రవేశ గడువును ఈ నెల 16 వరకు పొడిగిస్తున్నట్టు యూనివర్సిటీ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

డిగ్రీఓ బీఏ, బీకాం, బీఎస్సీతోపాటు పీజీలో ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్‌సీ, బీఎల్ఐఎస్సీతోపాటు పీజీ డిప్లమా కోర్సులు, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో చేరడానికి ప్రవేశ గడువును ఈ నెల 16 వరకు పొడిగించినట్టు తెలిపారు.

పూర్తి వివరాల కోసం దగ్గరలోని అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని లేదా యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లోనూ చూడాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 7382929570/ 580/ 590/ 600 నంబర్లలో లేదా 040-23680290/ 291/ 294/ 295ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

# బస్వాపురం చేరిన బండి పాదయాత్ర



**భువనగిరి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా బుధవారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చేరుకుంది. బుధవారం బస్వాపురం గ్రామంలో ప్రజా సంగ్రామ యాత్రకు జిట్ట బాలకృష్ణారెడ్డి ఆద్వర్యంలో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్ కుటుంబం బాగుపడిందని, పేదల బతుకులు బాగుపడలేదని అన్నారు. బస్వాపురం రిజర్వాయర్‌కు సంబందించి ముంపు గ్రామాలైన తిమ్మాపురం, బస్వాపురం, లప్పానాయక్ తండాతో పాటు ముంపు గ్రామాలు ఉన్నాయన్నారు. భువనగిరిలో నిర్వహించిన బహిరంగ సభలో కేసిఆర్ తెలంగాణలో ఎకరం రూ.15 లక్షలు భూమి రేటు ఉండేదని ఇప్పుడు రూ.50 లక్షలు అమ్ముడుపోతుందని తెలిపారని గుర్తు చేస్తూ ఆయన మాట ప్రకారం ముంపు నిర్వాసితులకు ఎకరానికి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల పక్షాన పోరాటం చేస్తామని, వారికి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాడుతుందన్నారు. 30 వేల కోట్లు ఉన్న ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని లక్ష 40 వేల కోట్లకు పెంచి కమీషన్‌ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత ఏ ఒక్కరికీ నూతన రెషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు కనీస జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని కేంద్ర తరపున భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి 218 కోట్ల 38 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు. గతంలో గ్రామ పరిపాలనే ధ్యేయంగా సర్పంచే రారాజు అన్న ముఖ్యమంత్రి గ్రామాలకు ఎన్ని నిధులు ఇచ్చారో బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ బస్వాపురంలో విద్యార్థులతో బండి సంజయ్ ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, గూడూరు నారాయణరెడ్డి, రాణి రుద్రమాదేవి, పొత్తంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, కాసం వెంకటేశ్వర్లు, వేముల అశోక్, గొంగిడి మనోహర్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు, మాజి మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ వల్దాస్ రాజు కాలభైరవ తదితరులు పాల్గొన్నారు.

# క్యాసినో వ్యవహారం..మూడవ రోజూ కొనసాగిన ఇడి విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణ మూడవ రోజుకు చేరింది. ఈ కేసులో పదుల కోట్ల రూపాయలను హవాలా రూపంలో విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న నగరానికి చెందిన వ్యాపారులు చీకోటి ప్రవీణ్, దాసరి మాధవరెడ్డిలతో పాటు ట్రావెల్ ఏజెంట్ సంపత్‌లను ఈడీ అధికారులు బుధవారం కూడా పది గంటల పాటు విచారించారు. వీరిని సోమ, మంగళవారాల్లోనూ పదేసి గంటలకు పైగా విచారించడం తెలిసిందే. బుధవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో బషీర్‌బాగ్‌లోని ఈ డీ కార్యాలయానికి ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌లు హాజరుకాగా వారిని నేరుగా విచారణ గదికి తీసుకువెళ్లిన ఈడీ అధికారులు అనంతరం వరుసగా ప్రశ్నల వర్షం కురిపించారు. మొదటి రెండు రోజులకు భిన్నంగా బుధవారం నాడు ఈడీ అధికారులు ముగ్గురి బ్యాంక్ స్టేట్‌మెంట్స్‌ను వారి ముందు వుంచి అందులో జరిగిన లావాదేవీల తాలూకు నగదు ఎలా వచ్చింది...? ఎక్కడి నుంచి వచ్చింది...? వీటిని పంపిన వారు ఎవరు...? ఏ లావాదేవీలకు సంబంధించి పంపారు? పంపిన వారు ఎవరు ?వారు ఏం చేస్తుంటారు? ఎక్కడ వుంటారు?వారి తాహతు ఎంత ? వారి వ్యాపార కార్యకలాపాలు ఏమిటీ? అనేకోణంలో ఈడీ అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. ఇదే సమయంలో గోవాతో పాటు శ్రీలంక, నేపాల్, ఇండోనేషియా, థాయ్‌లాండ్‌లలో కొనసాగుతున్న క్యాసినోలకు అధిపతులు ఎవరు? ఇందులో భారత్‌కు చెందిన వారు ఎవరైనా వున్నారా? తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఎవరైనా వున్నారా? అనే అంశాలపైనీ ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. క్యాసినోలకు ఎంత కాలంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన బడాబాబులు వెళుతున్నారు? వీరిలో క్రమం తరచూ వెళుతున్న వారుఎంతమంది?అనే అంశాల పైనా ఆరా తీసినట్లు సమాచారం. ఈడీ అధికారుల ప్రశ్నలలో చాలా ప్రశ్నలకు ముగ్గురు సరైన సమాధానాలు చెప్పలేక పోయారని తెలిసింది.

### నాకు రాజకీయ నాయకులతో సంబంధాలు లేవు: ప్రవీణ్ వెల్లడి

కాగా విచారణ సందర్భంగా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ తనకు ఏ రాజకీయ నాయకుడితోనూ, ఏ పార్టీతోనూ సంబంధాలు లేవని ప్రవీణ్ తెలిపాడు. తన వ్యాపారం తనదని, ఇందులో తనకు ఎవరితోనూ భాగస్వామ్యం లేదని అతను వెల్లడించాడు. ఆధ్యాత్మిక స్వాములతో పాటు ఎపి సిఎం జగన్‌తో తనకు సంబంధాలు వున్నాయని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వీటన్నింటిపై చర్యలు తీసుకోవాలని తాను సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అతను తెలిపాడు.

# స్వాతంత్ర్య వజ్రోత్సవ లోగో ఆవిష్కరణ

## 8 నుండి 22 వరకు ద్విసప్తాహ వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3 ప్రభాతవార్త :** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాల పురోగతి ప్రగతిని ప్రస్ఫుటిస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 8 నుండి 22వ తేదీవరకు 15రోజు లపాటు స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్, సిఎం ఓఎస్‌డి దేశపతి శ్రీనివాస్, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ రాజమౌళి, రాష్ట్ర సాధారణ పాలనశాఖ ముఖ్యకార్యదర్శి శేషాద్రిలతో కలిసి వజ్రోత్సవ లోగోను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. ఈ వేడుకలు కేంద్ర ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రం నిర్వహించడంలేదని స్పష్టం చేశారు. అనంతరం ద్విసప్తాహం నిర్వహించాలని తలపెట్టిన కార్యక్రమాల గురించి కె.కె వివరిస్తూ 15 రోజులపాటు పాఠశాలలు, కళాశాలల్లో మహాత్మగాంధీ సినిమా ప్రదర్శన, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, ప్రధాన కూడళ్ల తదితర ముఖ్యప్రదేశాల్లో రంగు రంగు డిజిటల్ దీపకాంతులు, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు ఏర్పాటు, రక్షాబంధన్ రోజున జాతీయజెండాతో రక్షాబంధన్ కట్టుకోవడం, ఫ్రీడమ్ పేరుతో వివిధ క్రీడల నిర్వహణ, విజేతలకు ఫ్రీడమ్‌కప్స్, ఫ్రీడమ్ రన్, జాతీయ కళావేదిక రవీంద్రభారతిలో 15రోజుల పాటు ప్రముఖ కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి పాటలు, శాస్త్రీయ సంప్రదాయ జానపద నృత్యాలు, వ్యాసరచన వక్తృత్వ చిత్రకళా పోటీలు, అన్నిరంగాలకు చెందిన అన్నివిభాగాల్లో ప్రముఖులకు, పోటీల్లో విజేతలకు 75 వసంతాల స్వాతంత్ర అవార్డులు, రక్తదాన శిబిరాలు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ, వనమహోత్సవం, పుస్తక ప్రదర్శనలు, చిత్రకళాప్రదర్శనలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్యంగా ప్రతీ జిల్లాల్లో స్వాతంత్రవజ్రోత్సవ జిల్లా కమిటీల ఏర్పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీఇంటిమీద జాతీయ జెండాను ఎగురవేయాలన్న సంకల్పంతో కోటి25లక్షల జెండాలను ఉచితంగా వివిధశాఖల ద్వారా ప్రజలందరికీ అందించడం జరుగుతుందని, క్రమశిక్షణతో మెలుగుతున్న75మంది ఖైదీల విడుదల, వరంగల్ జైలును ఓపెన్ జైలుగా ప్రకటించేందుకు కృషి, 75మంది స్వాతంత్ర్య సమరయోధులకు ఘనసత్కారం తదితర కార్యక్రమాలనునిర్వహించాలని కమిటీ నిర్ణయించిందని, వీటిని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు కె.కేశవరావు తెలిపారు.




బుధవారం స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల లోగోను ఆవిష్కరిస్తున్న కె.కేశవరావు, రమణాచారి, గౌరీశంకర్, దేశపతిశ్రీనివాస్, మామిడిహరికృష్ణ తదితరులు

# రెండు రోజుల్లో గవర్నర్‌ను కలుస్తాం

## కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఫిర్యాదు చేస్తాం

## వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత లేదని పనులు చేశారని, అధికారులు మాత్రం కాంట్రాక్టరు తప్పు లేదని, అది పెద్ద తప్పేంకాదు అన్నట్లు మాట్లాడుతున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. బుధవారం పంజాగుట్టలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన వైఎస్ షర్మిల అనంతరం జలసౌధ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం చీఫ్ ఇంజనీర్ మురళీధర్‌రావును కలిసి వినతి పత్రం అందించారు. ప్రాజెక్టుల పేరుతో జరుగుతున్న భారీ అవినీతిని బయట పెట్టి చర్యల తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అవినీతిని బయటపెట్టాలంటూ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్ ఎన్నో మాటాలు చెప్పాడని, ఒక అద్భుతం అయితే మూడేళ్లలో ఎందుకు మునిగిపోయిందన్నారు. 80వేల పుస్తకాలు చదవినా అని చెప్పే కెసిఆర్ చేసింది ఇదేనా అన్నారు. ప్రాణిహిత చేవెళ్ల ప్రాజెక్టుకు వైఎస్సార్ రూ.33వేల కోట్లతో రూపొందించారన్నారు. ఆ ప్రాజెక్టుకు తలకాయ, కాళ్లు తీసేసారన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దోచుకోవడానికి కట్టిన ప్రాజెక్టుఅన్నారు. రెండు రోజుల్లో గవర్నర్‌ను కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫిర్యాదు చేస్తామన్నారు. విచారణలో నిజాలుబయటకు వచ్చే నిరసనలు తెలుపుతామన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం హర్షణీయం

## సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

## రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్ గౌడ్ అన్నారు. ఇటువంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 8నసర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణ కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా రూ. 10 లక్షల కేటాయిస్తూ బుధవారం జీవో జారీ చేయడం పట్ల కిషోర్ గౌడ్ హర్షం ప్రకటించారు. గౌడ, బీసీ సామాజిక వర్గాల తరుపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సామాజిక వర్గం ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం తాటిచెట్టు పన్ను రద్దుతో మొదలుకొని, హైదరాబాద్ నగరంలో తిరిగి కల్లు దుకాణాలను తెరిపించడం, వైన్‌షాపుల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించడం, కొత్తగా నీరా పాలసీ వరకు ఎన్నో పథకాలను తీసుకొచ్చి వారి జీవన స్థితి గతులను మెరుగుపరచడం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కిషోర్‌గౌడ్ అన్నారు. ఇప్పుడు సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు.

ఇందుకు సహకరించిన మున్సి పల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగులకమలాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్‌కు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారికంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

## హర్షం వ్యక్తం చేసిన మంత్రి శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** బహుజన వీరుడు సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల మంత్రి వి.శ్రీనివాసగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు తాను సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్‌కు రాసిన లేఖలకు తక్షణం స్పందించి రూ.10 లక్షలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదనీ ఇందుకు గాను గౌడ సామాజిక వర్గం తరఫున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి శ్రీనివాసగౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వరంగల్ జిల్లాలో పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలి

## సీఎం కేసీఆర్‌కు సీపీఐఎం కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు3, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలో పేదల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వరంగల్ జిల్లాలో గత 2 మాసాల నుంచి వేలాది మంది పేదలు ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్నారని.. జక్కలొద్ది గ్రామంలోని సీలింగ్, మిగులు, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని అక్కడే నివాసం ఉంటున్నారని వీరందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు బుధవారం లేఖ రాశారు. జక్కలొద్ది గ్రామంలో సర్వే నంబర్ 102 నుంచి 154 వరకు మొత్తం 296 ఎకరాల విస్తీర్ణం గల సీలింగ్ భూమి ఉందని.. అందులో 246 ఎకరాలు కబ్జాకు గురైందని.. కేవలం 50 ఎకరాలు మాత్రమే మిగిలినట్టు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయన్నారు. కబ్జాకు గురికాగా మిగిలిన భూమిలో వేలాది మంది ఇల్లులేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. పెద్ద పెద్ద భూబకాసురులు వందలాది ఎకరాల భూములు కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని.. కానీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలు కేవలం 60 గజాల్లో గుడిసెలు వేసుకొంటే మాత్రం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. పేదలపై నిర్బంధం కొనసాగుతోందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న సుమారు 500 మంది పేదలపై కేసులు పెట్టారని.. పదుల సంఖ్యలో సీపీఐఎం కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని గుర్తు చేశారు. కాబట్టి తక్షణమే జోక్యం చేసుకొని వరంగల్ జిల్లాలో పేదల అధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్ల స్థలాల కోసం కేటాయించి.. క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# ఇది కూడా జోకేనా మోడీజీ: కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు3:** ప్రధానమంత్రి తన అబద్దాల పర్వంలోని భాగంగా దేశంలోని ప్రజలందరికి 2022 నాటికి పక్కా ఇళ్లు ఇస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయాడంటూ రాష్ట్ర, ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు గుర్తుచేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలోని ఏ ఒక్కరూ కూడా ఇళ్లు లేకుండా ఉండరన్నారు. కరెంట్,గ్యాస్,శౌచాలయం, ఇంటింటికి నల్లా కనెక్ట్ చేస్తామని హామీ ఇచ్చిన సంగతిమర్చిపోయారా?అని మోడీ ప్రసంగిస్తున్న వీడియోను కెటిఆర్ ట్వీట్ చేశారు. ప్రతి ఇంటిపైనా జాతీయ జెండా పెట్టాలని ప్రధాని చెప్పడంమంచిదే అని,ఇచ్చిన హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. ఇది కూడా జోకేనా? కెటిఆర్ ట్విట్టర్ ద్వారా అడిగారు.



# నారాయణగిరిలో 9న ఛత్రస్థాపనం

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో తిరుమలగిరులలైప అత్యంత ఎత్త యిన నారాయణగిరి శిఖరంపై శ్రీవారి పాదాలచెంత ఈనెల 9వతేదీ ఛత్రస్థాపనం జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో ఆవిర్భవించిన తొలిరోజుల్లో మొదటగా ఇక్కడ కాలుమోపినట్లు పురాణాల కథనం. ప్రతి ఏటా శ్రావణ శుద్ధ ద్వాదశిరోజు ఛత్రస్థాపనోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 9వతేదీ శ్రీవారిపాదాలకు స్నపనతిరు మంజనం అభిషేకాదులు నిర్వహించి, అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టిస్తారు.



# ఎపి మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణికి పితృవియోగం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి తండ్రి నారాయణ మూర్తి బుధవారం సాయంత్రం గుండె పోటుతో స్వగ్రామం దొరమామిడిగ్రామంలో మృతి చెందారు. తొలుత గుండె నొప్పి రావడంతో జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు బంధు వులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద వైఎస్సార్సీ నాయకులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, నాయకులు కంచర్ల విష్ణు, దిర్శిపాము రాజేష్ తదితరులు పూల మాలవేసి నివాళులర్పించారు. గురువారం స్వగ్రామం దొరమామిడిలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు. కాగా, గతంలో ఈయన ఇదే మండలంలో ఉపాధ్యాయునిగా పని చేసి పదవీ విరమణ పొందారు. నారాయణమూర్తి మృతికి పలువురు సంతాపం ప్రకటించారు.

# అలిపిరిలో మళ్లీ నిఘా వైఫల్యం!

**తిరుమల, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రహిందూ ధార్మికసంస్థ తిరుమలకు ఉన్న ప్రధాన ప్రవేశమార్గం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద మరోసారి నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు వెల్లడైంది. సామాన్యభక్తులను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేసిపంపే విజిలెన్స్ సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ సిబ్బంది తాజాగా బుధవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తుల కారును తనిఖీ చేసినా కారువెనుక వైపు అన్యమత స్టిక్కర్‌ను గమనించలేదేమో? యధేచ్ఛగా తిరుమలకు అనుమతించేశారు. ఆ కారు కొండపైకి రావడంతో ఎస్ఎన్‌సి ప్రాంతంలో ఆపిన కారు వెనుకవైపు బాగంలో అన్యమత స్టిక్కర్ వుండటాన్ని స్థానికులు గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు.

వార్త

తమ నాయకులు తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ పొగిడేవారు మూర్ఖులు.

-ఒవిడ్

# చేజారుతున్న శాంతిభద్రతలు!


రాష్ట్రంకానీ, దేశం కానీ పురోగాభివృద్ధివైపు పయనించాలంటే సంక్షేమం, నిర్మాణాత్మక పథకాలు, ప్రాజెక్టులు ఎంత ముఖ్యమో శాంతిభద్రతలు కూడా అంతకంటే ఎక్కువ ముఖ్యం. ప్రజాసంక్షేమ కార్యక్రమాల కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా శాంతిభద్రతలను పరిరక్షించకపోతే అవి ఆశించిన ఫలితాలు ఇవ్వవు. శాంతిభద్రతలు క్షీణించిన నాడు అరాచకం ప్రబలి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు, ప్రజావుపయోగ కార్యక్రమాలు నిరుపయోగం అవుతాయి. లక్ష్యాన్ని చేరుకోలేవు. అందుకే గతంలో పాలకులు సంక్షేమ కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చేవారో శాంతిభద్రతల విషయంలో కూడా ఏమాత్రం తక్కువ చేసేవారు కాదు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ, విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలకు కానీ హోంమంత్రులుగా ఎవరిని నియమించినా శాంతిభద్రతల పోర్టుపోలియో మాత్రం ఏదోఒక్కసారి తప్ప నేటివరకు ముఖ్యమంత్రి గుప్పెట నుండి బయటకు రాలేదని చెప్పొచ్చు. ఎంతటి సమర్థవంతులైన నేతలు హోంమంత్రులుగా ఉన్నా శాంతిభద్రతలు మాత్రం ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. శాంతిభద్రతలు అనేవి అంత కీలకం. ఇతర ఎంతో ప్రాముఖ్యం ఉన్న శాఖలతో సహా ఉపముఖ్యమంత్రిత్వం కట్టబెట్టిన ముఖ్య మంత్రులు శాంతిభద్రతల విభాగాన్ని మాత్రం ఏ పరిస్థితుల్లోనూ ఇతరులకు కేటాయించడానికి అంగీకరించకపోయేవారు. పాలకులు ఎంతటి జాగ్రత్తలు తీసుకున్నామని చెప్తున్నా అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా నేరగాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని బీరాలు పలుకుతున్నా నేరం చేసినవారు చట్టం నుంచి ఏ పరిస్థితుల్లో తప్పించుకోలేరని హెచ్చరికలు చేస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదేమోననిపిస్తున్నది. ఇది ఇప్పటికిప్పుడు దాపురించిందని చెప్పడం లేదు. రానురాను దిగజారిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు ఒకటేమిటి ఎలాంటి నేరాలు చేయడానికి కూడా కొందరు వెనుకాడడం లేదు. చట్టం, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా, ప్రభుత్వాలన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. సోమవారం ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన న్యాయవాది మల్లారెడ్డిని దారి కాచి అత్యంత పాశవికంగా కత్తులతో పొడిచి చంపారు. భూసమస్యపై ములుగు కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి తిరిగి సాయంత్రం ఆరుగంటల సమయంలో హన్మ కొండకు వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు ములుగు మండలం పండికుంట బస్టేజ్ వద్ద ఆయన కారును ఢీకొట్టి కారులో నుంచి బయటకు లాగి సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి కత్తులతో పొడిచి హత్య చేశారు. ఇక హైదరాబాద్ శివారులో భూమికి సంబంధించిన వివాదంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. మాదాపూర్ సమీపంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో సోమవారం తెల్లవారు జామున జరిగిన తుపాకి కాల్పులు కలకలంసృష్టించాయి. ఇక మంగళవారం తెల్లవారు జామున ఆర్మూర్ శాసన సభ్యుడు జీవన్‌రెడ్డిని హత్య చేసేందుకు గ్రామసర్పంచ్ భర్త ప్రయత్నం చేస్తూ ఆయన భద్రతాసిబ్బందికి దొరికిపోయాడనేది పోలీసుల కథనం. ఏకంగా రెండు పిస్టళ్లు, కత్తితో ఆయన జీవన్‌రెడ్డి నివసిస్తున్న ఇంట్లోకి ప్రవేశించడమేకాదు మూడోఅంతస్తులోకి వెళ్లి బెడ్‌రూమ్ తలుపులు తెరిచి పిస్టల్ చూపి భయపట్టే ప్రయత్నంలో ఉండగా సిబ్బంది నిందితున్ని పట్టుకున్నట్లు పోలీసు వర్గాలు చెప్తున్నాయి. అంతకు ముందురోజు కారులో వెళుతున్న ఎంపి కుమారుడ్ని అడ్డగించి కారు ఆపి అందులోకి ఎక్కి బెదరించి 75 వేలరూపాయలు ఏకంగా ఆన్‌లైన్‌లో తమ అకౌంట్‌లో వేసుకొన్న సంఘటనకు సంబంధించి పోలీసులు కేసునమోదు చేయడమే కాదు నిందితులను పట్టుకొన్నారు.ఆ ఇక అత్యాచారాలు, కిడ్నాప్‌లకు, అదృశ్యాలకు అంతే లేకుండాపోతున్నది. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది. యేటా వేలసంఖ్యలో అదృశ్యమైపోతున్నారు. ఇలా అదృశ్యమైన మిస్టరీ కేసుల్లో ఆ కుటుంబాలు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. బతికి ఉన్నారో లేదో తెలియదు. ఉంటే వస్తారన్న ఆశతో ఎదురుచూపులు. కనపడ్డ బాబాలకు, దేవుళ్లకు మొక్కుబడులు చెల్లించుకుంటూ డబ్బులు ఖర్చు చేసుకుంటూ కాలికి బలపం కట్టుకొని ఇక్కడా, అక్కడా అని కాదు అనుమానం ఉన్న అన్ని ప్రాంతాల్లో తమ వారికోసం గాలిస్తున్న కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి. పెద్దల సంగతి దేవుడెరుగు. పసిపిల్లల అదృశ్యమైన కేసుల్లో కూడా అంతగా పురోగతి సాధించలేకపోతున్నారు. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. 2015-19 మధ్య బాలల అదృశ్యం సంఘటనలు అరవై శాతానికి పెరిగాయి. దేశ వ్యాప్తంగా యేటా సగటున అరవైవేల మందికిపైగా చిన్నారులు తప్పిపోతుంటే యాభై శాతానికి సంబంధించి ఆచూకీ కనుక్కోలేని పరిస్థితి. అదృశ్యమవుతున్న వారిలో డెబ్బైశాతం బాలికలే ఉంటున్నారు. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు అధికశాతం చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. ఈ వ్యవస్థలో రానురాను పెరిగిపోతున్న అవినీతి, అసమర్థతతోపాటు రాజకీయజోక్యం కూడా ఒక కారణం అవుతున్నది. నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా తప్పించుకోలేరనే పరిస్థితులు కల్పించాలి. అటు డబ్బు కానీ, ఇటు పలుకుబడి కానీ తమను రక్షించలేవని భయం కలిగిన నాడు ఈ నేరాలు తగ్గుముఖం పడతాయి.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



వి.జాన్సన్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

# సంబరాలు సరే.. అన్నదాతల హామీల సంగతేమిటి?

**వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసు కోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్న దని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.**



గౌని ఐలయ్య

భారతదేశం 75సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాలు జరుపుకునే నాటికి దేశంలోని ప్రతిరైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ, ఆ తర్వాత వివిధ సందర్భాల్లోనూ రైతుల ఆదాయరెట్టింపు హామీని మరింత గట్టిగా పునరుద్ఘాటించారు. 2015లో కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి నేతృత్వంలో రైతుల ఆదాయ రెట్టింపు కమిటీని ఏర్పాటు చేశారు. అమలు కోసం ఏడు అంచనాల కార్యాచరణ వ్యూహాన్ని కూడా ప్రకటించారు. ఇప్పుడు అమృతోత్సవాల సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' 75 సంవత్సరాల సంబరాలు కనీవినీ ఎరుగని రీతిలో జరపడానికి జాతీయస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. 75వారాల పాటు దేశవ్యాప్తంగా 75కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధంచేశారు. గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంనుండి ప్రధాని జెండా ఊపి అమృతోత్సవ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ ఉత్సవాలు 2023 ఆగస్టు 15వరకు జరుగుతాయి. ఈ75 సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాల సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన అన్నదాతల ఆదాయం పెరుగుదల హామీ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రైతుల ఆదాయం రెట్టింపు అమలుపై దేశంలో చర్చజరుగుతున్న సందర్భంగాప్రధాని ఆయన అనుచరబృందం చిత్రగుప్తుడి లెక్కలు చెబుతూ తమ హామీ అమలు జరిగినట్లేనని దబాయిస్తున్నారు. అసలు దేశంలో రైతాంగం పరిస్థితిఎలా ఉంది? గతం కంటే పురోగతి సాధించిందా లేక తిరోగమనంలోకి వెళ్లిందా అనేది పరిశీలించాలి. అశోక్ దళ్వాయి ఆధ్వర్యంలోని డిఎఫ్ఐ కమిటీ ఒక్కోరాష్ట్రంలో రైతుల ఆదాయం 2022-23 నాటికి ఎంత పెరగాలో గణాంకాలతో సహా వివరించింది. 2015-16లో రైతుల నెలవారీ సగటు ఆదాయం 8059 ఉన్నట్లు కేంద్రం తెలిపింది. 2015-19లో కేంద్రం జరిపిన అధ్యయనం ప్రకారం రైతుల నెలవారీ సగటు ఆదాయం 10,218 మాత్రమే ఉంది. ఇప్పటివరకు నమోదవుతున్న వృద్ధిరేటులో లెక్కించినా అమృతోత్సవాలు ముగిసే నాటికి రైతు సగటు ఆదాయం 12,955 దాటదు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న ధరల ప్రకారం 24వేల నెలసరిఆదాయం వస్తేనే రైతుల ఆదాయం రెండింతలైనట్లు లెక్క. తెలంగాణలో 2015-16లో రైతుల సగటు వార్షికాదాయం రూ.86,291గా ఉంది. ఇందులో పంట సాగుపై వచ్చింది 63,492 కాగా మిగతాది ఇతర పనుల వల్ల సంపాదించింది. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 కల్లా 2,01,431 రూపాయలకు పెరిగితే రైతుల ఆదాయం రెట్టింపు అయినట్లు అవుతుందని కమిటీ తెలిపింది. 2016 నుండి ఏడాదికి 14శాతం చొప్పున పెరిగితేనే రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. కానీ ఇదిఏనాడు 3.3శాతానికి మించలేదు. బిజెపి ఎంపి నేతృత్వంలోని స్థాయీసంఘం ఇటీవల బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో రైతుల ఆదాయ స్థితిగతులను తెలియచేసింది. రెండింతల ఆదాయం హామీ వైఫల్యాన్ని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఆ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టలేదు. రైతుల ఆదాయంపెరగలేదు సరికదా వారు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు.రైతుల ఆత్మహత్యలు ఏడాదికేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. 1995 నుంచి ఇప్పటి వరకు మూడు లక్షలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంటులోనే ప్రభుత్వం ప్రకటించింది. గతసంవత్సరంలోనే



12600 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొనేవేళ దేశంలోని రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ద్రవ్యోల్బణం పెరిగిన విధంగా రైతుల ఆదాయం పెరగలేదని డిఎఫ్ఐ కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రధాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదిసార్లు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుల ఆదాయ రెట్టింపు గురించి గట్టిగా హామీఇచ్చిన తర్వాత ఆరు బడ్జెట్లు పూర్తయ్యాయి. ఈ బడ్జెట్లలో రైతుల ఆదాయ రెట్టింపునకు సంబంధించిన ఊసే లేదు. రైతులకు ఎంఎస్పీ అందించడానికి ఉపయోగపడే పిఎం ఆశా, ధరల స్థిరీకరణ లాంటి పథకాలకు బడ్జెట్లో కోతలు విధిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులలో ప్రపంచంలో చైనా తర్వాత రెండవస్థానం మనదేశానిదే. దేశంలో సగం మందికి పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం మందికి వ్యవసాయరంగమే జీవనాధారం. అలాంటి వారి జీవన పరిస్థితిని మెరుగుపరచడానికి, వారి ఆదాయాన్ని స్వాతంత్ర్య అమృతోత్సవ సంబరాల నాటికి రెట్టింపు చేయడానికి కంకణం కట్టుకున్నామని ప్రధాని మోడీ ప్రకటించారు. ఆయన తన హామీని అమలులో పెట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వం హేతుబద్ధతని పాటించడం లేదు. సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరను ప్రకటించాలని 2007లోనే స్వామినాథన్ కమిషన్ సూచించింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తాము స్వామినాథన్ కమిషన్ సిఫారసులని అమలు చేస్తామని ప్రకటించింది. కానీ ఆ తర్వాత సుప్రీంకోర్టులో తాము దాన్ని అమలు చేయలేమని 2015లో స్వయానా కేంద్ర ప్రభుత్వమే అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రభుత్వం అరకొరగా నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం కూడా పంటలను ప్రభుత్వం సేకరించడం లేదు. మద్దతుధరకు మార్కెట్లో కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకంటే అతి తక్కువ ధరలకు వ్యాపారస్తులు రైతుల పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఈ-నామ్ మార్కెట్ పద్ధతి ద్వారా పంటలకు ఎక్కువ ధర లభిస్తుందని ప్రకటించి ఆ విధానాన్ని గత ఐదు సంవత్సరాలుగా అమలు చేస్తున్న మార్కెట్లలో కూడా మద్దతు ధర లభించడంలేదు. పాత పద్ధతిలో మార్కెట్‌లో వ్యాపారులు పంటచుట్టూ నిలబడి కొంతమేరకైనా పోటీపడి వేలం ద్వారా ధర నిర్ణయించేవారు. ఆ మాత్రం ధర కూడా ఈనామ్ విధానంవల్ల లభించడం లేదు. వ్యవసాయంలో విత్తనాల సేకరణ అత్యంత ప్రధానమైనది. కానీ నేడు విత్తనాలు రైతుల చేతుల్లో నుండి బహుళజాతి సంస్థల చేతుల్లోకి వెళ్లాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) ఎంతో కృషి చేసి సాధించిన విత్తనాభివృద్ధి టెక్నాలజీని కూడా ప్రైవేట్ కంపెనీలు కాపీ కొట్టి లాభాలు దండుకొంటున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడి అనేది కీలకం. డిఎఫ్ఐ కమిటీ కూడా వ్యవసాయానికి పెట్టుబడి కల్పనపై కేంద్రీకరణ చేయాలని నొక్కి చెప్పింది. కానీ నేటికీ మూడో వంతు రైతులకు కూడా బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ప్రైవేట్ పెట్టుబడిదారుల చేతుల్లో చిక్కి రైతులు విలవిల్లాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ ఆపని చేయడం లేదు. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలోని గ్రామీణ బ్యాంకుశాఖలను మూసివేసే చర్యలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసు కోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్న దని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. ●

(రచయిత: కార్యదర్శి అఖిలభారత రైతుకూలీ సంఘం)

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

**రామ కిష్టయ్య సంగనభట్ల**

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్‌దేశాల్లో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించిపెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలసవెళ్లే వారు 95శాతం ఒంటరిగానే వెళుతున్నారు. కార్మికులు తమ భార్యాబిడ్డలను, తల్లిదండ్రులను, కుటుంబాన్ని, కన్నఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. బతుకుతెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలతో గల్ఫ్‌దేశాల్లోఅసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మందిఎన్నారైలు మృత్యువాతపడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో, రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్‌దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతికదోపిడీ, మోసం ద్రవ్యోల్బణం, కుటుంబసభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒకసర్కిల్‌లేకపోవడం, నిరాశ, మద్యానికి బానిస అవడంలాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరుసంవత్సరాల కాలంలో ఆరుఅరబ్ గల్ఫ్‌దేశాలలో 33,930 మంది ప్రవాసభారతీయులు మృతిచెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019న లోక్‌సభకు తెలిపింది. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబరు 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. విదేశాలలో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతిచెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021న లోక్‌సభకు తెలిపింది. అన్నిదేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్‌దేశాలలో సంభవించడం గమనార్హం. ఇదిలావుండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9మే 2008నాడు జిఓ.నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్‌దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థికసహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియాఅందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షలమంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఎన్నారైపాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాదబీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ●

# జనం పాటల ఝుజ్జనకరి వంగపండు



రమాప్రసాద్ ఆదిభట్ల

ఝుజ్జనకరి జానపదం వంగపండు. ఝునకుఝునా ఝునారె, జనం పాట ఝునారె వంగపండు. పల్లెపదవు 'బిరుసు' తనం పల్లెపట్లు మెరుపుదనం వంగపండు. జనం పాటల వెలుగు పథం వంగపండు. పదునెక్కిన ప్రజాపాటల జనం ఆశల చైతన్యదండు వంగపండు. ఆటాపాటల జానపద పసందు వంగపండు. జనభాషా, జనయాసల, ఎగరేసిన ఉద్యమ పాటల జానపద ఝుజ్జనకరి జెండా వంగపండు. ఉద్యమ ఎజెండా వంగపండు. మకిలి అంటని మట్టితనం వంగపండు. తడి ఆరని మట్టి సుగంధపు పాటల చెండు వంగపండు. పల్లెపాట వెచ్చదనం, పల్లెపాట 'కచ్చాదనం వంగపండు. జనం గుండె చప్పుడు వంగపండు. జనం మెచ్చిన పాటల పొందు వంగపండు. ఘాటైన భావాల మర ఫిరంగి వంగపండు. పల్లెప్రాంత పలకరింత వంగపండు. పల్లె ప్రజల పులకరింత వంగపండు. జనం పాట ఆనవాలు వంగపండు. జనావాసాల, జనావేశాల చేవ్రాలు వంగపండు. ఉద్యమ ఊపిరి, ఉద్యమ ఒరిపిడి వంగపండు. ఉద్యమ చెలిమీ, ఉద్యమ బలిమీ వంగపండు. ఉద్యమ పాటల వాడీ, ఉద్యమ పాటల వేడీ వంగపండు. ఉద్యమ పాటల శ్వాసా, ఉద్యమ పాటల ధ్యాసా వంగపండు. ఉత్తరాంధ్ర ఒయ్యారం వంగపండు. ఉత్తరాంధ్ర సింగారం వంగపండు. ఉత్తరాంధ్రా ఉద్యమ పాటల బంగారం వంగపండు. పదాలలో పిడిబాకులు పరుగులిడితే వంగపండు పాటలవుతాయి. పాటలో ఉద్యమం పరుగుపెడితే వంగపండు గీతాలవుతాయి. మనిషిలో ఆలోచన చెరగులిడితే అవి వంగపండు పాటలు. ఉద్యమం ఉరకలెత్తి, పదం తొక్కితే అవి వంగపండు గీతాలు. పదం పదం పోటెత్తిన, పోరుబాట చూపెట్టిన ఆశల దివిటీలు వంగపండుపాటలు. చేతనను చైతన్యాన్ని జనం మెదళ్లలో నింపే సెలయేర్ల పరవళ్లు వంగపండుపాటలు. చిర్రెత్తి చివాలువ జనానికి శివమెత్తితే, ఫలితంగా ఉవ్వెత్తున శిరసు ఎత్తితే, ఉద్యమానికది ఊపిరిలూదితే, ఆ రూపాలకు ప్రతిరూపాలు వంగపండు ఆటాపాటలు. వంగపండు పాట పెత్తందారీ వ్యవస్థ మీద ఎక్కుపెట్టిన తూటా. వంగపండు పాట పెత్తందారుల పక్కలో బల్లెం. వంగపండు గీతం బడాబాబుల ఆగడాలకు ముకుతాడు వేసే కళ్లెం. బుగతలకు, బుగతల దాష్టీకాలకు అడ్డుకట్ట వేసే చైతన్యపు గొళ్లెం వంగపండు గీతం. అణగారిన వర్గాల ఆశల పూతోట వంగపండు పాట. అమాయకుల అన్నార్తుల, ఆకలి ఆక్రందనల పొలికేక వంగపండుపాట. అన్యాయాల అక్రమాలను ఎదిరించే అగ్నికణాల ఆట. అరుణోదయపు మేలుకొలుపుల తేట వంగపండుపాట. వృధార్తదృశ్యాల, యధార్థ చిత్రాల రణగొణధ్వనుల రుణాన్నినాదం వంగపండు గీతం. బీదా సాదలకు, తాడిత పీడితులకు, ఆసరాగా నిలిచే నిలువెత్తు ఊతం వంగపండు గీతం.



నేడు వంగపండు వర్ధంతి

వంగపండు పాటలలో పల్లె పట్టులలో కనిపించే సాదాసీదా ఉపమానాలు ఊసులాడుతాయి. మామూలు మాటలే మహా ఆయుధాలవుతాయి. మహాశక్తులవుతాయి. వంగపండు పాటలు ప్రజలను ఊగిస్తాయి ఉవ్వెత్తున ఎగసి పడేలా చేస్తాయి. వంగపండు పాటలలో మట్టి సుగంధం అంటుకున్న అందం ఉంటుంది. మానవతా చందనం కనిపిస్తుంది. మట్టి పొరల్లో దాగుండే పోరాట పటిమ ఊరుతుంది. ఉరుకుతుంది. వంగపండు గీతాలు జనాలను కలకత్తా కాళికలుగా మారుస్తాయి. మరో ప్రపంచపు మహా ద్వారాలను తెరిపిస్తాయి. అమాయకపు జనుల గుండెల్లో వెలుగు రవ్వల వెలుతురు దివ్వెలు వెలిగిస్తాయి. వంగపండు గీతాలలో సామాన్యుల ఆక్రందనలు వినిపిస్తాయి. అవ్యక్తమైన అనురాగం కనిపిస్తుంది. ఎలుగెత్తిన నెత్తుటి ఎర్రదనపు పోకడ అగుపిస్తుంది. అలుపెరుగని పోరాటం ధ్వనిస్తుంది. వంగపండు పాటలలో విగత జీవులు కూడా విప్లవానికి ప్రతీకలవుతాయి. వంగపండు గీతాలలో నిశానీలు సైతం నిప్పులు చెలగే అన్ని రవ్వలవుతారు. అగ్ని చిందులవుతారు. వంగపండు గీతాలు ప్రతి వారినీ శివమెత్తే సివంగిలుగా మారుస్తాయి. జాలు దులిపి దుమ్ము దులిపేలా చేస్తాయి. కత్తులు దులపరించే చిలుకలు, శంఖమూదే చెవుల పిల్లులు, బడితెలు పట్టిన మిడతలు, పులుల్ని వేటాడే మేకలు, పాముని వెంటాడే ఎలకలు, తుపాకి పట్టిన తూరీగలు, గద్దెను తన్నే గేతులు వంగపండు గీతాలలో దర్శనమిస్తాయి. కంపెనీ కూత కారుగేదె అరిచే అరుపులా వంగపండుకి వినిపిస్తుంది. ఎన్నాళ్ల నుంచో తిండిలేని వ్యక్తి వంగపండు కళ్లకు ఎండు తొక్కలా అనిపిస్తాడు. తెగబలిసిన దున్నపోతుల్లా భూస్వాములు అగుపిస్తారు. కూలన్నల నాలన్నల సంఘం పెట్టి, దొరల సంగతేంటో చూద్దాం అనే నిఖార్సైన ధైర్యం వంగపండుది. వీరుని చావుని చూసి ఎర్రని సూర్యుడేమో నల్లగా మారేడని, చంపబడ్డ వీరుని రక్తం తుళ్లి, చంద్రుడేమో ఎర్రగా అయ్యేడని అనగలిగే అచ్చమైన కవిత్వం వంగపండుది. మడిలోని బెడ్డలన్నీ మా నెత్తుటి గెడ్డలు, ఆరిన బుడ్డీలాగ గుడ్డోడైపోయేడు. నరం నరం తీగ చేసి కరంటెలుగు తెచ్చినోడ, కిర్సనూనె లైనుకాడ కర్సుకుపడి సత్తన్నవ అని అనగలగటం వంగపండుకే సాధ్యం. ఉత్తరాంధ్ర మాండలీకం పాటకు వంగపండు ఓ ఐకాన్. ప్రతి అంశం మీద స్పందించి పాటలు కట్టేరు వంగపండు. గళం విప్పి కదం తొక్కేరు. కాలికి గజ్జెలు కట్టి, నల్లని గొంగళి భుజం మీద వేసుకుని, కదులుతూ, రివ్వున చెంగున ఎగురుతూ ఎన్నెన్నో ప్రదర్శనలిచ్చేరు. భూస్వాముల గుండెల్లో పాటల గుళ్లు కురిపించేరు. ఎందరికో స్ఫూర్తి వంతమయ్యేరు. మహాకవి శ్రీశ్రీ చేత అసలైన' ప్రజాకవి' అని పిలిపించుకున్నారు. ఉత్తరాంధ్ర జానపద వాగ్గేయకారుడని అందరి చేతా అనిపించుకున్నారు. ప్రజాకవి గద్దరుతో కలిసి జననాట్యమండలి స్థాపించి ప్రదర్శన లిచ్చేరు. సిక్కోలు యుద్ధం, భూమి భాగోతం, కంపెనీ భాగోతం లాంటి రూపకాలు రాసేరు. 'ఏం పిల్లడో ఎల్దు మొస్తవ' 'ఓడ నువ్వెల్లి పోకే' యంత్రమెట్టా నడుస్తు ఉందంటే' పాటలు వంగపండుకి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. సినిమాలకు ముప్పైకి పైగా పాటలు రాసేరు. పాడేరు. కొన్ని సినిమాల్లో నటించేరు కూడా. కత్తిమొనకు ఉండే చురుకుదనం వంగపండు పాటలలో ఉంటుంది. విషయ లోతులను స్పృశించే గంభీరత్వమూ ఉంటుంది. ఇతర భాషలలోనికి వంగపండు గీతాలు అనువాదం అయ్యేయి. పురస్కారాలు కూడా అందుకున్నారు. వెరసి ప్రజాపాటకు మారుపేరు మరో పేరు వంగపండు. పూర్తిపేరు వంగపండు ప్రసాదరావు. పార్వతీపురం దగ్గర్లోని పెదబొండపల్లి గ్రామంలో జగన్నాథం, చినతల్లి దంపతులకు 1943లో వంగపండు జన్మించేరు. కలకాలం నిలిచిపోయే జనంపాటై 2020 ఆగస్టు నాలుగున పెదబొండపల్లెలో కళామతల్లి ఒడిలో కలిసిపోయేరు. ●

# ప్రజావాక్కు

## అభివృద్ధి ముఖ్యం!

గడపగడపకు కార్యక్రమంలో అధికార పార్టీనేతలను ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందని వారు నిలదీస్తున్నారు. అయితే ప్రజలు అసలు అడగవలసింది అభివృద్ధి కార్యక్రమాల అమలును. ప్రభుత్వం నెలనెలా వేల కోట్లు అప్పుతెచ్చి, పంచుతుంది. ఆపైన పన్నుల భారం విపరీతంగా పెంచారు. ఇసుక, మద్యం పెట్రోల్ ధరలు పెంచారు. ఈ డబ్బంతా ఎక్కడికి పోతుంది? అటు కాగ్‌కు, కేంద్రానికి కూడా లెక్కలు చెప్పడం లేదు. ఈ అప్పుల భారంపెరిగి, ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలపై మరింత పన్నుల భారం మోపుతారు. అదే అభివృద్ధి జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రజలపై అధిక పన్నులు వేయకుండా పాలన సాగించవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్,విశాఖపట్నం

## ఇంటింటా జ్వరాల విజృంభణ

**వరుసగా** కురుస్తున్నవర్షాలు, వాతావరణంలో మార్పులు, పారిశుద్ధ్య లేమి కారణంగా ఇంటింటా జ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరపీడితులసంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఏది సాధారణ జ్వరమో, ఏవి విష జ్వరాలో తెలియక ప్రజలు వైద్యులు, రక్తపరీక్ష కేంద్రాల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారు. టైఫాయిడ్, ఫ్లూ, మలేరియా, డెంగీ తదితర జ్వరాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవడం, అప్పుడే వండిన ఆహారం తినడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా పలు రకాల జ్వరాలను నివారించుకోవచ్చు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలి. కళాశాలల్లో, పాఠశాలల్లో వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి రక్తపరీక్షలు చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విశాఖలో కృష్ణా రివర్‌బోర్డు!

కృష్ణా రివర్ బోర్డు కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం విచిత్రంగా ఉంది. ఆకార్యాలయం విధులు కృష్ణానది పరిధిలోకి వస్తాయి. అలాగే అది రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణా నదిపై నిర్మించిన ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణను పర్యవేక్షణ చేయవలసి ఉంటుంది. మరి ఆ కార్యాలయానికి విశాఖ ఏ విధంగా అనువుగా ఉంటుందో రాష్ట్ర పాలకులు ఆలోచించరా? కేంద్రం ఇటువంటి తలతిక్క, తుగ్లక్ ప్రతిపాదనలను నిర్ద్వందంగా తిరస్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పౌష్టికాహార లోపం

**మహిళలు,** చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాలు 10, 11 స్థానాలలో నిలబడ్డాయన్న జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నివేదిక పాలకులకు కనువిప్పు కావాలి. వీరి ఆరోగ్య పరిరక్షణ కోసం రెండు రాష్ట్రాలు పెక్కు పథకాల ద్వారా గణనీయమైన ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలురావడం లేదని సదరు సర్వే అభిప్రాయపడింది. రెండు సంవత్సరాల లోపు చిన్నారులలో కేవలం తొమ్మిది శాతం మాత్రం పౌష్టికాహారం పొందగలుగుతుండగా 70 శాతం మంది సగటున రక్తహీనతతో బాధపడుతున్నారు. పౌష్టికాహారం లోపం కారణంగా అత్యధిక మరణాలు తెలుగు రాష్ట్రాలలోనే సంభవిస్తున్నాయన్న గణాంకాల పట్ల ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. మహిళల్లో రక్తహీనత సమస్య కూడా ఇక్కడా ఎక్కువగా ఉంది. ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి, అధికారుల పర్యవేక్షణా లోపంకారణంగా ప్రభుత్వ పథకాలు అక్రమార్కుల జేబులు నింపుతూ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలను అందించడం లేదన్నదిసుస్పష్టం. ప్రభుత్వాలు తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టి పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

## కృతజ్ఞత! ఎక్కడ నీ చిరునామా?

**మహాభారతంలో** కృష్ణుడు, కుంతి ఎన్ని ఆశలు పెట్టినా మరెన్ని ప్రలోభాలకు గురి చేసినా కర్ణుడు లొంగలేదు. తనని చేరదీసిన మిత్రుడిపట్ల కృతజ్ఞత చూపాడు. కడదాకా విశ్వాస బద్ధుడిగా ఉన్నాడు. అయితే ఈ రోజుల్లో ఇలాంటి వారు చాలా తక్కువగా ఉంటున్నారు. ఉప్పుతిన్న విశ్వాసం లేని వారు తిన్న ఇంటి వాసాలు లెక్కిస్తున్న వారే ఎక్కువగా ఉంటున్నారు. ఒక్క స్నేహితుల విషయంలోనే కాదు తల్లిదండ్రులు, తోడబుట్టిన వారు, పదవులిచ్చి గౌరవించిన సంస్థపట్ల కూడా విశ్వాస ఘాతుకులుగా ఉండేవారు కోకొల్లలు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వి.ఆర్.యేల సమస్యలు పరిష్కరించాలి

**రాష్ట్రవ్యాప్తంగా** ఆయాగ్రామాలలో పనిచేస్తోన్నవి.ఆర్.యేలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూఉన్నారు. గత పది రోజులుగా అన్ని మండల కేంద్రంలలో నిరవధిక సమ్మెకు దిగారు. చాలీచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీ స్తున్న వీరి డిమాండ్లు న్యాయ సమ్మతమైనవే. ఉద్యోగ భద్రత కల్పించాలని, అసెంబ్లీలో సియం చెప్పినవిధంగా పే స్కేల్స్ వర్తింపచేయాలని, వేతనాలుపెంచాలనికోరుతూ సమ్మె చేస్తున్నారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్కరోజులోనే 4.85 లక్షల మందికి వైరస్

**ప్రపంచంలో 58.44 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు**

**64.24 లక్షలకు చేరుకున్న మృతులు**

**జెనీవా,ఆగస్టు 3:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజు రోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.85 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,979 మందికి వైరస్ సోకితే వారిలో 824 మంది చని పోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.44 కో ట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 64.24 లక్షలమంది చనిపోయారు. మరో 42,213 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.29కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 21.63 కోట్లమందికి కరోనా సోకి 18.79 లక్షలమంది చనిపోయారు. మరో 8009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.36 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రు ల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.08 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.09 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12, 538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.21 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు. మరో 10, 558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.96 కోట్లవరకూ ఉంటే మరో 14.52 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులు నమోదు కాగా 2,56,964 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా నమోదుకాగా మరో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.



# నెహ్రూ - జెండా

# రాహుల్ ప్రొఫైల్ పిక్

## మోడీ పిలుపునకు కొత్త ట్విస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సమీపిస్తోన్న తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ తన సామాజిక మాధ్యమ ఖాతాల ప్రొఫైల్ చిత్రంగా జాతీయ జెండాను ఉంచారు. హర్ ఘర్ తిరంగా ఉత్సవంలో భాగంగా తాను డిపిని మార్చానని మీరు కూడా మార్చాలంటూ దేశ ప్రజలను కోరారు. ఆ పిలుపుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వీకరించారు. తన సామాజిక మాధ్యమాల డిపిని మార్చి, తనదైన ట్విస్ట్ ఇచ్చారు. ఈ త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం. ఇది ప్రతి భారతీయుడి గుండెల్లో ఉంది అంటూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ జెండాను చేతబట్టిన చిత్రాన్ని డిపిగా ఉంచారు. రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే చిత్రాన్ని ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకున్నారు. ఒకవైపు తమ దేశభక్తి చాటుతూనే తమ రాజకీయ ప్రత్యర్థికి కౌంటర్ ఇచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేళ్లు గడుస్తున్న వేళ నిర్వహిస్తున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఇటీవల ప్రధాని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 2,15 తేదీల మధ్య ప్రతిఒక్కరు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్ పిక్చర్‌గా త్రివర్ణ పతాకాన్ని ఉంచాలని కోరారు.

అలాగే ఆగస్టు 13 నుంచి 15 వరకు దేశ ప్రజలంతా తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరేయాలని వెల్లడించారు.

# వరదలతో కేరళలో 12 మంది మృతి

# 10 జిల్లాలకు రెడ్ అలెర్ట్

**తిరువనంతపురం, ఆగస్టు 3:** వరదలతో కేరళ అతలాకుతలం అవుతోంది. వరదల కారణంగా ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 12కు పెరిగింది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. ముగ్గురు జాలర్లు గల్లంతయ్యారు. 11 జిల్లాలకు చెందిన 2 వేలమందికిపైగా సహాయక శిబిరాల్లో తలదాచు కున్నారు. పది జిల్లాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ విభాగం రెడ్ అలెర్ట్ జారీచేసింది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు భారీ ఆస్తినష్టం సంభవించింది. రాష్ట్రంలో 23 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, 72 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరోవైపు భారీ వర్షాల కారణంగా ఇడుక్కి, ముల్లపెరియార్ డ్యామ్‌లలో నీట మట్టం ప్రమాదకరస్థాయికి చేరు కుంది. జలాశయాల్లో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని చీఫ్ సెక్రటరీని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆదేశించారు. రాష్ట్రంలోని 9 జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. అలాగే రెండు జిల్లాల్లో డిఫెన్స్ సెక్యూరిటీ కార్ప్స్‌ను మోహరించారు. భారీ వర్షాల నేపథ్యంలో శబరిమల యాత్రికుల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది. పంపానదిలో స్నానాలకు భక్తులను అనుమతించబోమని కలెక్టర్ దివ్య ఎస్ అయ్యర్ తెలిపారు. నిరపుథారి పండుగ కోసం బుధవారం ఆలయం తెరిచి ఉంటుందని, గురువారం పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల్లోనూ ఆ జిల్లాలో ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. వర్షాల కారణంగా నేడు జరగాల్సిన కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తేదీలు ప్రకటిస్తారు.



# తైవాన్‌కు అమెరికా మద్దతు అత్యంత కీలకం

## అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** యావత్ ప్రపంచానికి ఉత్కంఠ రేపిన అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి తైవాన్ పర్యటన ఎట్టకేలకు ముగిసింది. చైనా హెచ్చరికలు బేఖాతరు చేస్తూ నిన్న రాత్రి ఆ దేశ రాజధాని తైపేలో అడుగుపెట్టిన పెలోసి ఈ ఉదయం తైవాన్ అధ్యక్షురాలు త్సాయి యింగ్ వెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె సాయంత్రం తైపీ నుంచి దక్షిణకొరియా బయల్దేరారు. తైవాన్ అధ్యక్షురాలితో భేటీ అనంతరం పెలోసి విలేకరులతో మాట్లాడారు. తైవాన్‌ను తాము ఒంటరిగా వదిలేయబోమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశానికి అమెరికా మద్దతు అత్యంత కీలకమని అన్నారు. దాన్ని స్పష్టం చెప్పేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. తైవాన్‌లో స్వయం పరిపాలనకు తాము సంఘీభావంగా ఉంటామని స్పష్టం చేశారు. మరోవైపు పెలోసి తైవాన్ పర్యటనపై చైనా అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఆమె తైపేలో అడుగుపెట్టిన వెంటనే డ్రాగన్ లైవ్ ఫైర్ మిలిటరీ డ్రిల్స్‌ను ప్రారంభించింది. తైవాన్‌కు సమీపంలో భారీగా ఆయుధాలను మోహరించింది. పెలోసి పర్యటనపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యం ముసుగులో చైనా సార్వభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోంది. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. ఇదంతా కేవలం ఓ డ్రామా. నిప్పుతో చెలగాటమాడాలనుకునేవారు ఆ మంటల్లోనే కాలిపోతారు. చైనాను అవమానించాలని చూసేవారిని తప్పకుండా శిక్షిస్తాం అని వాంగ్ హెచ్చరించారు. పెలోసి పర్యటనకు ప్రతీకారంగా తైవాన్‌పై చైనా పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తైవాన్ నుంచి చేపలు, పండ్ల దిగుమతిని నిషేధించింది.

వాటిల్లో అధిక పురుగు మందులు ఉన్నాయని ఆరోపించింది. ఇక శీతలీకరించిన చేపల్లో కరోనా వైరస్ ఆనవాళ్లను గుర్తించినట్లు పేర్కొంది. దీంతోపాటు తైవాన్‌కు చైనా నుంచి ఎగుమతయ్యే ఇసుకపై కూడా నిషేధం విధించింది.

# వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ బిల్లుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ 81 సవరణలు ప్రతిపాదించడంతో పాటు చట్టపరమైన సమగ్ర విధానం దిశగా 12 కొత్త సిఫారసులను చేసింది. దీంతో ప్రస్తుతానికి ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు వెల్లడించారు. త్వరలోనే కొత్త బిల్లు తీసుకొస్తామని తెలిపారు. దేశంలో వ్యక్తిగత వివరాలకు భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019లో ఈ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీనిపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని విపక్షాలు ఆరోపించాయి. దీంతో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఈ కమిటీ దీనిపై అధ్యయనం చేసి, నివేదికను రూపొందించింది. గతేడాది డిసెంబరులో ఈ నివేదికను పార్లమెంట్ ఉభయసభలకు సమర్పించింది. వ్యక్తిగత డేటాతో పాటు వ్యక్తిగతేతర డేటాను ఈ ముసాయిదా చట్ట పరిధిలోకి తీసుకురావాలని, తదనుగుణంగా దీన్ని విస్తృత పరచాలని కమిటీ సూచించింది. సామాజిక మాధ్యమాలను ప్రచురణకర్తలుగా పరిగణించి, వాటిని స్థానిక, విదేశీ సంస్థలు నిబంధనలను సక్రమంగా పాటించేలా పర్యవేక్షించాలని సూచించింది. ఇలా ఈ బిల్లుకు కమిటీ 81 సవరణలు ప్రతిపాదించింది. దీంతో కేంద్రం ఈ బిల్లును వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 17,135, మృతులు 47

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,67,144

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 17,135 కేసులు నమోదయ్యాయి. 47 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,67,144కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,03,610మంది కోలుకోగా 1,37,057 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,477కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.

# హార్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజీనామా

## నేడు బిజెపిలో చేరిక

**చండీఘర్,ఆగస్టు 3:** హర్యానాలో సీనియర్ శాసనసభ్యుడు కుల్‌దీప్ బిష్ణోయ్ తన పదవికి రాజీనామాచేసారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ఆయన శాసనసభ సభ్యత్వానికి గుడ్‌బై చెప్పారు.



బుధవారం ఆయన స్పీకర్ జ్ఞాన్‌చంద్‌గుప్తాను కలిసి తన రాజీనామా పత్రం అందచేసారు. గురువారమే ఆయన బిజెపిలో చేరతారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక ఎక్కువ కాలం మనుగడ సాగించబోదని కుల్‌దీప్ బిష్ణోయ్ వ్యాఖ్యానించారు. నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికైన బిష్ణోయ్ మరో రెండుసార్లు లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించారు. 2019నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన హిసార్‌జిల్లాలోని ఆదంపూర్ నియోజకవర్గంనుంచి 29వేలకుపైగ ఆఓట్ల ఆధిక్యతతో బిజెపికి చెందిన సొనాలి ఫొగట్‌ను ఓడించారు. ఆయన రాజీనామావల్ల ఆదంపూర్‌స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే కారణంతో హార్యానా కాంగ్రెస్ ఆయనపై సస్పెన్షన్‌వేటు వేసింది.



# మొదటిసారి మమతా బెనర్జీ భారీగా కేబినెట్ విస్తరణ

- మంత్రవర్గంలో ఐదుగురు కొత్తముఖాలు
- బిజెపి నుంచి వచ్చిన బాబుల్‌సుప్రియోకు కేబినెట్ ర్యాంక్

**కోల్‌కత్తా,ఆగస్టు 3:** తృణమూల్‌కాంగ్రెస్ ఆవిర్భవించిన తర్వాత మొట్ట మొదటిసారిగా బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన కేబినెట్‌ను భారీగా విస్తరించారు. ఇపుడు కేబినెట్‌లో ఐదుగురు కొత్తముఖాలు కనిపిస్తున్నాయి. మంత్రివర్గశాఖలను కూడా పునర్‌వ్యవస్థీకరించారు. కేంద్ర మాజీ మంత్రి బిజెపికి రాజీనామాచేసి టిఎంసిలో చేరి ఉప ఎన్నికల్లో గెలుపొందిన బాబుల్ సుప్రియోకు కేబినెట్‌ర్యాంకు పదవి లభించింది. బాబుల్ సుప్రియోతోపాటు స్నేహాశిష్ చక్రవర్తి, పార్థా భౌమిక్, ఉదయన్‌గుహా, ప్రదీప్ మజుందార్‌లకు కేబినెట్‌లో స్థానం కల్పించారు. మరో నలుగురు జూనియర్ మంత్రులు బిర్బాహా హాంస్‌దా, బిప్లబ్‌రాయ్ చౌదరి, తాజహుల్ హుస్సేన్, సత్యజిత్ బర్మన్‌లకు కూడా కేబినెట్‌లో చోటుదక్కింది. ఐదుగురు కొత్త మంత్రులు బుధవారం మధ్యాహ్నం పదవీప్రమాణంచేసారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగిన పార్థా ఛటర్జీ మనీలాండరింగ్‌కేసులో అభియోగాలు ఎదుర్కొనడం, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీ ఇంటినుంచి భారీ ఎత్తున నోట్లకట్టలను స్వాధీనంచేసుకోవడం వంటివి సంభవించడంతో పార్థాను మంత్రిపదవినుంచి పార్టీనుంచి కూడా సస్పెండ్‌చేసారు. పార్థా ఐదు కీలక శాఖలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. పరిశ్రమలు, వాణిజ్యం, పార్లమెంటరీ వ్యవహారాలశాఖల ఇన్‌ఛార్జిగా ఉండేవారు. అలాగే రాష్ట్రంలో ఏడు కొత్తజిల్లాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన మమతా రాష్ట్రంలో మొత్తం 30 జిల్లాలకు పెంచుతున్నట్లు తెలిపారు.

సుబ్రతా ముఖర్జీ, సాధన్ పాండేలకు మంత్రిపదవులు లభించలేదు. పార్థా ప్రస్తుతం జైలులో ఉన్నారు. వారి ముగ్గురి శాఖలను కూడా ఇతరులకు కేటాయించాలి. అన్ని శాఖలు నేనొక్కరినే చూసుకోలేనని మమతా బెనర్జీ చెప్పారు. అలాగే పార్టీపరంగా కూడా భారీ ప్రక్షాళన చేసారు. మొత్తం 35 సంస్థాగత జిల్లాల్లో 16 జిల్లాల నాయకత్వాలను మార్చివేసారు. పార్టీపనితీరు సక్రమంగా లేనివారిపై వేటువేసారు. మరికొందరిని సంస్థాగత విధులనుంచి తప్పించారు.

# ఇష్టలింగదీక్ష

## చేపట్టిన రాహుల్‌గాంధీ

**చిత్రదుర్గ(కర్ణాటక), ఆగస్టు 3:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి దైవభక్తి ఎక్కువనే చెప్పుకోవాలి. క్రమం తప్పకుండా ఆయన దేవాలయాలు సందర్శిస్తారు. ముఖ్యంగా తాను శివభక్తుడిని అని ఆయన చెప్పుకుంటారు. తాజాగా బుధవారం ఆయన కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న శ్రీమురుగరాజేంద్ర మఠంలో 'ఇష్టలింగ దీక్ష'ను తీసుకున్నారు. దీక్ష సమాచారాన్ని రాహుల్ స్వయంగా తన ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. మఠాధిపతి శ్రీశివమూర్తి మురుగ శరణారుచేతులమీదుగా ఆయన దీక్షను స్వీకరించారు. దీక్షను తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కార్ణటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌కూడా ఆయనతో ఉన్నారు. స్వామి గురుబసవన్న బోధనలు ఎప్పటికీ నిలిచి పోతాయని, వాటిగురించి తాను తెలుసుకోవడం సంతో షంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమం సందర్భంగా మఠంలోని స్వాముల్లో ఒకరైన హావేరీ హోసమఠ్ స్వామి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కచ్చితంగా ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా శివమూర్తి శరణారు కల్పించుకుంటూ తమ మఠానికి ఎవరు వచ్చినా వారికి మంచే జరుగు తుందని అన్నారు.

# లోన్ యాప్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

## భారీగా నగదు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అమాయకులను రుణాల ఊబిలో దించుతూ వారిని నిండా ముంచుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు కల్పిస్తున్న లోన్ యాప్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగించసాగింది. ఈ యాప్‌ల కారణంగా ఇప్పటికే పలువురు ఆత్మహత్యలకు పాల్పడగా యాప్ నిర్వాహకుల తిట్లను, మార్ఫింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వస్తుండడాన్ని భరించలేక అనేక మంది పోలీసులను ఆశ్రయించారు. ఈ దారుణాలపై నిత్యం మీడియాలో వార్తలు వస్తుండడం తో ఈడీ మరోసారి స్పందించి చర్యలు చేబట్టింది. ఇప్పటికే పోలీసులు స్పందించి పలు యాప్‌ల నిర్వాహకులపై కేసులు నమో దు చేసి అరెస్టు చేయడంతో పాటు యా ప్‌ల బ్యాంకు ఖాతాలలోని నగదును స్తంభింప చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో చైనా దేశీయులు కూడా వున్నారు. కాగా ఇప్పుడు ఈడీ కూడా దీనిపై వేగంగా స్పందించసాగింది. తాజాగా బుధవారం నాడు 12 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లు, పిన్ టెక్ సంస్థలకు చెందిన బ్యాంకుల ఖాతాలలోని 105 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. తాజాగా వెలుగు చూస్తున్న లోన్ యాప్‌ల మాయాజాలంలో చైనా సంస్థల ప్రమేయం వున్నట్లుగా ఈడీ గుర్తించింది. చైనా నుంచి వచ్చిన పిన్‌టెక్ సంస్థల ద్వారా చైనీయులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లలో పెట్టుబడులు పెట్టారు. లోన్ యాప్స్ రూపొందించి వాటి ద్వారా స్వల్పకాలిక పద్దతిన రుణాలు ఇవ్వసాగారు. ఏడు రోజుల నుంచి 30 రోజుల వ్యవధిలో చెల్లింపులు జరిపే విధంగా అధిక వడ్డీకి రుణాలు ఇవ్వసాగారు. లోన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ నమోదు చేసుకుంటే చాలు రుణాలు మంజూరవుతున్నాయి. చైనీయుల సంస్థలైన 12 లోన్ యాప్‌లు ఇలా 4430 కోట్ల రూపాయల రు ణాలు ఇచ్చినట్లు ఈడీ గుర్తించింది. వీటితో 819 కోట్ల రూపాయల లాభాన్ని సంపాదించినట్లు ఈడీ గుర్తించింది.

లోన్ యాప్‌లపై గతంలో ఈడీ నాలుగు సంస్థలపై కొరడా ఝళిపించి 158.9 కోట్ల రూపాయలను జప్తు చేసింది. తాజాగా మరో 105 కోట్ల రూపాయల నగదును జప్తు చేయడంతో మొత్తం జప్తు అయిన నగదు 264.3 కోట్లకు చేరింది.

# ప్రజలకిచ్చే ఉచితాలకంటే ముందు

## ఎంపిల పెన్షన్లపై చర్చ జరగాలి: ఎంపి వరుణ్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** దేశవ్యాప్తంగా ఉచితాలపై చర్చ నడుస్తోంది. ఉచిత పథకాలు ప్రమాదకరమంటూ ఇటీవల ప్రధాని మోడీ వీటి గురించి ప్రస్తావించారు. ఎన్నికల్లో లబ్ధికి ఉచితాలను ప్రకటించడంపై సుప్రీంకోర్టు సైతం ఈ మధ్య ఆవేదన వెలిబుచ్చింది. దీనిపై చర్చించాలంటూ తాజాగా రాజ్యసభలో బిజెపి ఎంపి సుశీల్‌మోదీ నోటీసులిచ్చారు.



ఈ నేపథ్యంలో అదే పార్టీకి చెందిన ఎంపి వరుణ్‌గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిల పెన్షన్లు, వారికిచ్చే సదుపాయాల గురించి చర్చించాలంటూ ఆయన ట్వీట్ చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిలు పొందుతున్న సౌకర్యాలు, వారు పొందుతున్న పెన్షన్ల రద్దు చేయడం గురించి చర్చిస్తే బాగుంటుందని వరుణ్‌గాంధీ అభిప్రాయపడ్డారు. ఎల్‌పిజి సిలిండర్ల ధరలపైనా ఆయన మరో ట్వీట్ చేశారు. పెరిగిన సిలిండర్ ధర, అరకొర సబ్సిడీ కారణంగా ఉజ్వల స్కీమ్ అసలు లక్ష్యం నెరవేరడం లేదని పేర్కొన్నారు. గత అయిదేళ్లలో 4.13 కోట్ల మంది ప్రజలు ఒక్క గ్యాస్ సిలిండర్‌నూ రీఫిల్ చేసుకోలేదని, 7.67 కోట్ల మంది కేవలం ఒక్కసారి మాత్రమే గ్యాస్‌ను రీఫిల్ చేసుకున్నారని పేర్కొన్నారు.

కేంద్రమంత్రి రామేశ్వర్ తేలి పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని ఉటంకిస్తూ ఇలాగైతే పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుందంటూ ప్రశ్నించారు.



# బెయిల్‌పై వచ్చి మళ్లీ అదేయువతిపై లైంగిక దాడి

**జబల్‌పూర్,ఆగస్టు 3:** ఓమైనర్‌పై లైంగిక దాడికి పాల్పడి అరెస్టు అయిన వ్యక్తి బెయిల్‌పై విడుదలయి అదే బాధితురాలిపై అదే దుశ్చర్యకు మళ్లీ ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌జిల్లాలో చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన నెలరోజుల తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది. వివరాల్లోకెళితే ప్రస్తుతం 19 ఏళ్ల వయుగల యువతిపై రెండేళ్లక్రితం అంటే 2020లో ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో నిందితుడు వివేక్‌పటేల్ లైంగికదాడికి పాల్పడ్డాడు. దాంతో ఆతడిని అరెస్టుచేయగా ఏడాది తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే నెలరోజులక్రితం నిందితుడు తన స్నేహితుడితో కలిసి మరోసారి ఆ యువతి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించాడు. ఆమెను కత్తితో బెదిరించి మరోసారి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనను విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించాడని బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. గతంలో నమోదయిన కేసును కూడా ఉపసంహరించుకోవాలని కూడా నిందితుడు బెదిరించాడని పోలీసులకు వివరించింది. కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న టైమ్‌లో కత్తితో బెదిరించి తన స్నేహితుడితోకలిసి మరీ ఈ లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పరారీలో ఉన్న వివేక్‌నుంచి తనకు ప్రాణహాని ఉందని బాధితురాలు చెపుతోంది.

# ధరణితో మారిన భూ హక్కులు

**వ్యక్తిగత అవసరాల కోసం భూములు విక్రయిస్తున్న రైతులు**

**వెంచర్లుగా మారుస్తున్న రియల్టర్లు .. ఒకే భూమికి రెండు రకాల రిజిస్ట్రేషన్లు**

**హైదరాబాద్, ఆగస్టు 03, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని భూ సమస్యలకు పరిష్కారంగా రూపొందించిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యక్తిగత అవసరాల కోసం రైతులు సాగుభూమిని విక్రయిస్తుండగా ఆ భూమిని కొన్న వ్యక్తులు వెంచర్లుగా మారుస్తున్నారు. అయితే, ధరణి పోర్టల్‌లో ఇంకా భూమిని విక్రయించిన వారినే యజమానులుగా చూపించడంతో పాటు రైతు బంధు డబ్బులు కూడా అందుతుండటంతో భూ విక్రేతలు, కొనుగోలుదారులకు మధ్య యాజమాన్య హక్కుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు జిల్లాలలో ఈ సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయి. వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రియల్టర్లు నాన్ అగ్రికల్చర్ ఫీజు చెల్లించి వెంచర్లుగా మారుస్తుండగా, ధరణి పోర్టల్‌లో వాటిని మళ్లీ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. దీంతో ఒకటే భూమిని సాగుభూమిగా, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు చూపిస్తున్నాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూములను పట్టా భూములుగా పరిగణించి పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ప్లాట్లుగా విక్రయించిన భూములను మళ్లీ సాగు భూములుగా మారుస్తున్నారు. ఆ తరువాత రైతు బంధు సొమ్ము ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో ఏనాడో భూములను అమ్మేసుకున్న వారికి కొత్త పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. దీని ప్రకారం...భూమిని విక్రయించిన వారికి యాజమాన్య హక్కులు రావడంతో అప్పటికే వారి వద్ద కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చిన రియల్టర్లు, ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులతో సంబంధిత భూమిపై తమకే హక్కులు ఉన్నాయంటూ గొడవలకు దిగుతున్నారు. దీంతో ధరణి పోర్టల్ తప్పిదాల కారణంగా రియల్టర్ల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితమే కొనుగోలు చేసినట్లుగా సేల్ డీడ్ చూపించినప్పటికీ వినిపించుకోవడం లేదనీ, తమ వద్ద పాసు పుస్తకాలు ఉన్నాయంటూ దాడులకు దిగుతున్నారని పేర్కొంటు న్నారు.

అయితే, సమస్యను గుర్తించినప్పటికీ ధరణి పోర్టల్‌లో ఎలాంటి ఆప్షన్లు లేని కారణంగా ప్లాట్లుగా మారిన భూముల క్లాసిఫికేషన్ మార్చలేక పోతున్నామని రెవెన్యూ అధికారులు పేర్కొంటుండటం విశేషం.



చికిత్సపొందుతున్న ఎస్ఐ వినయ్, దాడి చేసిన దుండగులు పవన్ సింగ్, సంజయ్ సింగ్

## ఎస్ఐపై మారణాయుధంతో దాడి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), ఆగస్టు 3, ప్రభాతవార్త :** అర్ధరాత్రి వేళలో రోడ్డుపై తాగి సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ ప్రశ్నించినందుకు ఎస్ఐపై మారణాయుధంతో దాడి చేసిన సంఘటన మారేడ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తర మండలం అడిషనల్ డిసిపి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మారేడ్‌పల్లిలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న వినయ్‌కుమార్ మంగళవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వెస్ట్ మారేడ్‌పల్లి ఓం శాంతి ఫుడ్ టిఫిన్ సెంటర్ సమీపంలో యాంకర్ వార్సింగ్ హిల్స్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న దినేష్ ఇంట్లో మోండా మార్కెట్‌లో వాచ్‌మెన్ పనిచేస్తున్న టుమాట పవన్ సింగ్ 24 ప్రత్యర్థివర్గ వాచ్‌మెన్, యాప్రాల్ ప్రాంతానికి చెందిన టుమాట సంజయ్ సింగ్ 22 అనే ఇద్దరు వ్యక్తులు దినేష్ ఇంట్లో మద్యం సేవించారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో పవన్ సింగ్, సంజయ్ సింగ్‌లు ద్విచక్రవాహనంపై బయటికి వెళ్తుండగా విధి నిర్వహణలో ఎస్ఐ వినయ్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వారిని ఎవరు మీరు, ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నించగా పవన్ సింగ్ చేతిలో ఉన్న స్క్రూ డ్రైవర్‌తో పొత్తికడుపులో, వెనుక వీపుపై పొడిచి పారిపోయారు. ఎస్ఐ వినేయ్‌పై దాడి చేసిన పవన్ సింగ్, సంజయ్ సింగ్‌లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో పవన్‌పై పిడీచట్టం నమోదైనట్లు తెలిపారు. గాయపడ్డ ఎస్ఐ వినేయ్‌ని సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ దాడి చేసిన నిందితులను వీలైనంత త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో మహంకాళి ఏసిపి రమేష్, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నేతాజీలు పాల్గొన్నారు.

## 5 నుంచి 15 వరకు అన్ని మ్యూజియంలలో ప్రవేశం ఉచితం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఆగస్టు 5 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని మ్యూజియంలు, ఇతర పర్యాటక కేంద్రాలలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. స్వదేశీయులతో పాటు విదేశీయుల నుంచి ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయబోమని స్పష్టం చేశారు. గోల్కొండ, చార్మినార్‌తో పాటు ఇతర సందర్శన ప్రదేశాలను పర్యాటకులు ఉచితంగా చూడొచ్చని అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఆబ్కారీ, టూరిజం, క్రీడా, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్ నగరంలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల పరిశీలనకు వెళ్లిన మంత్రికి అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐలు, టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదనీ, వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అత్యుత్తమ క్రీడా పాలసీని రూపొందిస్తున్నామనీ, ఇందులో భాగంగానే బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. మంత్రి శ్రీనివాసగౌడ్ వెంట జాతీయ హాండ్‌బాల్ ఫెడరేషన్ చైర్మన్ జగన్మోహన్‌రావు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వరరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్ ముందు రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వార్థపరుడంటూ టిపిసిసి పిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ విమర్శించారు. బుధవారం గాంధీ భవన్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు తగుల వెట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళుల్లన్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. బారీ కేడ్ల వద్దనే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మెట్టుసాయికుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టుల కోసం రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారుతున్నాడన్నారు. కాంగ్రెస్‌పార్టీ టికెట్‌పైన గెలిచిస్వార్థంతో తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు క్షమించరన్నారు.

## నమ్మక ద్రోహానికి వారసుడు రాజగోపాల్‌రెడ్డి

### టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో మునుగోడు ఎమ్మెల్యే అయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిసిగ్గుగా కుంటిసాకులు చెబుతూ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నాననడం అవకాశవాదానికి నిదర్శనం అని టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ అనేక అవకాశాలు ఇచ్చిందన్నారు. నమ్మక ద్రోహానికి వారసుడిగా తయారై, స్వార్థ పూరిత, వ్యక్తిగత లాభాపేక్షతో పార్టీ ఫిరాయిస్తున్నాడన్నారు. 2018 ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి పిపిసిసి అధ్యక్షుడు కాకపోయినా దాదాపు 50మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేసి కాపాడుకున్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇదే బిజెపి నాయకులైతే రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసినా దాన్ని వదిలేసుకున్నారన్నారు. ప్రలోభాలకు లొంగకుండా తిరస్కరించి, కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ఎండగడుతూ, అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్న వ్యక్తి అన్నారు. మెజార్టీ నాయకులు అభిప్రాయం మేరకు కాంగ్రెస్ హైకమాండ్ పిసిసి అధ్యక్షుడిగా నియమించిందన్నారు. ఈ సమయంలో రేవంత్‌రెడ్డికి అందరం అండగా నిలిసి మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.

## టిఆర్ఎస్‌కి, బిజెపికి రేవంత్‌రెడ్డినే టార్గెట్

### టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** టిఆర్ఎస్‌కి, బిజెపికి టిపిసిసి రేవంత్‌రెడ్డినే టార్గెట్ పెట్టుకున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి వెళ్లిపోవడం కాంగ్రెస్‌పార్టీకి నష్టమే అన్నారు. రాజగోపాల్‌రెడ్డి సహజ గుణం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి నాయకులు లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను జెడ్‌పిటిసిలను తీసుకున్నారన్నారు. బిజెపికి మోడి ఫేసే ఒక నెగటీవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలలో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక బ్రాండ్ ఉందని, ఇప్పటి వరకు ఎవరు మాట్లాడలేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కి కాంగ్రెస్ పార్టీ ఒక లైఫ్ ఇచ్చిందన్నారు. ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డి వ్యవహారాలను కాపాడుకోవడానికి బిజెపిలోకి వెళ్లారన్నారు. మునుగోడులో మిమ్మల్ని పాతళానికి అనగదొక్కడానికి అక్కడా అంతా సిద్దంగా ఉన్నారన్నారు. వేల కోట్ల రూపాయలు ఈడి చేతిలో ఉన్నాయన్నారు. టిఆర్ఎస్ బిజెపి బ్లాక్ మెయిలో ఉందన్నారు.

# మన ఊరు- మన బడితో ప్రభుత్వ స్కూళ్లకి ఆధునిక వసతులు

- రూ. 7289 కోట్లతో 26,065 పాఠశాలల్లో మౌలిక వసతులు
- 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
- పైలెట్ ప్రాజెక్టుగా 4 ప్రభుత్వపాఠశాలల్లో రూ. 3.57 కోట్లతో పనులు

**హైదరాబాద్, ఆగస్టు3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కోసం ప్రభుత్వం మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం కోసం రూ. 7289 కోట్ల 54 లక్షల రూపాయలు కేటాయించింది. ఈ పనులతో రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 19,84,167 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్స్, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి సరిపడా ఫర్నిచర్, పాఠశాల మొత్తం పెయింటింగ్ వేయడం, పెద్ద చిన్న మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డ్స్, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్స్, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్‌రూమ్స్, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ విద్య ఏర్పాటు చేయడం జరుగుతుంది. మూడు సంవత్సరాలలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది. మార్చి 8, 2022న వనపర్తి జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మన ఊరు- మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్




ప్రోగ్రామ్‌గా చేపట్టి మూడు సంవత్సరాలలో పూర్తి చేయడం జరుగుతుంది. మొదటి దశలో 13 లక్షల మంది విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుతం విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 పాఠశాలలో పనులు ప్రారంభించడం జరిగింది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ. 3497.62 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ పనులన్నీ పాఠశాల నిర్వహణ కమిటీల ద్వారా అమలు చేయడం జరుగుతుంది. ఎంపిక చేసిన పాఠశాలలో పనుల మంజూరు బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించడం జరిగింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లోంచి 40 శాతం నిధులను పంచాయతీరాజ్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లలో కొంత శాతం నిధులను ఈ పథకం కోసం కేటాయించనున్నారు. అలాగే కార్పొరేట్ కంపెనీల నుంచి విరాళాలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్‌ల ద్వారా నిధులను సమకూర్చడం జరుగుతుంది. మొదటి దశలో భాగంగా మండలాన్ని యూనిట్‌గా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా 9,123 పాఠశాలల రూపు రేఖలు మార్చే యజ్ఞానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కూడా పెరిగింది. ఈ పథకాన్ని ప్రారంభించేనాటికి నాలుగు పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చేసి సిద్ధంగా ఉంచారు.

రూ. 3.57 కోట్లతో రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జడ్‌పీహెచ్ఎస్ జిల్లెలగూడ, రాజేంద్రనగర్ మండలం జడ్‌పీహెచ్ఎస్ శివరాంపల్లి, హైదరాబాద్ జిల్లా గన్‌ఫౌండ్రిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, మోడల్ ఆలియా, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, మహబూబియా(బాలికలు)లను మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించడం జరిగింది. ఈ పాఠశాలలను ఆధునిక వసతులు, ఆకర్షణీయమైన గోడ చిత్రాలతో విద్యార్థులలో సృజనాత్మకతంగా తీర్చిదిద్దడం జరిగింది. తొలివిడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 9,123 పాఠశాలలు అనగా 5,399 ప్రాథమిక, 1,009 ప్రాథమికోన్నత, 2,715 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారికారు 12 అంశాలకు సంబంధించిన అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించి కలెక్టర్ల నుంచి పరిపాలనాపరమైన ఆమోదంతో కొన్ని జిల్లాల్లో పనులు కూడా మొదలు పెట్టడం జరిగింది.

## బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి: కృష్ణయ్య

### బిసిల ప్రదర్శన, ధర్నాకు మద్దతు పలికిన 10 మంది ఎంపిలు



న్యూఢిల్లీలో పార్లమెంట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న ఎంపిలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 3 ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసిలు బుధవారం పార్లమెంట్ ఎదుట భారీగా ప్రదర్శన, ధర్నా చేపట్టారు. ఈ ప్రదర్శన, ధర్నాకు పది మంది పార్లమెంట్ సభ్యులు మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బిసి సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది బిసి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి ప్రతి ఏడాది బిసిల సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, కులగణన చేపట్టాలని పార్లమెంట్ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలతో నినదించారు. ఈ ధర్నాలో పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య, భరత్ (రాజమండ్రి), సత్యవతి (అనకాపల్లి), టి.గురుమూర్తి (తిరుపతి), మాధవ్ (హిందూపూర్), గల్లా జయదేవ్ (గుంటూరు), రామ్మోహన్‌నాయుడు (శ్రీకాకుళం), రవీంద్రకుమార్, సంతోష్ ( కేరళ), బడుగు లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 75 కోట్ల మంది బిసిలు నివసిస్తుంటే కేంద్రం ఒక్క మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అన్ని సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నప్పుడు బిసిలకు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. ప్రతి బిసి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు కులగణన చేపట్టి అన్ని శాఖలలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. గతంలో హోంశాఖ మంత్రిగా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్‌తో తాము చర్చలు జరిపినప్పుడు బిసి కులాల వారిగా లెక్కలు తీయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారని, రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత మార్పు ఎందుకు వచ్చిందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ ధర్నాలో ఎపి బిసి నాయకులు జబ్బల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు యాదవ్, ఎనగాల నూకాలమ్మ, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సంయమనం కోల్పోయి మాట్లాడుతున్నారు: డికె అరుణ

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంయమనం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ ధ్వజమెత్తారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పుట్టిన వాడు కాదని, వివిధ పార్టీల్లో ఉండి కాంగ్రెస్‌లో చేరడన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరికను జీర్ణించుకోలేక రేవంత్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సోనియాగాంధీ బలి దేవత అన్న రేవంత్‌రెడ్డి, ఆమె భక్తుడన్నట్లు రెండునాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నాడన్నారు. బిజెపి దేశ వ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ ఒక్కో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టిన ఈడి, సిడిబి కేసులు రుజువు చేయగలిగారా? అంటూ ప్రశ్నించారు. వేధింపులు యుపిఏ చేసిందా? ఎన్‌డిఏ ప్రభుత్వం చేసిందా? అన్న వివరాలు చెప్పాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల వేల కోట్లు దొరికింది రేవంత్‌కు కనిపించడం లేదా? రేవంత్‌ను తెలంగాణ చంద్రబాబు నాయుడు అంటున్నారని, రేవంత్‌రెడ్డిని టిపిసిసి చేసింది చంద్రబాబునాయుడు, కెసిఆర్‌అని కాంగ్రెస్‌నేతలే ఆరోపిస్తున్నారన్నారు.



బుధవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న డికె అరుణ

కాంగ్రెస్‌లోని కొంత మంది నేతలు టిఆర్ఎస్‌తో ములాఖత్ అయ్యారన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ ఒక్కటేనని అర్థమైందన్నారు. ఈ పార్టీలు ఒక్కటై గిరిజన మహిళ రాష్ట్రపతి కాకుండా కుటిల ప్రయత్నం చేశారన్నారు. రేవంత్‌రెడ్డి టిపిసిసి అయన తరువాత కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు దిగజారిపోతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే మోడి తప్పుపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేకపోయారు. హుజురాబాద్‌లో డిపాజిట్ దక్కలేదని, మునుగోడులో డిపాజిట్ రాదన్నారు. టిఆర్ఎస్ ముందస్తుగానే మునుగోడు పని మొదలు పెట్టిందన్నారు. పికె సర్వేలో అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోతారని వచ్చిందన్నారు. ప్రజల్లో సానుభూతి కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యవహారం అంతా బూటకమన్నారు.

**జూబ్లీహిల్స్ గ్యాంగ్ రేప్ ఘటన**

## మహిళా భద్రతా విభాగానికి బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు

### నిందితుల అసభ్య ప్రవర్తన దృశ్యాలు సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన జూబ్లీహిల్స్ అమ్నీషియా పబ్ వద్ద జరిగిన మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ ఘటనలో బాధితురాలితో నిందితులు అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలు మరోసారి సామాజిక మాధ్యమాలలో వస్తున్నాయని, వీటిని వెంటనే తొలగించాలని బాలిక తల్లిదండ్రులు మహిళా భద్రతా విభాగానికి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో బాధిత బాలికను నలుగురు మైనర్లతో పాటు మరో యువకుడు ట్రాప్ చేసి, కారులో ఎక్కించుకుని మొదట అసభ్యంగా ప్రవర్తించడం తెలిసిందే. ఈ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం విదితమే. అనంతరం ఆ బాలికను కారులోనే నిర్జన ప్రాంతానికి తీసుకువెళ్లి ఐదుగురు కలిసి సామూహికంగా అత్యాచారం చేశారు. గత మే నెల 28వ తేదీన జరిగిన ఈ దారుణంపై రెండు రోజుల తరువాత పోలీసులకు ఫిర్యాదు రాగా వారు కూడా కొంత ఆలస్యంగా స్పందించడం, ఈలోగా మీడియాలో వార్తలు రావడంతో ఈ అంశం సంచలనం రేపి రాజకీయ దుమారానికి తావిచ్చింది. దీంతో పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి, గ్యాంగ్ రేప్‌కు వాడిన కారును జప్తు చేశారు. నిందితుల్లో నలుగురు మైనర్లు ప్రజాప్రతినిధుల పిల్లలు వుండడం మరింత దుమారం రేపింది. అరెస్టయిన నలుగురు మైనర్లు ఇటీవలే బెయిలుపై విడుదల కాగా మేజర్‌గా వున్న 18 ఏళ్ల యువకుడు ఇంకా జైల్లోనే వున్నాడు. ఈ కేసుపై జూబ్లీహిల్స్ పోలీసులు ఇటీవలే కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, మైనర్లను మేజర్లుగా పరిగణించి కఠిన శిక్ష విధించాలని కోరారు. దీనిపై విచారణ సాగుతుండగానే బాధిత బాలిక తల్లిదండ్రులు రాష్ట్ర మహిళా భద్రతా విభాగాన్ని ఆశ్రయించారు. తమ కూతురుపై జరిగిన అఘాయిత్యం సందర్భంగా నింది తులు సెల్‌ఫోన్లలో చిత్రీకరించిన దృశ్యాలు ఇప్పటికీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయని, వీటిని వెంటనే వాటి నుంచి తొలగించాలని వారు కోరారు. దీం తో మహిళా భద్రతా విభాగం అధికారులు ఈ కేసును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు బదిలీ చేశారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద సైబర్ క్రైం పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఈ నేపథ్యంలో బాధిత బాలికకు సంబంధించిన దృశ్యాలను ఇన్‌స్టా గ్రాం నుంచి తొలగించాలని వాటి ఖాతాదారులకు నోటీసులు ఇ చ్చారు. కాగా ఈ కేసులో ఇంతకు ముందు బాధిత బాలికపై నిందితులు అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసినందుకు పాతబస్తీకి చెందిన ఓ వ్యక్తికి సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడం తెలిసిందే. ఇప్పుడు ఇన్‌స్టాగ్రాంలో నూ ఈ దృశ్యాలు రావడంతో పోలీసులు ఐపి వివరాలను సేకరించసాగారు.

## కాంగ్రెస్‌లో ఉంటూ బిజెపికి పనిచేసిన వ్యక్తి రాజగోపాల్‌రెడ్డి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిజెపి కోసం రాజగోపాల్‌రెడ్డి పనిచేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ధ్వజమెత్తారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం తిరుపతిలో బిజెపి బలమైన పార్టీ అని చెప్పాడన్నారు. ఎంపిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు. రేవంత్‌రెడ్డి టిడిపిలో వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేశారన్నారు. అధిష్టానం రేవంత్‌రెడ్డిని అధ్యక్షుడుగా అత్యంత ప్రజాస్వామ్యయుతంగా చేశారన్నారు. జిల్లా నియోజకవర్గ, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలు తీసుకుని అధ్యక్షుడిగా చేశారన్నారు. నీ మాటలకు కాంగ్రెస్ శ్రేణులు సమాధానం చేశారన్నారు. అన్ని పదువులు అనుభవించి ఇప్పుడు పార్టీ మారాడాన్నరు. కాంగ్రెస్ గాలికి అన్ని పార్టీలు కొట్టుకుపోయియయన్నారు. ఈటల మాట్లాడటంబాధకరమని, డికె అరుణ కూడా బాగా మాట్లాడుతుందన్నారు. పార్టీలో ఎవరూ సంతోషంగా లేరని చెప్పడం అబద్దం అన్నారు.

## రేవంత్‌రెడ్డి! మమ్మల్ని తిట్టడం మానేసి కెసిఆర్‌తో కొట్లాడు: ఈటల

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగొడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరగానే రాష్ట్ర నాయకత్వం అంతా మునుగోడులో మోహరిస్తామని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్‌లో ఆడిన నాటకాలు ఇక్కడ సాగనివ్వమన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేస్తామంటూ మునుగోడు ప్రజలు సంబరపడిపోతున్నారన్నారు. ఉపఎన్నిక వస్తే సమస్యలు తీరుతాయని భావిస్తున్నారని పేర్కొన్నారు. మునుగోడు ఉపఎన్నికల వ్యక్తుల మధ్య ఉండదని, సిఎం కెసిఆర్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి నాకుచిరకాల మిత్రుడు అన్నారు. రేవంత్‌రెడ్డి తన బ్లాక్ మెయిల్ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి వాళ్లతో మాట్లాడే స్థాయి నాదికాదన్నారు. రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో చులకనఅవుతారన్నారు. మమ్మల్ని తిట్టడం మానేది కెసిఆర్‌తో కొట్లాడాలని, ప్రధాని మోడి పరిపాలన చూసి ఇతర పార్టీల నేతలు బిజెపికిలోకి వస్తున్నారన్నారు.

## రేవంత్‌రెడ్డి! నోరు అదుపులో పెట్టుకోవాలి

### బిజెపి శాసనసభ పక్ష నేత రాజాసింగ్



**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** బిజెపి జోలికి వస్తే ఖబార్దార్ అంటూ హెచ్చరిస్తూనే రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బిజెపి శాసననసభ పక్ష నేత రాజాసింగ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్లాక్ మెయిలర్‌గా పేరున్న రేవంత్‌రెడ్డికి బిజెపిపై దేవుడిలాంటి నరేంద్రమోడిపై ఆరోపణలు చేసే అర్హత లేదన్నారు. తెలంగాణ ఏర్పడిందే బిజెపి మద్దతుతో అన్న విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవా లన్నారు. బిజెపి లేకపోతే తెలగాణ రాష్ట్రం ఏర్పడే కాదని, తెలంగాణ ఏర్పా టులో కాంగ్రెస్‌పాత్ర ఎంత ఉందో బిజెపి పాత్ర కూడా అంతే ఉందన్నారు. అందుకే తెలంగాణ సమాజం నరేంద్రమోడిని, బిజెపిని ఆశీర్వదిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి నీచ రాజకీయాలు చేసే వాళ్లు మోడిపై ఏదో చెబితే నమ్మడానికి ప్రజలకు సిద్దంగా లేరన్నారు. రాజకీయాల్లో ఊసరవెల్లి కంటే కూడా వేగంగా రంగులు మార్చే నైజం రేవంత్‌రెడ్డిదనే విషయం తెలంగాణ సమాజానికి తెలుసునన్నారు. సోనియాగాంధీపై ఈడి కేసులు ఉంది. ఈ కేసు విచారణకు పిలిస్తే రేవంత్‌రెడ్డికి వచ్చిన ఇబ్బంది ఏమిటన్నారు. ఒకవేళ సోనియాగాంధీపై కడిగిన ముత్యమైన విచారణ అనంతరం అదే స్వచ్ఛతతో బయటకు వస్తారుకదా? అన్నారు. కెసిఆర్‌తో రేవంత్‌రెడ్డి కమ్మక్కు అయ్యారు అందుకే ఓటుకు నోటు కేసు ముందుకు పోకుండా ఆగిపోయిందన్నారు. అందుకే కెసిఆర్ అచారక పాలనను కాంగ్రెస్ మద్దతు ఇస్తుందన్నారు. అక్బరుద్దిన్ ఓవైసిపై ఉన్న కేసుకు సంబంధించిన సరైన ఆధారాలు ఇవ్వకుండా ఏవిధంగా నీరుగార్చారో రేవంత్‌రెడ్డి కేసును కూడా అదేవిధంగా నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని, అందుకే కాంగ్రెస్‌పార్టీలో ఉన్న వారు బయటకు వెళ్లిపోతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి తన అసమర్థతను, బ్లాక్‌మెయిల్ మనసత్వాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎన్ని డ్రామాలు చేసినా జనం నమ్మరనే విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిదన్నారు.

## ప్రగత్‌భవన్‌ను ముట్టడించిన ఆమ్ ఆద్మీ పార్టీనేతలు

**హైదరాబాద్, ఆగస్టు 3,ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యావ్యవస్థను కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆమ్‌ఆద్మీపార్టీ నేత ఇందిరాశోభన్ ఆరోపించారు. సంక్షేమహాస్టళ్లను సంక్షోభంలోకి నెట్టి, విద్యార్థుల భవిష్యత్తును కాలం రాస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు



పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం ఆలసత్యం, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్త ఆప్‌నేత ఇందిరాశోభన్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడించారు. ఈసందర్భంగా కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి, గోషామహాల్ పిఎస్‌కు తరలించారు. అనంతరం ఆప్‌నేత ఇందిరాశోభన్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ నిత్యకృత్యంగా మారిందన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, విద్యార్థులకు అందిస్తున్న విషపూరిత ఆహార పదార్థాలు ప్రాణసంకటంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు అనేక సమస్యలకు నిలయాలుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల గురుకులాలు నేడు అంతకు రెండింతల సమస్యలతో విలవిలలాడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ఈఏడేళ్లలో విద్యావ్యవస్థను కెసిఆర్ ప్రభు త్వం ధ్వంసం చేసిందని అగ్రహం వ్యక్తం చేశారు. పేద మద్యతరగతి పిల్లలు విద్యార్థులు ఉన్నత విద్య చదవడం కెసిఆర్‌కు ఇష్టం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆప్‌నేతలు దిడ్డి సుధాకర్, అబ్దుల్ ముక్తదిర్, ఎండీ మాజిద్, సర్దార్ రణధీర్ సింగ్, ప్రవీణ్‌కుమార్, ఎండీ ఖలీల్, కె.రవిష్, తేజ, రహ మాన్, షరీఫ్, పరీక్షరావణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు కాళేశ్వరం ఏటిఎం: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాళేశ్వరం ఏటిఎంలా మారింది నిజమే! షెకావత్ జీ అంటూ ట్విట్టర్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం కట్టారు నిజమే!, కాళేశ్వరం డిజైన్‌లోపంతోనే మునిగింది నిజమే! కెసిఆర్ దోపిడి-అవినీతిపై మీరు చర్యలుతీసుకోరు...ఇదైతే నికార్సైతే నిజం అన్నారు. ఉత్తిమాటాలు కట్టిపెట్టి, గట్టి చర్యలు తలపెట్టిండి అంటూ ట్వీట్ చేశారు.

## బిజెపి, టిఆర్ఎస్ రెండు తోడు దొంగలే: మాజీ మంత్రి చిన్నారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** బిజెపి, టిఆర్ఎస్ రెండు తోడుదొంగలే అని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అవినీతి పాల్పడిన వారిని మేము అధికారంలోకి వచ్చిన తరువాత జైల్లో పెడతామని బండి సంజయ్ చెప్తుతునాన్రన్నారు. బిజెపి తెలంగాణలోఅధికారంలోకి రావడం కలే అన్నారు. అవినీతి చేసిన వారిపై సిబిఐ విచారణ వేయించాలన్నారు. అప్పుడు ప్రజలు నమ్ముతారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి రాజగోపాల్‌రెడ్డి అన్యాయం చేశారన్నారు. రాజగోపాల్‌రెడ్డి చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి బిజెపికి ఎందుకు వెళ్తున్నారో ప్రజలందరికి తెలుసునన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజగోపాల్‌రెడ్డి అని పదవులు ఇచ్చిందన్నారు. 5వ తేదీన మునుగోడు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మునుగోడులో కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.

## మునుగోడు ప్రత్యర్థి ఎవరైనా గెలుపు మాదే?

### మాజీ మంత్రి గడ్డం వినోద్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడులో ప్రత్యర్థి ఎవరైనా గెలుపు మాదేనని మాజీ మంత్రి గడ్డం వినోద్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వల్ల రాజగోపాల్‌రెడ్డి ఎంతో లబ్ది పొందారన్నారు. మరో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి ఈ విధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పేరు వచ్చిందంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అన్నారు. గతంలో పార్టీవదిలి వెళ్లిన 12మంది ఎమ్మెల్యేలకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఏమీ తేడాలేదన్నారు. కాంగ్రెస్ నచ్చకుంటే ఎప్పుడో పార్టీ నుంచి వెళ్లాల్సింది. రాజగోపాల్‌రెడ్డి తప్పుడుఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు.

## తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టీఎంసి) | ప్రస్తుత నిల్వ (టీఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 113.23 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.35 | 20,000 | 23,310 |
| ఉజ్జయిని | 117.24 | 106.48 | 3,108 | 625 |
| జూరాల | 9.66 | 8.07 | 52,600 | 46,848 |
| తుంగభద్ర | 105.86 | 100.76 | 69,233 | 85,136 |
| శ్రీశైలం | 215.81 | 199.27 | 71,235 | 75,305 |
| నాగార్జునసాగర్ | 312.05 | 232.14 | 10,488 | 9,711 |
| మూసి | 4.46 | 2.80 | 4,876 | 4,876 |
| పులిచింతల | 45.77 | 38.41 | 3,780 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.04 | 4,133 | 6,381 |
| సింగూరు | 29.91 | 28.51 | 3,125 | 3,125 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 12,600 | 12,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 76.42 | 17,210 | 13,150 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 7,500 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 21.14 | 15,637 | 14,361 |
| కడెం | 7.60 | 3.91 | 2,763 | 2,763 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.85 | 15,513 | 15,513 |

# ఆదిలాబాద్ కలెక్టర్,ఆర్డీవోపై ఎస్టీ కమిషన్ సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు3:** ఆదిలాబాద్ కలెక్టర్, ఆర్డీవోపై ఎస్టీ కమిషన్ సీరియస్ అయింది. యాపల్‌గూడ,రాంపూర్‌లో రేణుకా సిమెంట్ ఫ్యాక్టరీ కోసం ఎస్టీల భూమి సేకరిస్తుంటే కలెక్టర్,ఆర్డీవో ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సేకరించిన 107 ఎకరాల భూమిని తిరిగి భూ నిర్వాసితులకు ఎందుకు ఇవ్వకూడదో వివరణ ఇవ్వాలని కలెక్టర్‌కు ఎస్టీ కమిషన్ ఆదేశించింది. భూములు ఇప్పించిన ఎమ్మెల్యే జోగురామన్న, అప్పటి ఆర్డీఓ సూర్యనారాయణపై ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎందుకు పెట్టకూడదని జాతీయ ఎస్టీ కమిషన్ ప్రశ్నించింది.



రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీని దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీ దగ్ధం

**మునుగోడు, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించి బిజెపిలోకి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని మోసం చేయడమేనన్నారు. రాబోయే ఉప ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, గుమ్మళ్ల మోహన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, మిర్యాల మధుకర్, సులేమాన్, జక్కల మల్లేష్, కాటం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో అధ్వాన్నంగా సౌకర్యాలు

## అన్నంలో పురుగులు, బొద్దింకలు

## విద్యార్థులకు నాసిరకం భోజనమే దిక్కు

**హైదరాబాద్,ఆగస్టు 3, ప్రభాతవార్త:** అధికారుల పర్యవేక్షణ లేకపోవడం తెలంగాణలో సంక్షేమ విద్యాలయాల హాస్టళ్లకు చెదలు పడుతున్నాయి. సంక్షేమ హాస్టళ్లను పట్టించుకునేవారు లేకపోవడంతో వాటి పనితీరు అధ్వాన్నంగా తయారయ్యాయి. పలు హాస్టళ్లలో తరచూ విద్యార్థులు ఎలుకలు, పురుగులు, కీటకాల బారిన పడుతున్నారు. మరోపక్క కనీస సౌకర్యాలు లేక సమస్యలకు నిలయంగా మారుతున్నాయి. సూర్యాపేట్ జిల్లా సింగిరెడ్డిపాలెం గురుకుల హాస్టల్‌లో రెండు రోజుల క్రితం ఎలుకలు 10 మంది విద్యార్థులను కొరకడంతో వారు గాయపడ్డారు. బిసి సంక్షేమ శాఖ బాలికల గురుకుల హాస్టల్‌లో విద్యార్థినులు నిద్రిస్తుండగా ఎలుకలు కొరగడంతో వారిలో కొంత మందికి అరికాళ్లలో చర్మం ఊడిపోయింది. ఎలుకల వల్ల నిత్యం తాము ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలుకల సంచారంతో తాము రాత్రి సమయంలో నిద్ర కూడా పోవడం లేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని పలువురు వాపోయారు. అదే విధంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఆదివారం రాత్రి ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. నిద్రిస్తున్న 7 గురు విద్యార్థులపై ఎలుకలు దాడి చేశాయి. మరోపక్క నాసిరకం ఆహారంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నిఘా లేకపోవడంతో హాస్టళ్లలో నాణ్యమైన భోజనం గాడి తప్పింది. పలు హాస్టళ్లలో సన్న రకం పేరుతో నాసిరకం బియ్యంతో భోజనం పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం సన్న రకం బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొందరు అధికారులు చేతివాటంతో రైస్ మిల్లుల నుండి తక్కువ నాణ్యత ఉన్న బియ్యాన్ని సేకరించి వాటిని విద్యార్థులకు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం కరువైంది. వారానికి ఆరు సార్లు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉండగా, మొక్కుబడిగా మూడు లేక నాలుగు సార్లు మాత్రమే పెడుతున్నట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు. నెలకు రెండు సార్లు పెట్టాల్సిన మటన్‌కు బదులు నాలుగు సార్లు చికెన్ పెడుతున్నారు. ఇడ్లీ, పూరీ, బొండా వంటి అల్పాహారం పెట్టాల్సి ఉండగా, కిచిడీ, సాంబారుతో విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నీళ్ల చారు, నాసిరకం కూరలతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లు ముఖ్యంగా బాలికల వసతి గృహాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. చెదలు పటిన తలుపులు, కిటికీలు, డోర్లు లేని బాత్రూంలతో విద్యార్థినులు బిక్కు బిక్కు మంటూ కాలక్షేపం చేస్తున్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని పలు హాస్టళ్లకు ప్రభుత్వం సన్న రకం బియ్యం సరఫరా చేస్తోంది. అయితే నాణ్యమైన బియ్యానికి బదులు నాసిరకం ఆహారం పెడుతుండడంతో అన్నం తినలేని దుస్థితి ఏర్పడింది. అలాగే పలు హాస్టళ్లలో అన్నం వండిన తర్వాత అది ముద్దలాగ మారిపోతోంది. చల్లారిన తరువాత అన్నం సాగుతోందని అంటున్నారు. అన్నం తిన్న తర్వాత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. కాగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలోని పలు హాస్టళ్లల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. బొద్దింకలు, నల్లులు, ఈగలు, దోమలతో అధ్వాన్నంగా ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. పలు హాస్టళ్లలో విద్యార్థులు తాగేందుకు కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. టాయిలెట్లు, మరుగుదొడ్లు, మంచినీరు తదితర సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. హాస్టళ్లను మరమ్మతు చేయించాల్సిన అధికార యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్యం చూపడంతో కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

# సీఎం కెసిఆర్‌చే పోలీసు కమాండ్ కంట్రోల్ నేడు ప్రారంభం



## కమాండ్ కంట్రోల్ పరిసరాలలలో భారీ భద్రత..ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖ అధునాతన హంగులతో నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్ గురువారం ప్రారంభం కానుంది. మధ్యా హ్నం ఒంటి గంట సమయంలో సిఎం కెసిఆర్ కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించనున్నారు. బంజారాహిల్స్‌లోని జగన్నాథ స్వామి దేవాలయం పక్కనే గల ప్రభుత్వ స్థ లంలో ఆరేళ్లుగా దీని నిర్మాణం జరుగుతుండడం తెలిసిందే. సుమారు 600 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునిక టెక్నాలజి అందుబాటులో వుండే విధంగా కమాండ్ కంట్రోల్‌ను నిర్మించడం విదితమే. పోలీసు విభాగమే కాకుండా పోలీసేతర సర్కారీ విభాగాలకు కూడా కమాండ్ కంట్రోల్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేశారు. వాస్తవా నికి గత ఫిబ్రవరి నెలలోనే కమాండ్ కంట్రోల్ ప్రారంభం కావాల్సి వున్నా తుది మెరుగులు పూర్తి కాక పోవడంతో వాయిదా పడింది. వాయిదా పడ్డ పనులు పూర్తి కా వడానికి ఆరు నెలల వ్యవధి పట్టడంతో గురువారం నాడు ప్రారంభానికి ముహుర్తం కుదిరింది. కాగా కమాండ్ కంట్రోల్ ప్రారంభం సందర్భంగా బంజారాహిల్స్‌లోని క ంట్రోల్ భవనం ప్రాంగణంతో పాటు దాని పరిసర ప్రాంతాలలో ఇప్పటికే భారీ భద్రత చేబట్టారు. కమాండ్ కంట్రోల్ భవనా న్ని సిటీ క్యూఆర్‌టి బలగం స్వాధీనం చే సుకుంది. కమాండ్ కంట్రోల్ భవనంలో పోలీసు జాగిలాలతో అడుగడుగునా సోదాలు చేబట్టారు. మరోవైపు కమాండ్ కంట్రోల్ పరిసర ప్రాంతాలలో ఉదయం 11 గం టల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కమాండ్ కంట్రోల్ సమీపంలోని అన్ని మార్గాలను సి ఎం రాక సమయంలో కొంతసేపు పూ ర్తిగా మూసివేస్తారు. సిఎం పర్యటన తరువాత వాటిని మళ్లీ ట్రాఫిక్ రాకపోకలకు తెరుస్తారు.

# విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## వారికి మంచి ఆహారం అందించాలి: గవర్నర్ తమిళిసై

## రాజభన్‌కు వెళ్లిన తెలంగాణ వర్సిటీల విద్యార్థులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు3:** యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ఆహారం, నాణ్యమైన విద్య, వసతి,ఉద్యోగం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పేర్కొన్నారు. తెలంగాణలోని బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు బుధవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌తో భేటీ అయ్యారు. బాసర ట్రిపుల్ ఐటీ, ఉస్మానియా వర్సిటీ,వరంగల్ నిట్,తెలంగాణ వర్సిటీలకు చెందిన విద్యార్థులు మూకుమ్మడిగా బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయా విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించారు. వసతుల లేమి,నాసిరకం భోజనం,ఆయా విద్యా సంస్థలకు రెగ్యులర్ వీసీలు లేని పరిస్థితులపై వారంతా గవర్నర్‌కు వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థులు గవర్నర్‌ను కోరారు. ఈ మేరకు గవర్నర్ స్పందిస్తూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు కావాలని విద్యార్థులు అడుగుతున్నారని,



బుధవారం రాజ్‌భవన్‌లో వర్సిటీ విద్యార్థులతో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు జాబ్ సీకర్స్ మాత్రమే కాదని,జాబ్ క్రియేటర్స్ కూడా అని గవర్నర్ మెచ్చుకున్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా హార్ ఘర్ తిరంగలో భాగంగా ఆన్‌లైన్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు గవర్నర్ తమిళిసై తెలిపారు.

# కలెక్టర్లకు భారంగా వీఆర్వోల సర్దుబాటు

## వాస్తవ ఖాళీలు, వీఆర్వోల కేటాయింపు మధ్య భారీ వ్యత్యాసం

## రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముందు వీఆర్వోల నిరసనలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో వీఆర్వోల సర్దుబాటు అంశం కలెక్టర్లకు భారంగా పరిణమించింది. ఆయా జిల్లాలలో వాస్తవ ఖాళీలకు, వీఆర్వోల కేటాయింపు మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, కొన్ని జిల్లాలలో కేటాయించిన శాఖలలో విధుల్లో చేరేందుకు వెళ్లిన వీఆర్వోలకు అక్కడ ఖాళీలు లేవని చెబుతుండటంతో పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న వీఆర్వోల వ్యవస్థను రద్దు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులను ఆయా జిల్లాలలో రెవెన్యూ మినహా ఇతర శాఖలలో చేర్చుకోవాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వీఆర్వోలను విధులలో చేర్చుకునే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. అయితే, వీఆర్వోల సర్దుబాటులో అనేక లోపాలు వెలుగు చూస్తున్నాయి. ఏ జిల్లాలో పని చేస్తున్న వారిని అదే జిల్లాలో సర్దుబాటు చేస్తామంటూ తీసిన లెక్కలు తారుమారవుతున్నాయి. వీఆర్వోలు విధులలో చేరేందుకు వెళితే ఆయా శాఖాధిపతులు వీఆర్వోలను తిప్పి పంపిస్తున్నారు. దీంతో అసలు సర్దుబాటు ప్రక్రియకు ముందు ఎలాంటి కసరత్తు చేశారు ? శాఖాధిపతులతో సమీక్షలు జరిగాయా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్ జిల్లాలో పది మంది వీఆర్వోలను డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ హెల్త్ పరిధిలోని కాకతీయ మెడికల్ కళాశాలకు కేటాయించారు. అక్కడ విధుల్లో చేరేందుకు వెళ్లిన వారిలో ఇద్దరిని మాత్రమే విధుల్లోకి తీసుకున్నారు. దీంతో మిగతా వారు ఎక్కడ విధుల్లో చేరాలనే విషయంలో అయోమయం నెలకొంది. అదే జిల్లాలో ఉన్న 20 మందిని ఉన్నత విద్యా శాఖకు కేటాయించారు. అక్కడ కూడా ఇద్దరినే విధుల్లోకి తీసుకుని మిగతా వరిని వెనక్కి పంపారు. మరో జిల్లాలో వీఆర్వోను కలెక్టర్ ఆదేశాల మేరకు విధుల్లోకి తీసుకుంటాం కానీ, వేతనం మాత్రం మాతృ సంస్థ లేదా డీటీవో వద్ద తీసుకోవాలని స్పష్టం చేయడంతో సదరు వీఆర్వో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వీరందరిని ఏ శాఖలో నియమించాలి అనే విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు సైతం తేల్చుకోలేకపోతున్నారు.

**వీఆర్వోల రాష్ట్రవ్యాప్త నిరసనలు**

వీఆర్వోలను సర్‌ప్లస్ ఉద్యోగులుగా పరిగణిస్తూ జారీ చేసిన జీవో 121కు వ్యతిరేకంగా వీఆర్వోలు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, వరంగల్, సిద్దిపేట, జనగామ, మేడ్చల్ తదితర జిల్లాలలో వీఆర్వోలు ఆర్డర్ కాపీలను తీసుకోబోమంటూ భీష్మించారు. తాము ఇతర శాఖలకు వెళ్లేది లేదంటూ జీవో నం.121ను రద్దు చేయాలని ఈ సందర్భంగా వీఆర్వోలు డిమాండ్ చేశారు.

# 'కల్యాణమస్తు' మళ్లీ వాయిదా!

## మలివిడత శుభ ముహూర్తం ఎప్పుడో?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పెళ్లీడుకొచ్చిన యువతీయువకులను నూతన దంపతులు చేయడానికి ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 7వతేదీ నిర్వహించదలచిన "కల్యాణమస్తు"కార్యక్రమం మళ్ళీ వాయిదాపడినట్లు తెలుస్తోంది. ఆ శుభముహూర్తానికి ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో అర్హులైన జంటలను ఒక్కటిచేయడానికి ఏప్రిల్‌లో టిటిడి పాలకమండలి నిర్ణయించింది. టిటిడిలో సుమారు పదిసంవత్సరాల తరువాత పునరుద్దరణ చేసిన "కల్యాణమస్తు"కార్యక్రమాన్ని అట్టహాసంగా దేవుని ఆశీస్సులతో జరిపించేందుకు ఈనెల 7వతేదీ ఆదివారం దశమి ఉదయం 8.07గంటల నుంచి 8.17గంటల మధ్య శుభముహూర్తాన్ని ఐదునెలల క్రిందటే టిటిడి ఆలయ పండితులు తేదీ ఖరారుచేశారు. ఆ రోజు దివ్యంగా ఉందని, దేవదేవుని ఆశీస్సులతో అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కల్యాణమస్తు నిర్వహించి, పేద,మధ్యతరగతి వర్గాలతో బాటు ఉన్నతవర్గాల కుటుంబాల పిల్లల వివాహాలు జరిపించుకునే చక్కటి అవకాశం టిటిడి కల్పించింది. దీనికి సంబంధించి ఆయా జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, తాశీల్దార్ కార్యాల యాల్లో పేర్లు నమోదు చేసుకునేలా రిజిస్ట్రేషన్ ఫారాలను అందుబాటులో ఉంచారు. యువతీయువకుల నుంచి స్పందన వచ్చింది. ఒక్కోజిల్లా కేంద్రంలో వంద నుంచి 200వరకు జంటలకు పెళ్లిళ్ల జరపాలనే ఉన్నతలక్ష్యంతో టిటిడి సిద్దమైంది. అయితే 7వతేదీ శుభముహూర్తానికి సంబంధించి కల్యాణమస్తు జరిపించే అవకాశం టిటిడి వర్గాల్లో కనిపించలేదు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఊసేలేదు. దీంతో ఏకంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జంటలు ఈ కార్యక్రమం ఎప్పుడా అని టిటిడి కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేసి సమాచారం తెలుసుకుంటు న్నారు. అయితే టిటిడి వర్గాలు కూడా ఆగస్టు 7న కల్యాణమస్తు జరగడంలేదని ఒక్కమాటలో సమాధానం చెబుతున్నారు. ఆ తరువాత ఎప్పుడనేది తేదీలను చెప్పడంలో స్పష్టత లేకపోతోంది. పేదకుటుంబాల్లో యువతీ యువకులకు పెళ్లి జరిపించాలంటే ఖర్చుతో కూడు కున్న కార్యక్రమం. పైగా హిందుకుటుంబాల్లో పెళ్లిళ్ల ఉన్నంతలోగాక అధికంగా వ్యయం చేసి తమ ఆర్భాటంగా జరిపిస్తారు. ఇప్పుడు పేద,మధ్యతరగతి వర్గాల కుటుంబాల్లో పెళ్లి చేయడం తలకుమించిన భారంగా ఖర్చుతో కూడుకుంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి రాష్ట్రంలోని పెళ్లీడుకు వచ్చిన యువతీయువకులకు సామూహిక వివాహాలు జరిపించేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 7న కల్యాణమస్తు మళ్లీ వాయిదా పడినట్లేనని సమాచారం. ఇప్పటికే 2020లో మూడు తేదీలను ఖరారుచేసిన టిటిడి పాలకమండలి, అర్చకవర్గాలు అప్పట్లో కరోనా కారణంగా ఏకంగా రద్దుచేశారు. ఆ తరువాత ఐదునెలల క్రిందటే తాజా పాలకమండలి ,టిటిడి అధికారులు దివ్యముహూర్తాన్ని నిర్ణయించి ఆ తేదీలో పెళ్లిళ్ల జరిపించేందుకు సిద్దమయ్యారు. కానీ ఏకంగా ఉన్నఫళంగా ఈ కార్యక్రమం ఏర్పాట్లు హడావిడి కనిపించకపోవడంతో దరఖాస్తుదారులు విస్మయం చెందుతున్నారు. ఆగస్టు 7వతేదీ కల్యాణ మస్తు మళ్లీ వాయిదాపడినట్లే అయినా మరోసారి తేదీని కూడా ఖరారుచేయాల్సి ఉంది. టిటిడి నిర్వహించే కల్యాణమస్తులో పెళ్ళితో ఒక్కటైన జంటలకు టిటిడి తరపున 2 గ్రాముల బంగారు తాళిబొట్టు, జత నూతనవస్త్రాలు, అక్షింతలు, వివాహసామాగ్రి, వారిబంధువులకు 50మందికి ఉచిత భోజనం సౌకర్యం సదుపాయం కల్పించే లాగా ఏర్పాట్లు ఉన్నాయి. అయితే తాజాగా జరగా ల్సిన ఈ కార్యక్రమం వాయిదాపడింది. తొలుత టిటిడిలో 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృ త్వంలో ఈ కల్యాణమస్తును స్వామివారి ఆశీస్సులతో నాలుగుసంవత్సరాలు విజయవంతంగా కొనసాగించారు. ఆ తరువాత కొన్నికారణాలతో నిలిపివే శారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో మళ్లీ తాజా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో సామూహిక వివాహాలు జరిపించేందుకు కల్యాణ మస్తును పునరుద్దరణచేసే దిశగా అడుగులు వేసినా ఒక్కటీ ముందుకు సాగడంలేదు.



# 7న తుది నిర్ణయం

## కార్యకర్తల అభిప్రాయమే శిరోధార్యం

## టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

**కాశిబుగ్గ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** కార్యకర్తల అభిప్రాయం మేరకు నడుచుకుంటానని, వారి నిర్ణయమే శిరోధార్యమని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలందరితో చర్చించి ఈ నెల 7న తుది నిర్ణయం ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వరంగల్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ప్రదీప్‌రావు మాట్లాడారు. తాను 9 సంవత్సరాల నుంచి టీఆర్ఎస్ పార్టీకి సేవచేస్తున్నానని కానీ పార్టీ తనకు గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కార్యకర్తతో చర్చించి ఈ నెల 7న నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజక వర్గ పరిధిలోని పలు డివిజన్ల కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బుజ్జగింపులు:** ఇదిలా ఉండగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాసానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,డెవలప్‌మెంట్ ఛైర్మన్ మెట్టుశ్రీను చేరుకొని అధిష్టానం ఆదేశాలు అనుగుణంగా చర్చించారు. కానీ ప్రదీప్‌రావు మాత్రం కార్యకర్తల నిర్ణయాన్ని గౌరవిస్తానని వారి నిర్ణయమే తన నిర్ణయం అని చెప్పినట్లు సమాచారం.

# పోలీసులపై నేరగాళ్ల వరుసదాడులు

## గస్తీ పోలీసులు ఆయుధాలతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** పోలీసులపై నేరగాళ్లు వరుసగా దాడులకు పాల్పడుతుండడంతో ఉన్నతాధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. గస్తీలో వున్న పో లీసులు కచ్చితంగా తమ వెంట రివాల్వర్లు లేదా ఇతర తుపాకులను వెంట వుంచుకుని విధులు నిర్వహించాలని ఆదేశించారు. సైబరాబాద్‌లోని రామచంద్రాపురం పరిధి లో చైన్ స్నాచర్లు యాదయ్య అనే హెడ్ కానిస్టేబుల్‌ను కత్తితో పొడవడం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే బుధవారం తెల్లవారుజామున మూడు గంటల సమ యంలో మారెడ్‌పల్లి పోలీసు స్టేషన్ ఎస్ఐ వినయ్‌కుమార్‌ను ఇద్దరు నేరగాళ్లు కత్తితో పొడవడం సంచలనం రేపింది. మొదటి ఘటనలో మహిళపై దాడిచేసి చైన్ స్నాచిం గ్‌కు పాల్పడ్డ నేరగాళ్లను హెడ్ కానిస్టేబుల్ యాదయ్య పట్టుకునేందుకు యత్నించగా ఆయనపై దుండగులు దాడిచేశారు. కాగా తాజా ఘటనలో రాత్రి వేళలో తన బృం దంతో కలిసి ఎస్ఐ వినయ్‌కుమార్ గస్తీ నిర్వహిస్తుండగా బైక్‌పై ఇద్దరు యువకులు రాగా వారిని తనిఖీల నిమిత్తం ఎస్ఐ నిలువరించారు. అయితే యువకులు ఆగక పో గా తమ వద్ద వున్న కత్తితో ఎస్ఐ కడుపులో పొడిచి పారిపోయారు. కత్తిపోట్లకు గురైన ఎస్ఐ వినయ్‌కుమార్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించడంతో ఆయనకు ప్రాణాపాయం తప్పింది. వారం రోజుల వ్యవధిలో జరిగిన రెండు ఘటనల నేపథ్యంలో గస్తీ నిర్వహించే పోలీసులు తప్పనిసరిగా ఆయుధాలు తమవెంట వుంచుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ముఖ్యంగా విధి నిర్వహణలో బెదిరింపులను ఎదుర్కొన్న వారు కచ్చితంగా ఆయుధాలను తమ వెంట వుంచుకోవాలని ఆదేశించారు.

## ఏలూరు కార్పొరేషన్‌లో

# ఆయిల్ కుంభకోణం

## గత 14 యేళ్లుగా రికార్డులు గల్లంతు

### రాజకీయ అండదండలతో అధికారుల ఆగడాలు

### కొన్నేళ్లుగా కోట్లలో కార్పొరేషన్ ఆదాయానికి గండి

### హడావుడిగా గత ఎఇలకు నోటీసులు జారీ

### పూర్తి విచారణ చేపట్టిన కలెక్టర్ వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థలో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగ మవుతుంది. రాజకీయ నేతల అండదండలతో కొందరు అధికారులు ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ధనాన్ని పక్కదారిపట్టించేశారు. కార్పొరేషన్ ఆదాయానికి కోట్లు రూపాయలు గండి పడుతున్నప్పటికీ గత పాలకవర్గాలు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఈ రాజకీయ అండతో అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగింది. కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు, మంచినీటి సరఫరాకు వినియోగించే వాహనాలకు సంబంధించి వినియోగించే ఆయిల్‌కు ఎటువంటి లెక్కా పత్రం లేకుండా సొమ్ములు సాధారణ నిధులనుండి డ్రా చేసేశారు. అసలు గత దశాబ్దన్నర కాలంగా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ అప్పటి పాలకవర్గాలుగాని, ఉన్నతాధికారులుగాని ఈ కుంభకోణ తంతుపై నోరు మెదపకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2006వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు ఆయిల్స్ వినియోగానికి సంబంధించి కార్పొరేషన్‌లో సరైనరికార్డు లేకపోవడంపట్ల తీవ్రఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అప్పటి నుండి వినియోగిం చిన ఆయిల్స్‌కి సంబంధించి ప్రతి నెలా నిర్వహించాల్సిన లాగ్‌బుక్స్ కూడా లేవని కార్పొరేషన్ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తుంది. ఈ కనిపించని కుంభకోణానికి సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరపాలక సంస్థకు సంబంధించి మొత్తం 37 వాహనాలు పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, ఇతరత్రా వాటి కోసం వినియోగిస్తున్నారు. వీటిలో 17 చెత్త సేకరణ ట్రాక్టర్లు, 7 మంచినీటి ట్యాంకర్లు, 1 ఆటో, 2 జెసిబిలు, 7 కాంపాక్టర్లు వినియోగిస్తున్నారు. ఇవన్ని కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాలే కావడంతో వీటి పూర్తి నిర్వహణ బాధ్యత కూడా కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. ఈ వాహనాలకు సంబంధించి మరమ్మత్తులు, చెత్త సేకరణ కోసం డీజిల్ కొనుగోలు వ్యవహారం అంతా ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. గతం నుండి వీటి నిర్వహణ బాధ్యతలు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే ఏఇలకు అప్పగించేవారు. వాస్తవానికి మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్‌లో సాధారణ నిధుల నుండి వినియోగించే ప్రతి రూపాయికి ఆధారాలు చూపించాలి. ఆయా ఆధారాలు ఏడాది చివర్లో జరిగే ఆడిట్‌లో ఎగ్జామినర్ పరిశీలించి ఆమోదముద్ర వేస్తేనే ఆడిట్‌లో బిల్లు పెండింగ్‌లో వుండవు. అలా సరైన ఆధారాలు చూపించని వాటికి ఎగ్జామినర్ అభ్యంతరం వ్యక్తం చేస్తే ఆడిట్‌లో ఆ బిల్లు ఎప్పటికీ పెండింగ్‌లోనే వుంటాయి. అయితే ఈ ఆయిల్ కుంభకోణానికి సంబంధించి గతంలో ఏలూరు నగరంలోని వసంతమహల్ సెంటర్‌కు సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ నుండి తమకు ఇష్టం వచ్చినట్లు బిల్లు పొందేవారని సమాచారం. అందువల్ల ఆడిట్‌లో కూడా కార్పొరేషన్ ఆయిల్స్‌కు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయించుకోవడానికి ఈ బంక్ నుండి తీసుకువచ్చే బిల్లులనే వినియోగించి మమ అనిపించేవారని తెలుస్తుంది. ఈ విధంగా 2006వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు అప్పట్లో పనిచేసిన ఏఇలు రాజకీయ నేతలు, ఉన్నతాధికారుల అండదండలతో నడిపించేసేవారు. ఆసమయంలోనే ప్రతీ నెలా ఆయిల్స్‌కు సుమారు రూ.9 లక్షల నుండి రూ.14 లక్షల వరకు కూడా సాధారణ నిధులు వినియోగించేవారని అంటున్నారు. కానివాస్తవానికి ఆ సమయంలో అన్ని వాహనాలు లేకపోవడమే కాకుండా డీజిల్ ధరలు తక్కువగా వుండేవి. దీనిని బట్టి చూస్తే ఆయిల్స్ ముసుగులో ప్రతీ నెలా లక్షలాది రూపాయలు స్వాహా చేసేవారని తెలుస్తుంది. ఈ విధంగా చూసుకుంటే అప్పట్లోనే ఏడాదికి ఆయిల్స్‌కు సుమారు రూ.1 కోటి పైనే ఖర్చులు చేసేవారు. అంటే గత 14 సంవత్సరాల్లో ఆయిల్స్ కోసం సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఇందుకు సంబంధించి సరైన రికార్డుగాని, లాగ్‌బుక్‌లుగాని లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. 2020వ సంవత్సరం నుండి మాత్రమే అప్పటి ఏఇ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్స్‌కు రికార్డు మెయింటింగ్ చేయడంతో ప్రస్తుతం వరకు ఆయిల్స్ ఖర్చులకు రికార్డులు అందుబాటులో వున్నాయని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు.

# 'కార్తికేయ 2' రిలీజ్ డేట్ ఫిక్స్



విభిన్న కథలతో నిర్మాణాన్ని కొనసాగిస్తూ విజయాలను సొంతం చేసుకుంటున్నక్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై యంగ్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో 'కార్తికేయ'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం కార్తికేయ2.. ఈచిత్రంలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రాన్ని టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు... ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ఇందులో కీలకపాత్రలో కన్పించనున్నారు. అదిరిపోయే డైలాగులతో సాగే ట్రైలర్-1 ఇప్పటికే ఆకట్టుకుంటోంది. .విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది.. ఆగస్టు 6న కార్తికేయ2 థియేట్రికల్ ట్రైలర్ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఆగస్టు 13న ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, సినిమాకు పనిచేసిన శ్రీనివాస్‌రెడిడ్డ, వైవా హర్ష సత్య వీరందరూ ఆరిస్టులు హీరోలుగా బిజీగా ఉన్నా ఈ కథను, కాన్సెప్ట్‌ను నమ్మి సినిమాను నమ్మి మాతో ట్రావెల్ అయ్యారన్నారు.. చాలా సపోర్ట్‌చేశా రన్నారు.. మేకర్స్ పాండమిక్ టైంలో కూడ ఎన్నికష్టాలు వచ్చినా ఈ సినిమాను తెరకెక్కించారని తెలిపారు. ఆగస్టు 13న వస్తున్న ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చుతుందన్నారు.. ట్రైలర్1కు మంచి స్పందన వచ్చిందన్నారు. మాకు సపోర్ట్‌చేస్తున్న అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు..గ్రాఫికల్ షాట్స్ గానీ,మంచి లోకేషన్‌స గానీ సెలక్ట్ చేసుకుని గ్రీస్, గుజరాత్, కశ్మీర్, ఇలా అనే ప్రదేశాల్లో తీశామన్నారు..ఈచిత్రంతో అందరికీ ఓ కొత్త అనుభూతి మిగులుతుందన్నారు.. నిర్మాత టిజి విశ్వప్రసాద్ మాట్లాడుతూ,, మంచి కాన్సెప్ట్‌తో, మంచి విజువల్స్‌తో వస్తున్న ఈసినిమాకు నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ సహకరించారని అనానరు.. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు.. మరో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, శ్రీ కృష్ణుడును మోటివ్‌గా తీసుకుని ఈ చిత్రాన్ని తీయటం జరిగిందన్నారు.. నిఖిల్, అనుపమ ఇలా అందరు నటీనటులు చాలా బాగా చేశారన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, నటుడు శ్రీనివాస్‌రెడ్డి, నటుడు ప్రవీణ్, నటుడు సత్య, వైవా హర్ష, వెంకటేష్, సహనిర్మాత వివేక్ తదితరులు మాట్లాడారు.

# నాని గెస్ట్‌గా 'మసూద' టీజర్

సక్సెస్‌ఫుల్ బ్యానర్‌గా పేరుతెచ్చుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో తెరకెక్కుతున్న మూడవ చిత్రం 'మసూద'.. ఇప్పటికే విడుదలైన టైటిల్ లుక్ పోస్టర్ ట్రెమండస్ రెస్పాన్స్ సొంతం చేసుకోగా, తాజాగా నాచురల్‌స్టార్ నాని ఈచిత్రం టీజర్‌ను ఆవిష్కరించారు. టీజర్ ప్రామిసింగ్‌గా ఉందని ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి ఈ చిత్రంలో చేసినట్టుగా అన్పిస్తోందన్నారు. హారర్ డ్రామా జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంతో సాయికిరణ్ అనే మరో నూతన డైరెక్టర్‌ను పరిచయంచేస్తున్నారు.. హీరోగా జార్జిరెడ్డి ఫేమ్ తిరువీర్ నటిస్తుండగా, గంగోత్రి చిత్రంలో బాలనటిగా అలరించిన కావ్య కళ్యాణ్‌మ్ ఈచిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. సీనియర్ నటి సంగీత అత్యంత ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.. నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడుతూ, సాయికిరణ్



ఈచిత్రాన్ని తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను మెప్పిస్తుం దన్నారు. మూవీ విడుదలతేదీ వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు.




# 'లక్కీలక్ష్మణ్' లిరికల్ వీడియో

ఓ యువకుడి జీవితంలో జరిగిన అనేక ఆసక్తికరమైన పరిణామాలతో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం లక్కీ లక్ష్మణ్...దత్తాత్రేయ మీడియా పతాకంపై బిగ్‌బాస్ ఫేమ్ సోహైల్ ,మోక్ష జంటగా నటించారు.. ఎఆర్ అభి దర్శకత్వం వహించారు.. హరిత



గోగినేని ఈచిత్రాన్ని నిర్మించారు. అన్నికార్యక్రామలను పూర్తిచేసుకుని త్వరలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఈసినిమా నుంచి అదృష్టం హలో అంది రో. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఇందులో సోహైల్ డానన్స ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివ నిర్వాణ మాట్లాడుతూ, టైటిల్ సాంగ్ చాలా బాగుందన్నారు. మేకర్స్‌కు ఇది మొదటి చిత్రమైనా చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సోహైల్ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలోకి పృధ్వీరాజ్ 'కడువ'



ప్రముఖ మలయాళ నటుడు పృధ్వీరాజ్ సుకుమార్ 'కడువ' చిత్రంతో మంచి విజయం అందుకున్నారు. ఈనెల 8న విడుదలైన ఈచిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియెలో డిజిటల్‌గా రావటానికి సిద్ధమైంది.. ఈవిషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆగస్టు 4న కడువా చిత్రం ప్రైమ్ వీడియోలోకి రాబోతోంది.. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటించారు.. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ లో సంయుక్త మీనేన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. పృధ్వీరాజ్ ప్రొడక్షన్స్ , మ్యూజిక్ ప్రైమ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.

# ముంబై లోకల్ ట్రైన్‌లో


దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రం లైగర్..ఆగస్టు 25న విడుదల కాబోతోంది.. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. ఈ పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామాలో అనన్యపాండే హీరోయిన్‌గా నటించింది. కాగా ఈచిత్ర



హీరోహీరోయిన్లు విజయ్‌దేవరకొండ అనన్యపాండే ఇటీవల ముంబై లోకల్ రైలు ఎక్కారు. రేడియో ట్రయల్స్ కిక్‌స్టార్ట్ చేయటానికి వెళ్తున్నారు.. యూనిట్ జోరుగా ప్రమో షన్స్ స్టార్ట్‌చేసింది..రైలులో ఈ జోడీ ఫొటో ఇపుడు వైరల్‌గా మారింది.. ఈ చిత్రంలో బాక్సింగ్ లెజెండరీ మైక్‌టైసన్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఇంకా ఈచిత్రంలో రమ్యకృష్ణ, గెటప్ శీను నటిస్తున్నారు.

# రిలీజ్ వాయిదా

గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన స్వాతిముత్యం సినిమా ఈనెల 13న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల రీత్యా వాయిదా వేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈనిర్ణయం పట్ల మేం సంతోషంగా లేనప్పటికీ వాయిదా వేయక తప్పటం లేదన్నారు..



విడుదల తేదీని ముందుగానే ప్రకటించి, విడుదల ప్రణాళికలతోపూర్తి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిశ్రమ గురించి ఆలోచించి మేం వెనక్కి తగ్గుతున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితి చూసి ఇతర చిత్రాల నిర్మాతల పరిస్థితి చూసి మా సినిమాను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నామని త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

**'బింబిసార' హిట్ కావాలని కోరుకోవటం నాకు ఒక దీవెన.. ప్రేక్షకుల అంచనాలకు భిన్నంగా సినిమా ఉంటుంది. ట్రైలర్‌లో చాలా కొంత మాత్రమే చూపించాను.. థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుడికి చాలా సర్‌ప్రైజ్ ఉంటుంది.. బింబిసార కొత్త అనుభూతిని కల్గించే చిత్రమని ప్రముఖ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు..**

నందమూరి కళ్యాణ్‌రామ్‌నటించిన తాజా చిత్రం బింబిసార అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ బింబిసారుడి ప్రజా దర్బార్ పేరుతో యూట్యూబ్స్‌తో కలిసి ఓ ప్రోగ్రామ్ చేశారాయన , తాజాగా ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోను యూనిట్ సోషల్ మీడియాలో విడుదల చేసింది..

**నేను సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తా**



ఈసందర్భంగా కళ్యాణ్‌రామ్ పలు ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. బింబి సారలో చాలా రొమాన్స్ ఉందా అంటే లేదనే చెబుతానని, నేను చేసిన రొమాంటిక్ సినిమా ఇదేనా కాదనే చెబుతానని అన్నారు బింబిసార పాత్రకు రొమాన్స్ తక్కువ అన్నారు. నా కెరీర్‌లో రొమాంటిక్ సినిమా చేసి చేదు అనుభవాలను చవిచూశానని అన్నారు.. ఇక ముందు రొమాంటిక్ సినిమాలు చేయను అని అన్నారు. నా బాడీకి అలాంటి సినిమాలు సరిపడవు అన్నారు.. నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్‌తో కలిసి నేను మల్టీస్టారర్ చేయాలంటే చాలా కసరత్తు చేయాలి.. మల్టీస్టారర్ చేయాలంటే ఈజీ కాదు.. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకు



ఇద్దరు స్టార్స్‌తో సినిమా చేయాలంటే కష్టమే అన్నారు. ఒక మల్టీస్టారర్ సినిమా చేయాలంటే ఏళ్లుపడుతుందని, కథ దొరకాలని అన్నారు. నటీనటుల కూర్పు కుదరాలి అన్నారు.. అతనొక్కడే సినిమా తర్వాత సురేందర్‌రెడ్డితో సినిమా చేయలేదంటే. అందుకు సరైన కథ లభించలేదనానరు.. నాతో సినిమా ఎందుకు చేయటం లేదని సురేందర్‌రెడ్డిని అడగండి.. అతను ప్రపోజల్‌తో సినిమా చేయాలని నేను ఎపుడు సిద్ధమే అన్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లో తారక్‌తో సినిమా ప్రకటించామని, తారక్ ప్రస్తుతం పాన్‌ఇండియా హీరో అన్నారు. గ్లోబల్‌స్టార్ అన్నారు. ఆయనతో సినిమా తీయాలంటే చాలా ప్రెజర్ ఉంటుందని, ఎన్టీఆర్ ఆర్ట్స్‌లో తారక్ భాగస్వామిగా మారటం ఏంటి? ఇది బ్యానర్ మా కుటుంబానిది. ఈ బ్యానర్‌లో వాటాలు ఉంటాయా? మా మధ్య బిజినెస్ లావాదేవీలు లేవు. ఎన్టీఆర్ ఆర్ట్స్‌లో తారక్ భాగస్వామి అవుతాడనటం అర్ధంలేదు.. నిర్మాతగా నేను సినిమాను నిర్మిస్తే.. ఆ ఒత్తిడిని నేను తీసుకోను.. నేను సినిమా గురించి మాత్రమే ఆలోచిస్తాను.. నా బడ్జెట్‌లోనే తీయాలి.. బిజినెస్ ఇంతే అవుతాయి.. బింబిసార విషయంలో నేను చాలా హ్యాపీ... డిజిటల్ బిజినెస్ బాగా జరిగింది.. సినిమా పరిశ్రమలో సమ్మె గురించి వివరాలు తెలియవు... నేను బింబిసార ప్రమోషన్‌లో బిజీలో ఉన్నాను.. ఆ సమ్మె గురించి నేను పెద్దగా ఆలోచించలేదు అని అన్నారు.

# 'విజయానంద్' టీజర్ రిలీజ్

ఇండియన్ సినిమాలో బయోపిక్స్ హవా సాగుతోంది.. ఈ కోవలో మరో బయోపిక్ సినీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ బయోపిక్ మరెవరిదో కాదు.. సామాన్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించి ఓపెద్ద లాజిస్టిక్ కంపెనీకి అధినేతగా ఎదిగి, ఎందరికో ఆదర్శప్రాయులైన డాక్టర్ ఆనంద్ శంకేశ్వర్‌ది.. ఆయన జీవితాన్ని విజయానంద్ అనే పేరుతో రూపొందిస్తున్నారు.. దేశంలో అతిపెద్ద లాజిస్టిక్ కంపెనీల్లో ఒకటైన విఆర్‌ఎల్‌కు సంబంధించిన విఆర్‌ఎల్ గ్రూప్ ఆఫ్




కంపెనీస్ ఇప్పటికే లాజిస్టిక్ రంగంతోపాటు మీడియా సహా పలు రంగాల్లో తనదైన ముద్ర వేసుకుంది.. విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌తో సినీరంగ ప్రవేశంచేశారు. ఈ బ్యానర్‌లో రాబోతున్న తొలి చిత్రం విజయానంద్... తెలుగు,తమిళ,కన్నడ, హిందీ భాషల్లో సినిమాన ప్రేక్షకులకు అందించటానికి సన్నాహాలుచేస్తున్నారు. ఆనంద్ శంకేశ్వర్ సమర్పణలో విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. విజయానంద్ తన తండ్రిపై ఆధార పడకుండా తన సొంత తెలివితేటలతో లారీల వ్యాపారంలోకి ఎలా ప్రవేశించారు.. అటు నుంచి ఆయన క్రమక్రమంగా ఎలా ఎదుగుతూ వచ్చారు. ఆ క్రమంలోఎ ఆయనకు సపోర్ట్‌గా నిలిచింది ఎవరు? అనే విషయాలను టీజర్‌లో చూపించారు..టీజర్ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉంది..ఇందులో విజయ్ శంకేశ్వర్‌పాత్రలో నిహాల్ నటించారు.. ఆనంద్‌నాగ్, వినయప్రసాద్, వి.రవిచంద్రన్, ప్రకాష్ బెలవాడి, అనీష్ కురివిల్లా కీలకపాత్రల్లో నటించారు..

# అనుకున్న దానికంటే బాగా వచ్చింది

మంచి కథ పుట్టాలన్నా. మంచి సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావాలన్నా కూడ దాని వెనుక నిర్మాత అభిరుచి, ఇష్టం దాగి ఉంటుంది.. ఓ నిర్మాతకు కథ, కథనం నచ్చితే అది తెరపైకి వస్తుంది.. నిర్మాతల అభీష్టం మేరకు సినిమాలు కార్యరూపం దాల్చుతాయి.. ఎంతో మంది నిర్మాతలు సినిమా మీద ప్యాషన్‌తో ఇండస్ట్రీకి వస్తుంటారు. గొప్పగొప్ప సినిమాలను నిర్మిస్తుం టారు. అలాంటి ఓ ధ్యేయంతోనే నిర్మాత ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ నాగం తిరుపతిరెరడ్డి. ఇండస్ట్రీలోకి వచ్చా రు. విజన్‌సినిమాస్ బ్యానర్‌పై సినిమాలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆదిసాయికుమార్, పాయల్ రాజ్‌పుత్ హీరో హీరో యిన్లుగా తీన్‌మార్ ఖాన్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కల్యాణ్ జి.గోగణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 19న విడుదల కానుంది.. ఈసం దర్భంగా నిర్మాత మాట్లాడారు..ఆయన ముందుగానే వీక్షించినట్టు తెలిపారు. ఎంతో అద్భుతంగా వచ్చిందన్నారు. అనుకున్నదానికంటే చాలా బాగా వచ్చిందన్నారు. ఆది సాయికుమార్ చాలా కొత్తగా కన్పిస్తారని, ఆది, పాయల్ కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యిందన్నారు.. సినిమాను వీక్షించిన తర్వాత మరింత కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిం చామని, నటీనటులందరూ అద్భుతంగా చేశారన్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్‌కు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంద న్నారు.. ఆగస్టు 19న భారీస్థాయిలో విడుదల చేస్తున్నామని ఆయన వివరించారు.





# మానసిక వైకల్యం ఉన్న పిల్లల కోసం..

ఎవరూలేని వాళ్లకోసం.. అయిన వాళ్లని వదులుకోవడం అంటే మాటలా? అలాంటి ఓ తండ్రికి బిడ్డగా వెళ్లింది శ్యామల! ఆయన ఆశయాలు అర్థం చేసుకుంటూ మానసిక వైకల్యం ఉన్న పిల్లలకి నిలువెత్తు ధైర్యంగా మారింది. శ్రీకాకుళం జిల్లాలోని బెహరా మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు శ్యామలాకుమారి స్ఫూర్తి కథ తెలుసుకుందాం..

జీవితంలో అన్ని బాధ్యతలు తీరిపోయి మిగిలిన సమయాన్ని సేవ కోసం కేటాయించే వాళ్ల గురించి విని ఉంటారు. ఆర్థికంగా కాస్తంత వెసులుబాటు ఉండి సేవ చేయాలని తాపత్రయపడే వాళ్ల గురించీ వినుంటారు. శ్యామల దారి ఇందుకు పూర్తిగా భిన్నం. చిన్నతనం నుంచీ తన జీవితాన్ని సేవాపథంవైపే నడిపించారామె. శ్రీకాకుళంలోని జోగిపాడు అనే మారుమూల గ్రామం మా సొంతూరు. వ్యవసాయ కుటుంబం మాది. నాన్నకి శేఖర్ అని ప్రాణ స్నేహితుడున్నారు. ఇద్దరూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొనేవారు. శేఖర్ అంకుల్ రాజమండ్రిలో.. మానసిక వికలాంగుల కోసం నడిపే ఓ బడిని చూసి, అలాంటిది ఉత్తరాంధ్రలోనూ ఉంటే బాగుంటుందనుకున్నారు. 1990లో తన ఇంటి పేరుతో 'బెహరా మనో వికాస కేంద్రం' ఏర్పాటు చేశారు. కానీ ఈ బడి.. వాళ్ల కుటుంబంలో విభేదాలకి కారణం అయ్యింది. దాంతో ఆయన భార్య పుట్టింటికి వెళ్లిపోయారు. శేఖర్ అంకుల్‌ని అలా చూడలేక నన్ను ఆయనకి దత్తత ఇచ్చారు మా నాన్న. నా పదోతరగతి సెలవులప్పుడు ఆశ్రమానికి వెళ్లాను. మొదట్లో ఏమీ అర్థం కాలేదు. ఆ పిల్లలు అకారణంగా ఏడుస్తారు. ఉన్నట్టుండి గట్టిగా అరుస్తారు. ఒక్కసారిగా పైనుంచి కిందకి దూకుతూంటారు. మొదట్లో ఇవన్నీ చూసి భయపడ్డా. తర్వాత జాలిపడ్డాను. కారణం వాళ్లకి ఆకలేస్తే చెప్పలేరు. మనమే వాళ్ల ఆకలి తెలుసుకుని అన్నం పెట్టాలి. కానీ చెప్పాల్సిన పద్ధతిలో చెబితే వాల్లకు చెప్పడమూ తేలికే. అందుకే ఇంటర్ కాగానే మరో కెరియర్ గురించి ఆలోచించకుండా స్పెషల్ ఎడ్యుకేషన్‌లో కోర్సు చేశా. ఇక ఈ జీవితం ఆ పిల్లల కోసమే అనుకున్నా' అంటారు శ్యామల.

**మూతపడకూడదని...** ఆశ్రమాన్ని నడిపించడం కోసం శేఖర్, శ్యామల తండ్రి సత్యం వారి ఆస్తుల్ని అమ్మారు. ఇక అమ్మడానికి ఏమీ లేక ఆ ఆశ్రమం మూతపడే స్థితికి వెళ్లింది. అప్పుడే దాని నిర్వహణ బాధ్యతను శ్యామల తీసుకున్నారు. 'గొప్ప ఆశయంతో నాన్న ప్రారంభించిన ఆ ఆశ్రమం మూతపడకూడదనుకున్నా. ఊరూ వాడా తిరిగి అందరి సాయమూ అడిగా. మానవత్వం ఉన్న కొందరు సాయం చేశారు. అప్పటికి మా ఆశ్రమం ఓ అద్దె ఇంట్లో ఉండేది. పిల్లలు భవనాన్ని పాడు చేస్తున్నారని యజమాని ఖాళీ చేయించారు. ఆ సమయంలో ప్రభుత్వం 15 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందించి పిల్లల్ని ఆదుకుంది. మరోవైపు దాతలు ఇసుక, సిమెంటు, ఇటుక ఇలా అన్నీ సమకూర్చారు. కానీ కూలీలకు ఇచ్చేందుకు కూడా మా దగ్గర డబ్బులేక మేమే కూలీలుగా మారి ఈ భవనాన్ని నిర్మించాం. పద్నాలుగేళ్లుగా మా ఆశ్రమం ఈ భవనంలోనే నడుస్తోంది. మావారు విజయభాస్కర్ కూడా నా ఆశయాన్ని అర్థం చేసకుని తోడుగా నిలిచారు. ఆయన ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయాన్ని పిల్లల కోసం కేటాయిస్తున్నారు. మాకు ఇద్దరు పిల్లలు. వాళ్లూ ఈ పిల్లలతో సమయం గడుపుతారు. అంతా బాగున్నా నా మనసులో ఓ బాధ ఉండేది. ఇంత మందికి ఇంత చేసిన శేఖర్ అంకుల్ జీవితం మనుపటిలా ఉంటే బాగుండేది కదా అని. అందుకే ఆ దంపతుల్ని మళ్లీ ఒకటి చేశాం. ప్రస్తుతం మా ఆశ్రమంలో సేవ చేయడానికి ఆ అమ్మ కూడా తోడయ్యారు. మేమంతా కలిసే పిల్లల బాగోగులు చూసుకుంటున్నాం' అంటున్నారు శ్యామల.

**స్వయం ఉపాధిలో శిక్షణ అందిస్తూ..**

**ప్రస్తుతం ఉపాధిలో శిక్షణ అందిస్తూ..** ప్రస్తుతం ఈ ఆశ్రమంలో 40 మంది అబ్బాయిలు, 28 మంది అమ్మాయిలు ఉన్నారు. వీరిలో 32 మంది అనాథలు, 24 మంది డేస్కాలర్స్ కూడా ఉన్నారు. పిల్లలు, ఆకలి, దాహం, కాలకృత్యాలు వంటి వాటి గురించి తమంతట తాము చెప్పేలా వారికి శ్యామలే స్వయంగా స్పీచ్ థెరపీ ఇస్తారు. తర్వాత అక్షరాల్ని గుర్తుపట్టేలా శిక్షణస్తారు. నాలుగో తరగతి వరకూ పాఠాలు చెప్పి.. అక్కడి నుంచి స్వయం ఉపాధి నైపుణ్యాలని అందిస్తారు. ఇలా సుమారు పది మంది స్వయం ఉపాధి నైపుణ్యాల్ని అందిపుచ్చుకున్నారు. కొందరు కంప్యూటర్ శిక్షణా తీసుకున్నారు. వీరు అందిస్తున్న సేవలకుగానూ 2005లో నాటి రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం చేతుల మీదుగా జాతీయ యువజన అవార్డుని అందుకున్నారు. పారాలింపిక్స్‌లో ఈ ఆశ్రమానికి చెందిన వసుంధర అనే అమ్మాయి స్వర్ణం గెలిచింది. 'అబ్బాయిలు, అమ్మాయిలకు ఒకే భవనంలో వేర్వేరుగా వసతి కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఇటువంటి పిల్లలకు శారీరక కదలికల కోసం ఆటలు, వ్యాయామం తప్పనిసరి దీనికోసం స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నాం. ఎవరైనా దాతలు ముందుకొచ్చి సాయం చేస్తే పిల్లలకు మేలు చేసినట్టువుతుంది అంటారు శ్యామల. ❑

**చెలి చిట్కా**



పావు కప్పు వైట్ వెనిగర్‌లో గ్యాస్ బర్నర్‌ను రాత్రంతా నానబెట్టి ఉదయం స్క్రబ్బర్‌తో తోమితే నలుపుదనమంతా పోయి కొత్తదానిలా మెరుస్తుంది. ❑

# దీంతో చర్మం తేమగా..



**వయసు పెరుగుతున్న** కొద్దీ ముఖంపై ముడతలు, గీతలు ఏర్పడి ముఖం కళ తప్పుతుంది. అలా జరగకుండా ఉండాలంటే రోజూ ఫేస్ సీరమ్ రాసుకోవాలి. అలా చేస్తే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. సరిపోయేంత నిద్ర లేనప్పుడు ముఖం డల్‌గా, అలసి పోయినట్టు కనిపిస్తుంది. అప్పుడు ఫేస్ సీరమ్ (మాయిశ్చరైజర్ కన్నా తేలికగా ఉండే జెల్ లేదా లిక్విడ్) రాసుకుంటే ముఖం కాంతిమంతంగా మారుతుంది. ఫేస్ సీరమ్ చర్మం లోపలి కణాల్లోకి వెళ్లి, చర్మానికి మృదుత్వాన్ని ఇస్తుంది. దీనిలోని రెటినాల్, కాపర్ పెప్టైడ్ ముఖం మీది ముడతలను తగ్గించి, చర్మాన్ని యవ్వనం ఉట్టిపడేలా మారుస్తాయి. ఫేస్ సీరమ్ ప్రధాన ఉపయోగాల్లో ఒకటి చర్మాన్ని తేమగా ఉంచడం. దీనిలోని హాయిలురోనిక్ యాసిడ్ చర్మానికి తేమను అందిస్తుంది. ❑

# క్యారెట్ రైస్



**కావలసిన పదార్థాలు :** బియ్యం - కప్పు, ఆయిల్-టేబుల్ స్పూన్, కరివేపాకు - పిడికెడు, కొత్తిమీర - పిడికెడు, యాలకుల - 4, ఉల్లిపాయ - పెద్దది 1, అల్లం, వెల్లుల్లి పేస్ట్-టేబుల్ స్పూన్, క్యారెట్లు - పెద్దవి 2, కారం - రుచికి తగినంత, ఉప్పు- రుచికి తగినంత, వేయించిన పల్లీలు - పిడికెడు.

**తయారు చేసే విధానం :** ముందుగా అన్నం పొడిగా ఉండేలా వండుకోని చల్లారనివ్వాలి. కడాయిలో కొంచెం నూనె వేసి వేడయ్యాక యాలకులు, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేగించాలి. దానికి అల్లం, వెల్లుల్లి పేస్ట్ కలిపి వాసన పోయేదాకా వేగించాలి. దానికి అల్లం, వెల్లుల్లి పేస్ట్ కలిపి వాసన పోయేదాకా వేగించాలి. క్యారెట్‌లను తురుముగా లేదా ముక్కలుగా కోసి కడాయిలో వేసి రెండు నిమిషాలు దోరగా వేగించిన తరువాత ఉప్పు చల్లి మూతపెట్టాలి. సన్నమంట మీద క్యారెట్ ఉడికిన తర్వాత దానికి తగినంత కారం, కొత్తిమీర చల్లుకోవాలి. తరువత చల్లారిన అన్నాన్ని వేసి బాగా కలియబెట్టి కొంచెం ఉప్పు చల్లాలి. కావాలంటే నిమ్మరసం కూడా పిండుకోవచ్చు. ఆఖరున వేగించిన పల్లీలు కలుపుకోవాలి. అంతే క్యారెట్ రైస్ సిద్ధం. పెరుగు అప్పడాలు, రైతాతో ప్లేట్‌లో వడ్డించుకోవచ్చు. చిన్నపిల్లలయితే ఇష్టంగా తింటారు. ❑

# రక్తహీనత తగ్గించే 'టీ'



రోజులో ఒకసారైనా టీ తీసుకునే మహిళల్లో రక్తహీనత తగ్గి, పోషకాల శాతం పెరుగుతున్నట్లు తాజా అధ్యయనం ఒకటి రుజువు చేసింది. పోషకాహార లోపం ఉన్న వారిలో ఆ లోటును టీలోని విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్స్ భరి ఈ చేస్తున్నట్లుగా తేల్చింది. 'బీఎమ్‌జే న్యూట్రిషన్ ప్రివెన్షన్ అండ్ హెల్త్ ఆన్‌లైన్ జర్నల్ దీన్ని ప్రచురించింది. మన దేశంలోని మహిళలపై ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. టీ ద్వారా ఫోలిక్ యాసిడ్‌ను శరీరం గ్రహిస్తుంది. మహిళలకు వచ్చే పలురకాల క్యాన్సర్‌ల బారిన పడకుండా ఇది కాపాడుతుందని తేలింది. టీలో ఉండే బి12 ఎర్రరక్త కణాల ఉత్పత్తిలో తోడ్పడుతుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచి, ఆస్టియో పొరోసిస్‌ను దూరం చేస్తుంది. ఒత్తిడిని దరికి చేరనివ్వదు. అనారోగ్యాల నుంచి పరిరక్షిస్తుంది. జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ❑

# పచ్చదనం.. అంటించేద్దాం !






గోడ మీద నుంచి జాలువారే పచ్చని తీగలు, గార్డెన్‌కి చుట్టూ అమర్చిన కంచెకి పూలతో కూడిన తీగలు.. ఇంటికి అదనపు హంగులింకేం అవసరం లేదనిపిస్తుంది కదూ! చూడటానికి బాగానే ఉంటుంది. కానీ పెంచడమే కష్టం కదూ. పచ్చదనంపై ఆసక్తి ఉండి, పెంచలేకపోతున్నాం అనుకునే వారికోసమే వచ్చాయిూ కృత్రిమ మొక్కలు. తీగలు, కంచెతో కూడి, గోడలకు అతికించేలా.. భిన్న అవసరాలకు సరిపోయేలా దొరుకుతున్నాయి. గదిని విభజించాలనుకునేవారు. వర్టికల్ గార్డెనింగ్‌పై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా వీటిని ఎంచుకోవచ్చు. ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయడమే ఆలస్యం.










# మీ మనసు మాట వినండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

నేను ఒక యువకుడిని గాఢంగా ప్రేమించాను. పెళ్లి అనగానే అతనితో జీవితాంతం సుఖపడలేనని భయం వేస్తోంది. అతని కులం, కుటుంబ నేపథ్యం నన్ను కలవరపాటు కు గురిచేశాయి. ఐదేళ్ళ పాటు మా మధ్య సాగిన స్నేహ మాధుర్యం చేదెక్కింది. ఇన్నాళ్లు అతని పట్ల ఉన్నది ప్రేమకాదని తెలిసి వచ్చింది. పరిచయం, స్నేహం, అతని సహాయ గుణం నా మనస్సు అతని తోడుకోరుకున్నది. దానినే నేను ప్రేమగా భ్రమించాను అనిపిస్తున్నది. తీరా పెళ్లి ప్రస్తావరాగేనే నాలోని వివేకం కళ్లు తెరచింది. సమాజంలో గౌరవ ప్రదంగా బ్రతకాలంటే చాలా అంశాలు సమకూరాలని అర్థమయ్యింది. దీంతో అతనితో కలసి జీవించడం కష్టమని పించింది. మొదట పెళ్లికి ఇష్టపడ్డ నేను తరువాత తిరస్కరించాను. అయితే అతను మాత్రం నన్ను విడిచి పెట్టేందుకు సిద్ధంగా లేడు. నేను కాదంటే పిచ్చోడు అవుతాడనిపి స్తోంది. ఆ విషయం తలుచు కుంటే నా మనస్సు వికలం అవుతున్నది. ప్రేమకు లేని అభ్యం తరం పెళ్లికి ఎందుకన్నది అర్థం కాకున్నది. నా స్నేహితురాళ్లలో ఎక్కువ మంది పెళ్ళి చేసుకోవడమే మంచిదని సలహా ఇచ్చారు. ఒకరి ద్దరు మాత్రం ఆదిలోనే మేల్కోవడం మంచిదని కితాబు ఇచ్చారు. మిత్రులు, కుటుంబ సభ్యులు ఒక్కో క్కరు ఒక విధంగా సల హాలు ఇస్తున్నారు. ఏది పాటించాలో అర్థం కాకుండా ఉంది. ఈ మానసిక సంఘర్షణ నాలో ఒత్తిడి ఆందోళనను పెంచుతోంది. ఆకలి వేయడం లేదు, నిద్రపట్టడం లేదు. నిద్రలో కలవరం, పీడకలలు వస్తున్నాయి. రోజు రోజుకు పరిస్థితి దారుణంగా మారిపోతున్నది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే డిప్రెషన్‌కు గురై ఆత్మహత్య చేసుకుంటానేమో అనిపిస్తోంది. అర్థంలేని అనుమానాలో లేక అర్థవంతమైన జీవితసపత్యాలో తెలియని నా లోచనలు, భావాలనుంచి బయటపడే మార్గం తెలియడం లేదు. నా వయస్సు 25 యేళ్ళు. బి.టెక్ చదివి ఒక కంపెనీలోఏ ఉద్యోగం చేస్తున్నాను. మా అన్న ఎంబి.ఎ పూర్తి చేసి వ్యాపారం చేస్తున్నారు. అతను మా బంధువుల అమ్మాయిని పెళ్లి చేసుకుని హాయిగా ఉన్నాడు. మా అమ్మ, నాన్న ఇద్దరూ డిగ్రీ వరకు చదువుకున్నారు. ఉన్న పొలాలలో వాణిజ్యపంటలు వేసి ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్నారు. నేను బి.టెక్ ఆఖరు సంవత్సరం చదివేటప్పుడు ఆ అబ్బాయి పరిచయం అయ్యాడు. అతనిలో మంచి స్నేహ స్వభావం, సహాయం చేసే గుణం ఉన్నాయి. కాబట్టి చదువు అయిపోయిన తరువాత కూడ మా స్నేహం కొనసాగింది. అతను కూడా నాలాగే మా కళాశాలలో బి.టెక్ చదివి ఉద్యోగం చేస్తున్నాడు. కాబట్టి అతన్ని ప్రేమిస్తే తప్పు లేదని అనిపిం చింది. అతనితో విషయం ప్రస్తావించగానే సంతో షించారు. తనకూ ఇష్టమే నన్నారు. అయితే అనేక కారణాల వల్ల మా ప్రేమ వ్యవహారం రహస్యంగా ఉంచాము. ఇటీవల ఇద్దరం అనుకుని ఎవరి తల్లిదండ్రులకు వారు చెప్పాము. అతని తల్లితండ్రులు, మా అమ్మా నాన్నలు తొలుత కులం విషయంలో అభ్యం తరం పెట్టారు. తరువాత తగ్గి సమ్మతించారు. అఇయతే నేను అనుకోకుండా ఒక స్నేహితురాలి పెళ్లిలో అతనితో పాటు వచ్చిన వారి కుటుంబ సభ్యులను చూశాను. వారి వ్యవహార శైలి, నాగరికత ఎందుకో నాకు నచ్చలేదు. ఒక వారం రోజులు మనసులో రకరకాల విశ్లేషణలు చేసిన తరువాత పెళ్లి చేసుకోకపోవడమే మంచిదని నా మనసు చెప్పింది. ఆ విషయమే తెలియజేస్తూ అతనికి మెసేజ్ పెట్టాను. ఇక మన ప్రేమకు పెళ్ళి ఆలోచనలకు స్వస్తి చెపుదామని చెప్పాను. దాంతో అతను చాల బాధపడ్డారు. ఇంతదూరం వచ్చాక పెళ్లి వద్దంటే ఎలా? అంటూ నిలదీశారు. వారి తల్లితండ్రులు మా ఇంటికివచ్చి బ్రతిమలా డారు. అయినా నా మనసు అంగీకరించ లేదు. నన్నైతే ఈ ప్రేమ పెళ్లికి దూరంగా ఉండాలనుకుంటు న్నాను. అయితే పలువురు పలు రకాలుగా చెప్పడం వల్ల సంఘర్షణకు గురవుతున్నాను. ఈ దశలో నా నిర్ణ యం సరైనదేనా కాదా? చెప్పగలరు.

**- ప్రీతి, సికింద్రాబాదు.**



అమ్మా, మీ మానసిక సంఘర్షణ అర్థమయ్యింది. ప్రేమకు లేని కులం పట్టింపు పెళ్ళికి ఎందుకు అన్నది సహాజంగా ఎదురయ్యే ప్రశ్న. అయితే కుల, మత తత్వాలు ప్రభావిత అంశాలుగా ఉన్న సమాజంలో వాటికి దూరంగా ఉండలేని దురదృష్టకర పరిస్థితుల్లో ఉన్నాము. విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక ప్రగతి సాధించిన ఈ దశలో కులం, పెళ్లికి ప్రతిబంధకంగా మారడం మంచిది కాదనే నా భావం. అయితే కుటుంబ నేపథ్యం వ్యక్తిత్వం, నాగరికత, ఆచార వ్యవహారాల విషయాలలో అందరూ సర్థుకు పోవాలని చెప్ప లేము. దాంపత్య జీవితం ఫల వంతం కావడానికి మనసులు కలవడం, ఒకరి వ్యక్తిత్వం ఒకరికి నచ్చడం ప్రధానం. అంటే యే ఇద్దరి వ్యక్తిత్వాలు సమానంగా ఉంటాయని చెప్పలేము. ఉండాలని ఆశించలేము. అయితే ఎక్కువ అంశాలు దగ్గరగా ఉన్నప్పుడే ప్రేమ, అనురాగం వృద్ధి పొందుతూ జీవితకాలం కొనసాగుతాయి. పెళ్లికి ముందు ఉన్న వ్యక్తిత్వం తరువాత మారిపోతే మన స్పర్థలు తలెత్తుఆయి. అవి చిన్న, చిన్నవయితే పట్టించుకోవలసిన అవసరం ఉండదు. అన్ని సర్తుకుని సైంసారం చేస్తారు. అలా కాకుండా అలవాట్లు, వ్యస నాలు, నడవడిక పూర్తిగా మారిపోయి ఇబ్బందికరంగా తయారయితే కలిసి కాపురం చేయడం కష్టం. అలాంటి సమయంలో గతకాలపు ప్రేమను గుర్తు చేసినా మనసు మారదు. అందుకే పెళ్లయిన తరువాత ఒకరి కోసం ఒకరు, మనసునమనసై, తోడు నీడగా ఉండాలని పెద్దలు చెపుతారు. కుటుంబ సంబంధాలు దృఢంగా ఉండాలంటే చాలా విలువలు పాటించవలసి ఉంటుంది. ఏ మాత్రం నచ్చని పరిస్థితులు తలెత్తితే విడాకులు పొందివిడిపోవచ్చని ,చట్టాలు కూడా చెపుతున్నాయి. కాబట్టి ఎవరి జీవితం వారిది, అభిప్రాయాలు వారివి, అన్నింటిలో జోక్యం చేసుకోకూడదన్నది నీతి. మీరు అన్ని విషయాలు విశ్లేషించి మీ మనసు మాట వినండి. అవసరమైతే తట్టుకోవడానికి కౌన్సెలింగ్ తీసుకోండి. ❑


**వ్యధ**

# సాయిపాదానంద

**ఆధ్యాత్మికం**



సాయిబాబా **శ్యామాకు** విష్ణు సహస్ర నామాన్ని పారాయణ చేయమని ఆదేశించారు. విష్ణు సహస్ర నామాన్ని పారాయణ చేస్తూ, సాయిపై నమ్మకాన్ని పెట్టుకోమని బెంగళూరుకు చెందిన సాయి పాదానంద అలందరకూ చెబుతుండేవారు. 'విష్ణు సహస్రనామ పారాయణ దుష్ట శక్తులను పోగొట్టుటయే కాక, ఆధ్యాత్మిక సాధనలో వచ్చే అడ్డంకులను పోగొడుతుంది. విష్ణు సహస్ర నామాన్ని ఏ విధమైన నియమాలు లేకుండా చేయవచ్చును' అంటారు ఆయన. స్వామీజీ ఒకసారి ఊటీలో ఉండగా ఒక వ్యక్తి వచ్చాడు. ఆయనకున్న ఇద్దరు కుమార్తెలకు వివాహము కాలేదని చప్పాడు. స్వామీజీ ఆ యువతులను కలిశారు. వారతో 25 రోజులు విష్ణు సహస్రనామ పారాయణ చేయమని చెప్పారు. దిన పత్రికలో తగిన వరులకై ప్రకటనలను ఇమ్మన్నారు. స్వామీజీ చెప్పినట్టే చేశారు వారు. స్వామీజీ తెలిపిన ప్రకారం ఆ అవివాహితులకు వివాహంజరిగింది. ఇదంతా విష్ణు సహస్రనామ ఫలితమే అన్నారు స్వామీజీ. స్వామీజీకి సాయి పథాన్ని తెల్పిన మహానీయుడు శ్రీ బి.వి. నరసింహస్వామి. ఆయనంటే స్వామీజీకి ప్రగాఢ భక్తి ప్రపత్తులున్నాయి. స్వామీజీ కరుణకు మారు పేరు. ఆయన మనుజుల పైననే కాదు



జంతువులపైనను అపార కరుణ కురిపనించే వారు స్వామీజీ బెంగళూరు వచ్చిన క్రొత్తలో ఆయన దగ్గరకు ఎవరో చూడి ఆవును తీసుకొని వచ్చారు. అది ప్రసవవేదన పడుతోంది. ఆయన దానిని తన చేత్తో దువ్వి సుఖ ప్రసవం అవుతుందని చెప్పారు. కొద్ది రోజుల తరువాత ఒక రోజున ఆ ఆవు దానికి పుట్టిన దూడను స్వామీజీ దగ్గరకు తీసుకు రాగా ఆ ఆవు స్వామిని దూడను మరల మరల చూడగా స్వామీ అందరిని పిలిచి 'ఈ ఆవు యొక్క కృతజ్ఞత చూడండి' అన్నారు. 'మానవులమైన మనం ఇంత కృతజ్ఞతలు చూపుతున్నామా?' అని కూడా ప్రశ్నించారు. స్వామీజీ జనవరి 14, 1980 సాయి చరణాలలో ఐక్యమయ్యారు. జనవరి 14 రోజు అందరు విశేషముగా విష్ణు సహ్కారసనామ పారాయణం చేస్తారు.

**మనమాలీ గదీ శార్‌జ్ఞ శంఖీ చంక్రీ చ సస్థకీ !**
**శ్రీ మాన్నారాయణో విషః వాసుదేవో భిరక్షతు !!**

- యం.పి.సాయినాథ్



# వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం

## 109 కిలోల విభాగంలో లవ్‌ప్రీత్‌సింగ్‌కు పతకం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ 2022 క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టింగ్‌క్రీడాకారులు తమ హవా కొనసాగిస్తున్నారు. మొత్తం భారత్ పతకాలు 14కు పెరిగాయి. ఇప్పటికే భారత్ ఖాతాలో ఐదు బంగారుపతకాలుండగా ఓవరాల్‌పతకాలపట్టికలో ఆరోస్థానంలో నిలిచింది. బుధవారం పురుషుల 109 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌ఫైనల్‌లో పోటీపడిన భారత వెయిట్ లిఫ్టర్ లవ్‌ప్రీత్‌సింగ్ స్నాచ్, క్లీన్ అండ్ జర్క్‌లో మొత్తం 355 కిలోలు ఎత్తి కాంస్యపతకం సాధించాడు. ఆతడితో కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్‌పతకాలు మొత్తం 14కి చేరాయి.ఐదు స్వర్ణాలు, ఐదు రజతపతకాలు, నాలుగు కాంస్యపతకాలున్నాయి. లవ్‌ప్రీత్ సింగ్ స్నాచ్‌లో మొదటి సారి 157 కిలోలు, రెండోసారి 161 మూడోసారి 163 కిలోలు ఎత్తాడు. అలాగే క్లీన్ అండ్ జర్క్‌లో మూడు ప్రయత్నాల్లో వరుసగా 185, 1890, 192 కిలోలు ఎత్తి సత్తాచూపించాడు.

దీనితో మొత్తం 163ప్లస్ 192 కిలోలు కలిపి మొత్తం 355 కిలోలు ఎత్తినట్లుగా అధికారులు ప్రకటించారు. మూడోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో 160ప్లస్ 201 మొత్తం 361 కిలోలు ఎత్తిన పెరిక్లెక్స్‌కి గోల్డ్ లభించింది. తర్వాత 164ప్లస్ 194 మొత్తం 358 కిలోలు ఎత్తిన జాక్ హిటిలా రజతం గెలిచాడు.

# చెస్ ఒలింపియాడ్‌లో ఐదోరోజూ భారత్ హవా

**చెన్నై:** ప్రపంచ చెస్ ఒలింపియాడ్‌లో భారత క్రీడాకారుల హవా కొనసాగుతోంది. ఐదోరోజు బుధవారం కూడా భారత్ క్రీడాకారులు విజయాలవైపు మళ్లారు. చెస్ ఒలింపియాడ్ మహిళల విభాగంలో టాప్‌సీడ్ ఇండియా వన్ టీమ్ 2.5:1.5తేడాతో ఫ్రాన్స్‌ను ఓడించింది. తానియా సచ్‌దేవ్ నాలుగో బోర్డులో ఆండ్రియా నవ్రోటెస్కుపై విజయం సాధించి స్టార్‌గా నిలిచింది. కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్‌వైశాలిలు పాల్గొన్న ఇతరగ్రేమ్‌లు డ్రా అయ్యాయి. మహిళల ఇండియా 2టీమ్ జార్జియా చేతిలో ఓటమి పాలయింది. 1:3తో జార్జియా గెలిచింది. మహిళల ఇండియా మూడో టీమ్‌బ్రెజిల్‌తో జరిగిన మ్యాచ్‌ను 2:2తో సమంచేసింది. ఇక పోతే ఓపెన్ విభాగంలో ప్లేయర్ అర్జున్ ఎరిగైసి మిర్సియా, ఎమిలియన్ పార్లగ్రాస్‌పై కీలక విజయంసాధించడంతో ఇండియా టీమ్‌వన్ రొమేనియాను 2.5:1.5తో ఓడించింది. మిగిలినమూడు గేమ్‌లు పెండ్యాల హరికృష్ణ, విదిత్ గుజరాతి, ఎస్ఎల్‌నారాయణన్‌డ్రాచేసారు. ఇండియా రెండో టీమ్‌లో నాలుగోసీడ్ స్పెయిన్‌పై 2.5:1.5తేడాతో విజయం సాధించింది. డి.గుకేష్ అలెక్సీ షిరోవ్‌పై బి.అధిబన్ ఎడ్వర్డో ఇటూరిజాగా బోనెల్లిపై విజయం సాధించారు. ఆర్.ప్రగ్నానంద జైమ్ శాంటోస్ లటాసా చేతిలో ఓడిపోగా నిహాల్‌సరిన్, డేవిడ్ ఆంటోన్ గయిజార్‌మధ్య మ్యాచ్‌డ్రా అయింది. ఇండియా 3వ టీమ్ 2.5:1.5తేడాతో చిలీని ఓడించింది. ఫెర్నమోరోవిచ్, హ్యూగోలోపెజ్ సిల్వాపై ఎస్‌పి సేతురామన్, అభిమన్యుపురానిక్‌లు గెలుపొందారు.



# ఆసియాకప్‌కు పాక్ పటిష్టమైన జట్టు

**కరాచి:** నెదర్లాండ్స్‌తో జరిగే వన్డే సిరీస్‌తోపాటు ఆసియా కప్‌టోర్నీ కోసం పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు జట్లనుప్రకటించింది. ఫాస్ట్ బౌలర్ హసన్ ఆలీని జట్టులోంచి తొలగించింది. ఆతడికి కొన్ని రోజులు విశ్రాంతి ఇస్తున్నట్లు పాక్ బోర్డు వెల్లడించింది. ఆతని స్థానంలో నసీమ్‌షా వచ్చాడు. శ్రీలంకతో జరిగిన రెండోటస్టుకు గాయం కారణంగా దూరం అయిన షాహీన్‌షా ఆఫ్రిది తుదిజట్టులోకి వచ్చాడు. బాబర్ అజామ్ నెదర్లాండ్, ఆసియా కంప్‌కు ఎంపికచేసిన రెండు జట్లకు నాయకత్వం వహిస్తున్నాడు. దేశవాళీ టోర్నీల్లో అంచనాలకు తగ్గట్టుగా రాణించడంతో సల్మాన్ ఆలీ ఆఘా కూడా వన్డేజట్టులోకి రీకాల్ అయ్యాడు. దుబాయ్ ఇంటర్నేషనల్‌క్రికెట్‌స్టేడియంలో భారత్‌తో పాక్ ఈనెల 28న తలపడుతుంది. అంతకుముందు ఆగస్టు 16నుంచి 21వరకూ నెదార్లండ్స్‌తో మూడు వన్డేల జట్టును ఆడుతుంది. ఆసియా కప్‌టోర్నీకి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ సాదాబ్‌కాన్, ఆసిఫ్ ఆలీ, ఫకర్ జమాన్, హైదర్ ఆలీ, హారీస్ రవూఫ్, ఇఫ్తికర్ అహ్మాద్, ఖుష్దిల్‌షా, మహ్మాద్ నవాజ్, మహ్మాద్ రిజ్వాన్, మహ్మాద్ వసీం జూనియర్, నసీమ్‌షా, షాహీన్‌షా ఆఫ్రిది, షానవాజ్ ఖానీ, ఉస్మాన్ దహానిలున్నారు.

# బిగ్‌బాష్‌లీగ్‌కోసం వార్నర్‌తో భారీ డీల్!

## క్రికెట్ ఆస్ట్రేలియా సంప్రదింపులు



**సిడ్నీ:** క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించే దేశీయ టి20 టోర్నమెంట్ బిగ్‌బాష్ లీగ్‌లో డేవిడ్ వార్నర్‌ను ఆడించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌తో రాజీబేరాలకు వచ్చింది. ఆతడికి భారీ మొత్తం అందించేందుకు సిద్ధం అయింది. బిబిఎల్‌బ్రాడ్‌కాస్టర్ అయిన ఛానెల్7తో క్రికెట్ ఆస్ట్రేలియాకు న్యాయపరమైన చిక్కులువచ్చాయి. బిగ్‌బాష్ లీగ్‌లో క్వాలిటీలేదని, తాము నష్ట పోతున్నామని, ఛానెల్7 క్రికెట్ ఆస్ట్రేలియాపై దావావేసింది. మంచి ఫ్యూయర్‌షిప్ టోర్నీగా నిలిపేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఆసీస్ స్టార్‌ప్లేయర్లకు భారీ సొమ్ములు ముట్టచెప్పేందుకు సిద్ధం అయింది. క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌పై విధించిన కెప్టెన్సీ బ్యాన్ ఇంకా తొలగించకుండానే ఆతనితో బేరసారాలకు దిగివచ్చింది. ప్రపంచంలోనే అత్యుత్తమ వైట్‌బాల్‌క్రికెటర్లలో ఒకడు వార్నర్.వచ్చే ఏడాదియుఎఇలో జరిగే టి20లీగ్‌లో ఆడాలని అడుగులువేస్తున్నాడు. ఐపిఎల్‌ఫ్రాంచైజీలు యుఎఇలో టీమ్‌లు కొన్నసంగతి తెలిసిందే. వార్నర్‌ను యుఎఇలో ఆడిచేందుకు భారీ మొత్తం ఆఫర్‌చేస్తున్నాయి. యుఎఇ లీగ్‌లో ఆడితే బిగ్‌బాష్ లీగ్‌కు షాక్ అనే చెప్పాలి. వార్నర్‌ను బిబిఎల్‌లో ఆడించేందుకు ఏకంగా ఐదు లక్షల డాలర్లకంటే ఎక్కువ మొత్తాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌కోసం సిద్ధం చేస్తోంది. బిబిఎల్ స్థాయిని మెరుగుపరిచి మరింతమందిప్రేక్షకులు ఆకర్షించేందుకువీలుగా సిఎ ఈనిర్ణయానికివచ్చింది. వార్నర్‌తోపాటు స్టార్ ఆల్‌రౌండర్లు, బబిఎల్ రికార్డ్ హోల్డర్లు అయిన మార్కస్ స్టొయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్‌లకు కూడా మెగాడీల్‌లు ఆఫర్‌చేస్తోంది. అయితే వార్నర్ యుఎఇ లీగ్‌లో పాల్గొనడానికి క్రికెట్ ఆస్ట్రేలియాకు చేసిన దరఖాస్తు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇపుడు వార్నర్ ఎటువెళతాడన్నదే ఉత్కంఠగా మారింది.

# పసిడి చేజారడంతో కంటతడిపెట్టిన శ్రీకాంత్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి సత్తా చాటుతున్నారు. ఆరోరోజు లవ్‌ప్రీత్‌సింగ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం గెలిచి భారత పతకాల సంఖ్యను 14కు పెంచాడు. భారత్ సాధించిన ఈపతకాల్లో 9వెయిట్‌లిఫ్టింగ్‌లోనే సాధించనవి మిగిలిన ఐదు మెడల్స్ జుడోలో రెండు, లాన్స్‌బౌల్స్ ఒకటి, టేబుల్‌టెన్నిస్ ఒకటి, బ్యాడ్మింటన్ ఒకటి చొప్పున గెలిచాయి. క్రీడల్లో ఐదోరోజు బాడ్మింటన్ మిక్స్‌డ్‌టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌పై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. ఈ ఈవెంట్ ఫైనల్‌లో భారత జట్టు 1:3తేడాతో మలేసియా చేతిలో దారుణంగా ఓడి రజతంతో సరిపెట్టుకుంది. భారత్ ఆడిన నాలుగు గేమ్‌ల్లో ఒక్క పివిసింధుమాత్రమే విజయం సాధించింది. స్టార్ షట్లర్ కిడాంబిశ్రీకాంత్‌సహా సాత్విక్ చిరాగ్‌శెట్టి జోడీకూడా ఫైనల్‌లో ఓటమి పాలై భారత్ స్వర్ణం ఆశలపై నీళ్లుచల్లారు. ఓటమి తర్వాత కిడాంబి శ్రీకాంత్ కంటతడిపెట్టినవైనంభారత్‌ఫాన్స్‌ను బాధించింది.తనవల్లేభారత్‌కు గోల్డ్‌రాలేదని తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు.సహచరుడు సాత్విక్‌సాయిరాజ్‌రాంకిరెడ్డి మీడియాకుతెలిపాడు. శ్రీకాంత్ అలా ఏడవడంచూస్తే చాలా బాధఅనిపించిందని, ఆతడిని ఆపరిస్థితిలో చూడటం ఇదే మొదటిసారి అని సాత్విక్ వెల్లడించాడు.



# ఐసిసిటి20 ర్యాంకుల్లో నంబర్‌టూ సూర్యకుమార్

**న్యూఢిల్లీ:** పొట్టిఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా ఆటగాడు సూర్యకుమార్‌యాదవ్ తాజాగా ఐసిసి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో టాప్2లోకి వచ్చాడు. విండీస్‌తో జరిగినమూడో టి20లో 44 బంతుల్లో 76 పరుగులుచేయడంతో ఐదోర్యాంక్‌లో ఉన్న సూర్య మూడుస్థానాలు ఎగబాకి నెంబర్ టూలోకి వచ్చాడు. సూర్యకిదే కెరీర్‌బెస్ట్ రాంక్ కావడం విశేషం. ప్రస్తుతం 818 రేటింగ్ పాయింట్లతో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. సూర్య 816కి చేరి ఆతడికి రెండుపాయింట్ల తేడాతోమాత్రమే ఉన్నాడు. విండీస్‌తో భారత్ మరో రెండు టి20లు ఆడాల్సి ఉంది. ఓపెనర్‌గా వస్తున్న సూర్య మరో భారీ ఇన్నింగ్స్ ఆడితే నెంబర్‌వన్ ర్యాంకింగ్ దక్కించుకోవడం ఖాయం, మరోవైపు భారత్ తరపున టాప్‌పదిలో మరే ఇతర ఆటగాడు లేకపోవడం గమనార్హం. ఇషాన్‌కిషన్ 14, రోహిత్ శర్మ 16, కెఎల్‌రాహుల్ 20 మొదటి 20స్థానాల్లో ర్యాంకులు సాధించారు. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మాత్రం28స్థానానికి పడిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగినమూడో టి20ల్లో సూర్య అద్భుత షాట్లతో అభిమానులను అలరించాడు. భారత్ ఇన్నింగ్స్ పదో ఓవర్‌లో అల్‌జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఆడిన షాట్‌మాత్రం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. జోసెఫ్‌నుంచి పేస్‌తోముఖాన్ని తాకేవిధంగా తన ఓవర్‌లో చివరిబంతిని సంధించాడు. సూర్యబంతిని సరిగాఅంచనావేసి అప్పర్‌క ట్‌మాదిరిలో వికెట్‌కీపర్‌పైనుంచి బౌండరీకి తరలించాడు. నెట్‌లో ఈషాట్‌నుషేర్‌చేస్తూ అభిమానులు ఇండియన్ 360అంటూ ఎస్‌కెవైని అభినందిస్తున్నారు.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

## ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసిన వాతావరణ శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గురు, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. 5వ తేదీన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబాబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. 6వ తేదీన రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# దిగివస్తున్న క్రూడాయిల్ ధరలు

**ముంబై, ఆగస్టు 2:** క్రూడాయిల్ ధరలు దిగొచ్చాయి. మొన్నటి వరకు 105 నుంచి 110 డాలర్ల వరకు వెళ్లిన బ్యారెల్ ధర, ఇప్పుడు పడిపోయింది. 100 డాలర్లకు అటు ఇటుగా ట్రేడయింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 100.14 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 94.08 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. చమురు కంపెనీలు బుధవారం జారీ చేసిన కొత్త ధరల ప్రకారం, దేశ రాజధానిలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72 పైసలు, డీజిల్ ధర రూ.89.62 పైసలుగా నమోదైంది. మహారాష్ట్ర ప్రభుత్వం రెండోసారి వ్యాట్‌ను తగ్గించిన తర్వాత ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 పైసలకు తగ్గింది. డీజిల్ ధర రూ.97.28 పైసల నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03 పైసలు, డీజిల్ ధర రూ.92.76పైసలుగా ఉంటోంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర



రూ.94.24 పైసలుగా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా నమోదైంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ రూ.92.38 పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04 పైసలుగా నమోదైంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన తర్వాతమూడురాష్ట్రాలు మాత్రమే తాము వసూలు చేస్తోన్న విలువ ఆధారిత పన్నును తగ్గించాయి. రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను కుదించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు వ్యాట్ తగ్గించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో రోజూ సూచీలు లాభాలను నమోదు చేశాయి. ఉదయం తైవాన్-చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి దాదాపు చివరి గంటన్నర వరకు నష్టాల్లో కొనసాగాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో కోలుకుని లాభాల్లోకి జారుకున్నాయి. జిఎస్‌టి వసూళ్లు, తయారీ పుంజుకోవడం, రూపాయి బలపడడం, బలమైన కార్పొరేట్ ఫలితాలు, చమురు ధరలు దిగిరావడం వంటి సానుకూల అంశాలు ఇన్వెస్టర్ల కొనుగోళ్లకు ఊత



మిచ్చాయి. సెన్సెక్స్ చివరికి 214.17 పాయింట్లు పెరిగి 58,359.53పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.70పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకి, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జొమాటోలోని తమ వాటాలను ఉబర్ బ్లాక్ డీల్ ద్వారా విక్రయించనుందన్న వార్తల నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా నష్టపోయింది. స్పైస్‌జెట్ షేర్లు బుధవారం ఇంట్రాడేలో 18శాతానికిపైగా ర్యాలీ తీశాయి. ప్రమోటర్ అజయ్ సింగ్ కంపెనీలోని తన వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే యోచనలో ఉన్నట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం.

# పసిడికి పెరుగుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 3:** బంగారం ధరలో అప్ అండ్ డౌన్స్ కంటిన్యూ అవుతోన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. స్వల్పంగా పసిడి ధరలు నామమాత్రంగా అంటే 16 రూపాయల మేర తగ్గాయి. ఒక రకంగా వాటి మార్కెట్ ఫ్లాట్‌గా ఉన్నట్లే. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో స్వల్పంగా డౌనయ్యాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 48,020 రూపాయలకు తగ్గింది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 52,390 రూపాయలకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.47,300, 24 క్యారెట్లు రూ.51,600గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్ల పసిడి ధర రూ.51,440గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,200, 24 క్యారెట్లు రూ.51,490గా నమోదైంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440గా ఉంది. తిరువనంతపురం 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470ల మేర పలుకుతోంది. విజయవాడలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. నాగ్‌పూర్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, మంగళూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు రూ.51,490, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, నాసిక్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470, మైసూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు 51,490 రూపాయలుగా నమోదయ్యాయి.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

# వాణిజ్యం


# మందగించిన సేవలరంగం వృద్ధి

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** జులైలో సేవల రంగం కార్యకలాపాల జోరు తగ్గింది. ఈ రంగ వృద్ధి 4 నెలల కనిష్టానికి తగ్గింది. సంస్థల మధ్య తీవ్రమైన పోటీ, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణం సేవలపై ప్రభావం చూపింది. ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి జూన్‌లో నమోదైన 59.2 నుంచి జులై 55.5 పాయింట్లకు తగ్గింది. పిఎంఐ సూచి 50కి కిందవ క్షీణతగా, 50కిపైన వృద్ధిగా పరిగణిస్తారన్న విషయం విదితమే. వరుసగా 12వ నెలా సేవల రంగం వృద్ధని సాధించడం విశేషం. ఉద్యోగాల విషయానికి వస్తే ఈ రంగంలోని నియామకాల్లో స్వల్ప వృద్ధి నమోదైంది. కొత్త ఉద్యోగాల సృష్టి దాదాపు జూన్ స్థాయిలోనే ఉంది.



# ఆ మూడు కంపెనీలపై వేటు తప్పదు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** గత రెండు సంవత్సరాలకు చైనాకు కవ్వింపు చర్యలను తిప్పి కొట్టడంతో పాటు చైనా దేశానికి సంబంధించిన ప్రతీ విషయంలో భారత్ దూకుడుగా వ్యవహరిస్తుంది. అటు సరిహద్దుల్లో మాత్రమే కాదు వ్యాపారం పరంగా కూడా ఆచితూచి వ్యవహరిస్తూ అదును చూసి చెక్ పెడుతోంది. ఈ క్రమంలోనే చైనాకు సంబంధించిన పలు యాప్‌లను నిషేధిస్తూ గతంలో కేంద్రం నిర్ణయం తీసుకుంది. తాజాగా చైనాకు చెందిన మూడు మొబైల్ కంపెనీలు పన్ను ఎగవేతకు పాల్పడిన కేసులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ విషయాన్ని ప్రస్తుతం పరిశీలిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆ కంపెనీలకు నోటీసులు ఇచ్చా




మని కూడా ఆర్థిక మంత్రి రాజ్యసభకు తెలిపారు. ఒప్పో, షావోమి, వివో ఇండియాలు ఇందులో ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఒప్పో విషయంలో రూ.2,981 కోట్ల పన్ను ఎగవేతలు జరిగినట్లు భావిస్తున్నామన్నారు. షావోమి విషయంలో చెల్లించాల్సిన మొత్తం రూ.653 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇక వివో ఇండియాకు రూ.2,271 కోట్ల డిమాండ్ నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ వివాదాలకు సంబంధించి షావోమి రూ.46 లక్షలు డిపాజిట్ చేస్తే, వివో ఇండియా 60 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

# జొమాటోకు ఉబెర్ షాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రముఖ రైడ్ షేరింగ్ సంస్థ ఉబెర్ దేశీయ ఫుడ్ అగ్రిగేటర్ జొమాటోకు భారీ షాకిచ్చింది. ఆ సంస్థలో ఉన్న 7.8శాతం స్టేక్‌ను అమ్మేందుకు ఉబెర్ సిద్ధమైంది. 7.8శాతం వాటాల అమ్మకంతో ఉబర్‌కు రూ.3,305 కోట్లు వస్తాయని అంచనా వేస్తుంది. తక్కువలో తక్కువ డీల్ పరిమాణం రూ.2,938.6 కోట్లు ఉండనుంది. భారత్‌లో ఉబెర్ తన ఫుడ్ డెలివరీ విభాగమైన ఉబెర్ ఈట్స్‌ను జొమాటోకు అమ్మేసింది. ఆ సమయంలో ఉబర్ జొమాటోలో వాటాను కొనుగోలు చేసింది. ఆ సమయంలో స్టాక్ లావాదేవీ డీల్ విలువ రూ.1,376 కోట్లుగా ఉంది. ఇప్పుడు ఆ




స్టేక్‌ను ఉబెర్ అమ్మేయడంలో ఉబెర్‌కు కనీసం 2.5శాతం లాభం పొందవచ్చని భావిస్తోంది. జొమాటోలో ఉన్న తన వాటాను ఆగస్టు 5కి క్లోజ్ చేయాలని ఉబెర్ భావిస్తుంది. ఈ తరుణంలో జొమాటోలోని తన షేర్లను ఉబర్ ఎవరికి అమ్మేస్తుందని అంశంపై టర్మ్ షీట్లో వెల్లడించలేదు. అయినప్పటికీ ఉబర్ అమ్మే 7.8శాతం వాటాను కొనుగోలు చేసేందుకు అమెరికాకు చెందిన అనేక మంది సంస్థాగత పెట్టుబడిదారులు పోటీ పడుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. జొమాటో ప్రి ఐపిఒ వాటాదారులకు ఒక సంవత్సరం లాక్ ఇన్ పీరియడ్ జులై 23న ముగిసింది. లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన వారం తర్వాత ఉబెర్ తన జొమాటోలోని తన వాటాల్ని అమ్మేందుకు సిద్ధమైనట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన తర్వాత మార్కెట్ ప్రారంభమైన జులై 25 ఒక్కరోజే జొమాటో సుమారు వెయ్యి కోట్లు నష్టపోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.